నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శనివారం 22 జులై 2023

ములుగు ఎస్సైగా అప్పాని వెంకటేశ్వర్

నవతెలంగాణ - ములుగు

ములుగు నూతన ఎస్ఐగా అప్పాని వెంకటేశ్వర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2012 బ్యాచ్ కు చెందిన వెంకటేశ్వర్ గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని, కాల్వ శ్రీరాంపూర్ , గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్స్ లో ఎస్సైగా సమర్థవంతంగా పనిచేశారు. ప్రస్తుతం రామగుండం టాస్క్ ఫోర్స్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ములుగు కు బదిలీపై వచ్చారు. ముందుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గౌస్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. అనంతరం ఎస్పీకి కతజ్ఞతలు తెలిపారు.




తాడ్వాయి ఎస్సైగా ఓంకార్ యాదవ్

నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా సమ్మక్క- సారక్క తాడ్వాయి మండలం నూతన ఎస్సైగా బి ఓంకార్ యాదవ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై చావళ్ల వెంకటేశ్వరరావు వాజేడు పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై బి ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తున్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి సంప్రదించాలని ఎస్సై ఓంకార్ యాదవ్ తెలిపారు. జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఎస్సై వెంకటేశ్వరరావుకు పోలీసు సిబ్బంది సన్మానించారు.










ఉమ్మడి వరంగల్‌లో జల పరవళ్లు...















మత్తడి పోస్తున్న చెరువులు, కుంటలు
మేడిగడ్డ బ్యారేజీ 75 గేట్లు ఎత్తివేత
25 అడుగులు దాటిన లక్నవరం నీటిమట్టం
19 అడుగులకు చేరిన పాకాల సరస్సు నీటిమట్టం
మినీ బొగత జలపాతం పరవళ్లు

నవతెలంగాణ-మహాదేవపూర్/ గోవిందరావుపేట/నర్సంపేట/బయ్యారం/గణపురం/జఫర్గఢ్/తరిగొప్పుల/మంగపేట

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు రావడంతో మేడిగడ్డ బ్యారేజీకి 516160 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శుక్రవారం 75 గేట్లు తెరిచి అదేస్థాయిలో 516160 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మేడిగడ్డలో 93.80టీఎంసీల నీటి నిల్వకు చేరింది. అన్నారం బ్యారేజీకి ఎగువ నుండి 41810క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. బ్యారేజి మొత్తం 66 గేట్లకు గాను 56 గేట్లు ఎత్తి 126000 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు.

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని లక్నవరం పర్యాటక కేంద్రం, రైతుల కల్పతరువు లక్నవరం చెరువు జలకళ సంతరించుకుంది. శుక్రవారం ఉదయం 8 గంటల వరకు నీటిమట్టం 25 అడుగులు దాటి ఉందని నీటిపారుల శాఖ ఏఈ హర్షద్ తెలిపారు. చెరువులోనికి వచ్చే బొగ్గుల వాగు ప్రవాహం ఉదతంగా ఉందని సాయంత్రానికి మరో ఫీటు నీటిమట్టం పెరగవచ్చు అన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట పరిధి పాకాల సరస్సులోకి 19 అడుగుల నీటి మట్టం చేరుకోగా మాధన్నపేట పెద్ద చెరువు 17 అడుగులకు గానూ 16 అడుగుల నీరు చేరుకొంది. మరో రెండ్రోజుల్లో మత్తడి పడే అవకాశాలు ఉన్నాయి. రంగయ్య చెరువులోకి భారీగా వరద చేరుకుంటుంది. డివిజన్ లోని 224 చెరువు కుంటలు నిండుకుండలా తలపిస్తున్నాయి. భారీ వర్షాలకు మండలంలోని గురిజాల పెద్దం చెరువు లోలెవల్ కాజ్ వే వరద ప్రవాహం తీవ్రంగా ఉండగా రాకపోకలు స్తంభించాయి. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని మోట్లతిమ్మాపురం గ్రామ సమీపంలో గల మినీ బొగత జలపాతం శుక్రవారం పరవళ్ళు పారింది.

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని బుద్ధారం వంగపల్లి వాని చెరువు శుక్రవారం ఉదయం నుండి రెండు ఫీట్ల ఎత్తులో అలుగుపడుతోంది. వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని పెర్కవేడు గ్రామ శివారులోని వెంకటాద్రి చెరువు మత్తడికి గండి పడి నీరు వధాగా పోతోంది. ఎంపీటీసీ బండి అనూష రాజబాబు స్పందించి నీటి పారుదల శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఈఈ రమేష్ బాబు, డీఈ కిరణ్ కుమార్, ఏఈ బాలదాసు శుక్రవారం చెరువును సందర్శించి మత్తడి గండిని పరిశీలించారు. గండి మరమ్మతుకు ఎస్టిమేషన్ వేసి సకాలంలో మరమ్మతు పనులు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని చెన్నారావుపేట ,పాత ముగ్గంపురం ,కోనాపురం చింతల కుంట, హమాద్రి చెరువులకు, భారీగా వరద నీరు చేరడంతో చెరువుల పూర్తి సామర్థ్యం నిండి మత్తడి పోస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల రైతాంగానికి జీవనాధారమైన కాకతీయుల కాలం నాటి బయ్యారం పెద్ద చెరువు శుక్రవారం మత్తడి పోసింది. పెద్ద చెరువుకు భారీగా పంది పంపుల వాగు, మసివాగు వరద నీరు చేరడంతో చెరువులో 16.5 అడుగుల నీరు చేరడంతో అలుగు పడడం కొనసాగింది.

జల దిగ్బంధంలో మొట్ల తిమ్మాపురం గ్రామం

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని మొట్ల తిమ్మాపురం వద్ద గల వట్టే వాగు ఉదతంగా ప్రవహించడంతో గత రెండు రోజులుగా బాహ్య ప్రపంచానికి సంబంధాలు తెగిపోయాయి. రెండు రోజులుగా జల దిగ్బంధంలోనే గ్రామం ఉండటంతో నిత్యావసర వస్తువులు లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామం సమీపంలో బ్రిడ్జిని నిర్మించాలని ఎమ్మెల్యే హరిప్రియకు, జెడ్పి చైర్మన్ బిందుకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తామని గ్రామస్థులు హెచ్చరించారు. వాగు వైపు ఎవరు వెళ్లకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఎంపీడీఓ కార్యాలయంలోకి వరదనీరు

ములుగు జిల్లా మంగపేట మండల పరిషత్ కార్యాలయంలోకి వర్షం నీరు వచ్చి చేరింది. వరండాలోని ఖాళీ స్థలం నీటి తో నిండిపోయింది. వాన నీరు కార్యాలయం నుండి బయటకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో వరదనీరంతా కార్యాలయంలోనే నిలిచిపోయింది. ఇటీవల కార్యాలయంలోని పలు గదులను లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేయించిన అధికారులు వరదనీరు బయటకు వెళ్లేందుకు పైపులైను భిగించకపోవడం గమనార్హం.

నిలిచిపోయిన రాకపోకలు

మహాదేవపూర్ మండలం అన్నారం నుండి కాళేశ్వరం ప్రధాన రహదారిలో వయా చంద్రుపెల్లి వాగు ఉప్పొంగి రాకపోకలు నిలిచిపోయాయి. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఇటువైపు రాకూడదని గ్రామ ప్రజలను అధికారులు కోరారు. ప్రతి సంవత్సరం ఈ వాగు వల్ల తాము అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, ఎన్నిసార్లు ప్రభుత్వానికి చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా వాగు నిర్మాణం చేపట్టాలని అన్నారం ఎంపీటీసీ దుర్గయ్య, చంద్రుపల్లి సర్పంచ్ జాడి సురేందర్ కోరారు.

వరదనీటి ప్రవాహంను పరిశీలన

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదే వపూర్ మండలం అంబటిపల్లి పెద్దంపేట బ్రిడ్జి, మేడిగడ్డ బ్యారేజీ వద్ద వరద నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంట తాసిల్దార్ మాధవి ఇరిగేషన్ ఈఈ తిరుపతి రావు, ఎంపీడీవో రవీంద్రనాథ్, డీఎంహెచ్ఓ శ్రీరామ్, డపీఆర్ఓ శ్రీధర్ ఉన్నారు.

వాగులో పడి వ్యక్తి మృతి

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధి కాచినపల్లి గ్రామానికి చెందిన గోగ్గల పాపారావు(60) పశువుల కాపరి మద్యాహ్నం సమయంలో వాగు వస్తుండగా వాగు పక్కన ఉన్న కాపరికి ఆకస్మికంగా మూర్ఛ వ్యాధి వచ్చి వాగులో పడిపోయి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వాగు దగ్గరకు వెళ్లి వేతగా పాపారావు మతదేహం దొరకింది.

గొర్రెలు, మేక మత్యువాత

జనగామ జిల్లా జఫర్గఢ్ మండల కేంద్రానికి చెందిన గొర్ల కాపరి ముడికే కొమురయ్యకు చెందిన గొర్రెలు, మేక విద్యుత్ ఘాతంతో మత్యువాతపడ్డాయి. వ్యవసాయ బావివద్ద కరెంట్ వైర్లు తెగి కింద పడి ఉన్నాయి. అటుగా మేతకు వెళ్లిన గొర్రెలు, వాటికి తగిలి మతి చెందాయి. రూ.30 వేల నష్టం వాటిలినట్టు బాధితుడు తెలిపారు.

కుప్ప కూలిన ఇల్లు

జనగామ జిల్లా తరిగొప్పుల మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అక్క రాజు పల్లి గ్రా మంలో తాటి పోచయ్య ఇల్లు పూర్తిగా తడిచి ముద్దై కుప్పకూలిపోయింది. ప్రభుత్వం చేయూత అందివ్వాలని పోచయ్య కోరారు.

కూలిన పాత ఇల్లు

బచ్చన్నపేట : వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన మహమ్మద్ మోహినుద్దీన్ పెంకుటిల్లు కూలిపోవడంతో అతను నిరాశ్రుతులయ్యాడు. ఆ ఇంటిలో సింగం శీను తలదాచుకుంటుండడంతో ఒక్కసారి శీను కుటుంబం వీధిలో పడింది. గ్రామానికి చెందిన పలువురు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకో వాలని కోరారు.



నేడు ఫాదర్ కొలంబో వైద్య విద్యా కళాశాల

ఆశీర్వాద వేడుక

బీఎస్సీ నర్సింగ్ పారా మెడికల్ కళాశాల భూమి పూజ

నవతెలంగాణ- హనుమకొండ

ఈరోజు హనుమకొండ హంటర్ రోడ్డు లోని ఫాదర్ కొలంబో హెల్త్ సిటీలో ఫాదర్ కొలంబో వైద్య విద్య కళాశాల ఆశీర్వాద వేడుక, బిఎస్సి నర్సింగ్ విద్య పారామెడికల్ కళాశాల భూమి పూజ ఉంటుందని ఓరుగల్లు కతోలిక పీఠం పీఠాధిపతి ఉడుమల బాల తెలిపారు. శుక్రవారం వరంగల్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నేడు సాయంత్రం 5గంటల 30 నిమిషాలకు ఫాదర్ కొలంబో హెల్త్ సిటీలో ఆశీర్వాద వేడుక జరుగుతుందని ఎఫ్‌సిఐఎంఎస్‌ను వరంగల్ ప్రజలకు అంకితం చేసే గొప్ప వేడుక కార్యక్రమానికి అందరు హాజరుకావాలని కోరారు. గత మే 31వ తేదీన మంత్రి హరీష్‌రావు పాల్గొన్న ప్రారంభోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగిందని గుర్తు చేశారు. నాడు ప్రారంభించిన వైద్య కళాశాలను నేడు ప్రవేశాలు ప్రారంభమవుతున్న సందర్భంగా అభినందించేందుకు భారతదేశం, నేపాల్ రాయబారి అమోపోల్తో జిరెల్లి విచ్చేస్తున్నారని తెలిపారు. వారితోపాటు గోవా ముంబై కార్డినల్స్,కాటినల్స్ ఓసాల్డ్ గ్రాసిమస్ అగ్ర పీఠ కాపరి , తెలుగు పీఠాధిపతులు హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి 300 మంది గురువులు ఖమ్మం, వరంగల్ నుండి, దేశ వివిధ శాఖల్లో విశిష్ట సేవ అందిస్తున్న ముఖ్యులు తదితరులు పాల్గొంటారని అన్నారు. ఉత్తమ వైద్యులను తయారు చేసి సొంత గడ్డ పై సేవలందించే విధంగా తయారు చేయడమే తమ లక్ష్యం అన్నారు. ఈ మహోత్సవ వేడుకలకు ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఫాదర్ అగస్టిన్, ఫాదర్ జి చిన్నప్ప, సంధ్యారాణి, నాటియా, వై కిరణ్, నారాయణరెడ్డి, రాజమోహన్, కమల్, రాయప్ప బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



కాకతీయ రీసెర్చ్ డేకు అన్ని ఏర్పాట్లు

కేఎంసీలో జరిగే వేడుకల్లో పాల్గొననున్న మంత్రి హరీష్‌రావు

నవతెలంగాణ - మట్టెవాడ

వైద్య విద్యార్థుల్లో సజనాత్మకతకు మరింత పదును పెట్టి సరికొత్త ఆవిష్కరణలను తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా కాకతీయ మెడికల్ కళాశాల అల్యూమినియం అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలో కాకతీయ రీసెర్చ్ డే సెలబ్రేషన్ నిర్వహిస్తున్నట్లు కేఎంసీ అల్యూమిని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శుక్రవారం కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలోని ఎన్ఆర్ఐ ఆడిటోరియం బిల్డింగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాకతీయ రీసెర్చ్ డే, కాకతీయ క్రానికల్, కర పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాకతీయ మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసించి అమెరికాలో స్థిరపడిన ఎన్ఆర్ఐ డాక్టర్స్ బందం ఆధ్వర్యంలో అల్యూమినీయం కాకతీయ రీసెర్చ్ డే మొట్టమొదటిగా 22న నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నట్లు పేర్కొన్నారు. కాకతీయ రీసెర్చ్ డే ను మొదటగా కాకతీయ మెడికల్ కళాశాలలో ప్రారంభించి ఇక్కడ ఫలితాలను బట్టిన అనంతరం మిగతా కళాశాలలతోపాటు ఇతర ప్రాంతాలకు వైద్య విద్యార్థుల రీసర్చ్‌ను ముందుకు తీసుకు వెళ్లేలా ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. వైద్యరంగంలో అత్యాధునిక పరిశోధనలతో వైద్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలు అందించి మన దేశ కీర్తిని ఖండంతరాలకు వ్యాపించేలా చేయాలని వైద్య విద్యార్థులకు సూచించారు. నేడు ఉదయం ప్రారంభమయ్యే కార్యక్రమంకు వివిధ రాష్ట్రాల నుండి ఎంపికైన విద్యార్థులు రీసెర్చ్ డేకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజిత్, డాక్టర్ అనుపమ, డాక్టర్ వేణు, డాక్టర్ లక్ష్మి నరసింహ రావు, డాక్టర్ మోహన్ దాస్, రోహిత్, డాక్టర్ సాయి కిరణ్, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కారుల సమస్యలు పరిష్కరించాలి

ఈనెల 27న కలెక్టరేట్ ఎదుట ధర్నా : గొడుగు వెంకట్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

మత్స్య కారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 27న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతున్నట్టు మత్స్యకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ తెలిపారు. శుక్రవారం కుమారపల్లి చేపల మార్కెట్ మత్స్య కారుల ఆధ్వర్యంలో ధర్నా పోస్టర్ ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. మత్స్యకారులకు 90శాతం సబ్సిడీతో అన్ని రకాల వాహనాలు, వత్తి పరికరాలు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క మత్స్య కారుడికి ఇవ్వాలన్నారు. గడువు ఆగష్టు 20 వరకు పొడగించాలని డిమాండ్ చేసారు. డిఎఫ్‌సిఎస్ ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ లో ఎర్పటైన నూతన సోసైటీలకు ఓటు హక్కు కల్పించి, ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఉచిత చేప పిల్లలు వద్దని, మత్స్యసొసైటీ బ్యాంకు ఖాతాలో నగదు జమచేయాలని డిమాండ్ చేసారు. మత్స్య కారుల సంక్షేమం కోసం వ్యక్తిగతంగా రూ.5లక్షలు, ప్రతి మత్స్య సొసైటీకి రూ.10 లక్షలు ఇవ్వాలని అన్నారు. వరంగల్ మహా నగరంలో చేపలు అమ్ముకుంటున్న చోటనే రిటైల్ చేపల మార్కెట్‌లను నిర్మించాలన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో 10 ఎకరాల స్థలం కేటాయించి 50కోట్ల తో అంతర్జాతీయా ప్రమాణలతో కూడిన చేపల ఎక్స్‌పోర్ట్ కేంద్రాన్ని నిర్మించాలన్నారు. కుమార్‌పల్లి చేపల మార్కెట్లో మంచినీరు, మరుగుదొడ్లు మౌలిక సదుపాయలు కల్పించాలని డిమాండ్ చేశారు. 27న చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంబటి కుమారక్క, వెంగళ సమ్మక్క, సమ్మక్క, సురేందర్, స్వామి, చంద్రగిరి అనితాదేవి, మిట్టపల్లి ఉపేంద్ర, లాడే విజయ, పిట్టల సక్కమ్మ, ఇప్ప సుధీర్, బాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సీతక్కకు ఘన స్వాగతం

నవతెలంగాణ - ములుగు

తానా సభలకు అమెరికా వెళ్లి తిరిగి ములుగు చేరుకున్న ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే దనసరి సీతక్కకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం గట్టమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆకుతోట చంద్రమౌళి, నల్లెల్ల భరత్ కుమార్, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓంప్రకాష్, గందే శ్రీను, మర్రి రాజు, బోడ రఘు, గోవిందరావుపేట మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, అంగోత్ వంశీ, గుండెబోయిన రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో నిర్మిస్తున్న సమీకత కలెక్టరేట్ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత ఆర్అండబీ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానికంగా నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ చివరి దశ పనులను కలెక్టర్ పరిశీలించారు. 15 ఎకరాల్లో రూ.59కోట్ల45లక్షలతో పనులు చేపట్టారని, గార్డెనింగ్, సీసీ కెమెరాలు, ప్రహరీ గోడ, పబ్లిక్ అడ్రెస్ సిస్టం తదితరవి పూర్తిచేయలన్నారు. అవసరమైన మేర అదనపు కార్మికులను ఏర్పాటు చేసి పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆగస్టు వరకు పనులు పూర్తి చేస్తే ఆగస్టు చివరి వారంలో సీఎం కేసీఆర్ సమయం తీసుకుని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. పనుల పై ప్రతి రోజు రివ్యూ నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సకాలంలో పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈ రమేష్, జిల్లా అధికారులు, గుత్తేదారులు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా నిరంతర పోరాటాలు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-హసన్‌పర్తి

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీఅబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు నున్న నాగేశ్వరరావు అన్నారు. హసన్‌పర్తి శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో పార్టీ హనుమకొండ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మోడీ ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ, ఉపాధి లేకుండా చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను ఇప్పటి వరకు భర్తీ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగుల సంఖ్యా రోజురోజుకు పెరుగుతున్నప్పటికి వారిని పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మపలికిన ప్రభుత్వం, నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను అదుపు చేయకపోవడంపై ధ్వజమెత్తారు. దేశంలోని సంపదను మొత్తం కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం, ప్రజల మధ్య వైశమ్యాలను సృష్టించి రాజకీయ లబ్దిపొందడం వారి నిరంకుశపాలనకు నిలువుటద్దమని ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు మణిపూర్‌లో జరుగుతున్న ఘటనపై ప్రధాని మోడీ నోరు మెదకపోవడం ఏంటని ప్రశ్నించారు. మత ఉద్రిక్తలను రెచ్చగొట్టడం, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతుల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాదె ప్రభాకర్ రెడ్డి, ఎం చుక్కయ్య, టీ ఉప్పలయ్య, గొడుగు వెంకట్, వి.విరన్న, జి రాములు, మంద సంపత్, దొగ్గెల తిరుపతి, కే లింగయ్య, నాయకులు పుల్ల అశోక్, గజ్జెల సతీష్, మంద సుచందర్, జే.పద్మ, తొట్టె మల్లేశం, ఎస్.కిషోర్, ఓర్సు చిరంజీవి, జయశ్రీ, సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.



బొగత జలపాతం సందర్శనకు అనుమతులు

నవతెలంగాణ-వాజేడు

బొగత జలపాతానికి మళ్ళీ సందర్శకుల రాకతో జలపాతం వద్ద జలకళతోపాటు పర్యాటకుల కలకలలతో సందడి వాతావరణం నెలకొన నుంది. బొగత జలపాత సందర్శనకు షరతులతో కూడిన సందర్శనలకు జిల్లా అటవీశాఖ అధికారులు అనుమతులు ఇచ్చింది. జలపాతం లోకి, స్విమ్మింగ్ పుల్ లోకి స్నానాలకు ఎవ్వరు దిగ కూడదని, పరిమితుల ప్రదేశాలనుండి మాత్రమే జలపాతాన్ని విక్షించేలా ఏర్పాట్లు చేశారు.



పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర విజయవంతం చేయాలి

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ చేపట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర నేడు భూపాలపల్లి జిల్లాకు చేరుకుంటుందని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు బైక్ ర్యాలీ కొనసాగుతుందని అన్నారు. జిల్లాలోని ఉద్యోగులు,ఉపాధ్యాయులు,ఉద్యోగ అనుబంధ సంఘాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహాదేవపూర్

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. శుక్రవారం మహాదేవపూర్ మండలంలో ఆయన పర్యటించారు. గత సంవత్సరం వరద ఉధృతికి దెబ్బతిన్న అంబటి పల్లి వంతెనను, మేడిగడ్డ బ్యారేజీ వద్ద వరద నీటి ప్రవాహాన్ని, ప్రాంతాలను పరిశీలించారు. అంబటిపల్లి, కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. అంబటిపల్లి కాలేశ్వరం పీహెచ్‌సీలను సందర్శించారు. ఆసు పత్రిలో ప్రాధాన్యత ప్రకారం చేపట్టాల్సిన పనులు వివరాలు నివేదిక సమ ర్పించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రి సమీపంలో పిచ్చి మొక్కలు తీసే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కాళేశ్వరం ప్రాథమిక ఆసుపత్రిలో వైద్యాధికారులతో సమావేశమయ్యారు. ప్రతిరోజు ఓపి పేషెంట్లు వివరాలు, మహిళలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాళేశ్వరం వైద్యాధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యాధికారి వైద్య సిబ్బంది వేతనాలు నిలుపుదల చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. మహాదేవపూర్ మండలం గత సంవత్సరం వరద అధికంగా వచ్చిన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని, మంథని పట్టణంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలను తరలించేలా చూడాలన్నారు. లోతట్టు వంతెనల వద్ద నీటి ప్రవాహం అధికం అయితే దారులను మూసివేసి బారి కేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కల్గకుండా, ఎలాంటి ప్రాణ, ఆస్థి, జంతు నష్టం వాటిలకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈఈ ఇరిగేషన్ తిరుపతిరావు, జిల్లా వైద్యాధికారి డా.శ్రీరామ్, విద్యుత్ శాఖ ఎస్.ఈ మల్చుర్ నాయక్, మండల ప్రత్యేక అధికారి సుధీర్, తహసిల్దార్ మాధవి, ఎంపీడీఓ రవీంద్రనాథ్, మెడికల్ ఆఫీసర్లు జగదీష్‌కన్నా, మనోహర్ రెడ్డి, సుస్మిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి : కలెక్టర్

నవతెలంగాణ-వెంకటాపురం

గోదావరి వరదలు తగ్గుముఖం పట్టిన వెంటనే ముంపుప్రాంతాల్లో ని ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రభావం ఉందని, వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూశాఖ అతిథి గృహంలో అధికారులతో సమీక్షిం చారు. గోదావరి వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలని అధికా రులను ఆదేశించారు. తిప్పాపురం గ్రామానికి చెందిన బాబురావు 5 రోజు లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని అన్నారు. మద్యానికి బానిసై హైపోగ్లైసీమిక్‌కు గురై దీర్ఘకాలిక అనారోగ్యం వల్ల మృతిచెందాడని, ఆరోగ్యం సరిగా లేదని, వరదల వల్ల మృతి చెందలేదని సోదరుడు లక్ష్మణ్ వైద్య సిబ్బందికి తెలిపారని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించి అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నీరు నిలువ ఉన్నచోట అవసరమైన మందు పిచికారి చేయాలన్నారు. మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, బోదకాలు, మెదడు వాపుతో పాటు ఇతర వ్యాధులను అరికట్టడానికి ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఇండ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని, దీనికోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిం చాలని ఆదేశించారు. వ్యాధుల నివారణ కోసం పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరమని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ అరవింద్ రెడ్డి, డీపీఓ వెంకయ్య తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు, సీఐ శివప్రసాద్, సర్పంచ్ చిడం యమిలి, ఉప సర్పంచ్ ధనలక్ష్మి, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : జెడ్పీ చైర్మెన్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఏజెన్సీలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు వర్షాలు, వరదల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని జిల్లాపరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. శు క్రవారం మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద పార్టీ నాయ కులతో కలిసి గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. మరో మూడు రోజుల పాటు ములుగు జిల్లాలో భారీ వర్షాలు పడే సూచనల మేరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో అనుకో కుండా ఇబ్బందులు తలెత్తితే సహాయ చర్యలకు వెంటనే అధికారులు స్పం దించాలని, ముందస్తు చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. సహా యక చర్యల్లో బీఆర్ఎస్ శ్రేణులు సహాయ సహకారాలు అందిచాలని కోరారు. జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు వలియాబీ, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, ఎంపీపీ అంతటి విజయనాగరాజు, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, ఏటూరునాగారం మండల అధ్యక్షులు గదాదాసు సునీల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్ పాషా, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, కునూరు మహేష్ గౌడ్, మండల మహిళ అధ్యక్షురాలు ఈసం స్వరూప, సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఈసం రామ్మూర్తి, రామన్నగూడెం సర్పంచ్ దొడ కష్ణ, వంక దేవేందర్, ఎంపీటీసీలు సుమలత శ్రీనివాస్, స్వప్న చంద్రబాబు, కోట నర్సింహులు, నాయకులు ఇట్టెం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

సీఎం సహాయనిధి చెక్కును సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అయినాల పావనికి రూ.48వేల500, వావిలాల రాములమ్మ రూ.42 వేల500, దుబ్బ శ్రీనివాస్ రూ.37వేలు500, పల్ల నరేష్ రూ.27వేలు 500, కుండగొర్ల రమాదేవి రూ.20వేలు, అటిక వెంకటరమణ రూ.18వేల విలువైన చెక్కులు అందజేశామన్నారు.

రైతులకు కోట్లల్లో టోకరా...

వ్యక్తిని పట్టుకున్న సీసీఎస్ టీం సభ్యులకు రివార్డ్

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలోని కాసిందేవ్‌పేట, దేవగిరిపట్నం చుట్టుపక్కల పలు గ్రామాల్లో రైతుల పంటను కొనుగోలు చేస్తూ పట్టణాలలో అమ్ము కుంటూ డబ్బులు చెల్లించకుండా టోకరా పెట్టిన వ్యక్తిని సీసీఎస్ టీం సభ్యులు చాకచక్యంగా పట్టుకున్నారు. వివరాల్లోకెళ్తే... వ్యాపారి ఇబ్రహీం అలియాస్ జానేమియా సుమారు 138 మంది రైతుల వద్ద పంటను భయానగా కొంత సొమ్ము చెల్లించి పంట అమ్మిన తర్వాత మొత్తం నగదు చెల్లిస్తానని నమ్మబలికారు. ఇలా రైతుల పంటను అమ్ముకొని రైతులకు సుమారుగా రూ.3కోట్ల దాకా టోకారా పెట్టి పక్క జిల్లాలకు పారిపోయాడు. ఆయన గుర్తులను మార్చుకొని తిరుగుతున్న సంఘటనలో బాధిత రైతులు ములుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రవీందర్ అధ్యక్షతన టీం నియమించగా చాక చక్యంగా ఇబ్రహీంను పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ప్రతిభ చాటిన సిసిఎస్ సిఐ రవీందర్, ఏఎస్ఐ సుధీర్, సైబర్ క్రైమ్ పిసి జహంగ్, ఐటీ కోర్ టీం రాజేంద్రప్రసాద్, సిసిఎస్ పిసి మధు, ములుగు పిఎస్ పిసి రఘును శుక్రవారం జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు అందించారు.



జీపీ కార్మికుల నిరవధిక సమ్మె @ 16వ రోజు

పర్మినెంట్ చేయాలి : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 16వ రోజు కొనసాగింది. ములుగు ఎమ్మెల్యే సీతక్క మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయ తీలలో 50వేలమంది సిబ్బంది పనిచేస్తున్నారని అన్నారు. వారిలో పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు,పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు,డ్రైవర్లు, కారోబార్,బిల్ కలెక్టర్, వివిధ కేటగిరిలో ఉన్న సిబ్బందిని, వర్కర్లను గుర్తించి పర్మినెంట్ చేయాలని కోరారు. పని గుర్తింపు, భద్రత కార్డు, ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీలో నిర్ణయించినట్టు రూ.19వేల కనీస బేసిక్ పే ఇవ్వాలని, స్వీపర్లకు రూ.15,600, పంప్ ఆపరే టర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19,500 చెల్లించాలని డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల సంఘం నాయకులు ఓరుగంట రఘు, సదయ్య లతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ అయుబ్ ఖాన్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందం ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బంది వంటావార్పు

గణపురం : గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వంటవార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. గణపురం మండల కేంద్రంలో







గ్రామపంచాయతీ ఉద్యోగులు చేసిన సమ్మె 16వ రోజుకు చేరుకుంది. గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం విడ్డూరమన్నారు. మండల గౌరవ అధ్యక్షులు కర్క రాజమౌళి మండల అధ్యక్షులు చెప్యాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, మహబూబ్ పాషా. కారోబార్లు శివుడు. రంజిత్. మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, మహబూబ్ పాషా. పొన్నం రఘు, సిబ్బంది జెన్నే రాధా,



అమత, సమ్మయ్య, లక్ష్మి సంధ్య, తదితరులు పాల్గొన్నారు

న్యాయం చేయాలి : సీపీఐ(ఎం)

మంగపేట : తమ న్యాయమైన సమస్యల సాధనకు నిరసన సమ్మెలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేసేలా నివేదిక ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు ఎల్ ముత్యాలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్ ఎంపీడీఓ కార్యాలయంలో బీఎల్‌ఓల అవగాహసనా సదస్సుకు హాజరకు కాగా అక్కడ సమ్మెలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల తరుపున పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నదని అయినప్పటికీ వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మండల గ్రామపంచాయతీ కార్మికులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : జెడ్పీ చైర్‌పర్సన్

ఏటూరునాగారం ఐటీడీఏ : గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రానికి వచ్చిన జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతికి కార్మికులు వినతి పత్రాన్ని ఇచ్చి వేడుకున్నారు. అనంతరం



కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఇర్సవడ్ల రాజు మాట్లాడుతూ ప్రభుత్వం పరిష్కారించే విధంగా 51 జీఓను రద్దు చేయాలన్నారు. 60 జీఓ ప్రకారం వేతనాలు ఇవ్వాలని కోరారు. జిల్లా నాయకుడు సర్వ వెంకన్న, లక్ష్మినారాయణ, మీనాజ్, వెంకటేశ్వర్లు, సమ్మక్క, పద్మ, భూలక్ష్మి, బాబు, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులకు గురిచేయొద్దు

వెంకటాపురం : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విధులు బహిష్కరించి సమ్మెను చేస్తున్న పంచాయతీ కార్మికులను అధికారులు బెదిరింపులకు పాల్పడడం మానుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను అన్నారు. శుక్రవారం కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సీపీఐ(ఎం) నాయకులు సందర్శించి వారికి సంగిభావం ప్రకటించారు. అనంతరం కుమ్మరి శ్రీను మాట్లాడుతూ.. కార్మికులను విధుల్లోకి రావాలని సర్పంచ్, ఉపసర్పంచ్, జిల్లా, డివిజన్ పంచాయితీ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారన్నారు.వారి సంమస్యలు పరిష్కా రమయ్యేవరకు సమ్మెకు తాము అండగా ఉంటామన్నారు. మాజీ జడ్పీటీసీ వంకా రాములు, సొసైటీ వైస్ ప్రెసిడెంట్ చిట్టెం ఆదినారాయణ, మండల కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు, సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నర్సింహా చారి, కంటెం సత్యం, బొగట విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బీఎల్‌ఓలు అవగాహన కలిగి ఉండాలి : కలెక్టర్

నవతెలంగాణ-మంగపేట

ఫాం-6,7పై బూత్ లెవల్ అధికారి(బీఎల్‌ఓ)లు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన బీఎల్‌ఓల అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరై మాట్లాడారు. బూత్ స్థాయి అధికారుల విధులు, ఓటరు జాబితాలు రూపొందిం చడంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ వారీగా బీఎల్‌వో, పది బూత్‌లకు ఒక సూపర్‌వైజ ర్‌ను నియమించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వో, సూపర్ వైజర్ల పేర్లు, వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయా లని సూచించారు. కొత్త ఓటరు జాబితా సవరణ-2023లో భాగంగా ఈ నెల 26, 27, డిసెంబర్ 3, 4వ తేదీల్లో బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. కొత్తగా ఓటు నమోదు కోసం ఫాం 6, అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు తదితర అంశాలు ఏమైనా ఉంటే



ప్రజలు వారిని సంప్రదించాలని కోరారు. గ్రామ పంచాయతీల్లో ప్రచారం చేపట్టాలని, బూత్ స్థాయి లో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కమలా పురం ఆర్ఎంసీ పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పునరావాస కేంద్రంను సందర్శించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రజలను తరలించేందుకు వీలుగా సంసిద్ధంగా ఉండాలని మండల అధికారులను ఆదేశించారు. ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి తుల రవి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్సై తాహెర్ బాబా, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వరరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ పి శ్రీనివాస్, ఆర్ఐ కుమారస్వామి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఎన్నికల జాబితా పారదర్శకంగా చేపట్టాలి

ఏటూరునాగారం ఐటిడిఏ : ఎన్నికల జాబి తాను పారదర్శకంగా చేపట్టేందుకు ప్రణాళిక చేపట్టా లని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తాసిల్దార్ వీరస్వా మికి సూచించారు. మండల కేంద్రంలోని తాసిల్ కా ర్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిధిలో నమోదైన ఓటరు జాబితాను, ఎలక్షన్ సంబంధించిన ఫాం-6,7,8 జాబితాలు పరిశీలించారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేయ డంలో జాగ్రత్తవహించాలని సూచించారు. ఇంటిం టి సర్వే ద్వారా ఓటర్ల జాబితాను నిర్ధారించాలని, గరుడ (బిఎల్ఓ) యాప్‌లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా చూసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నితిష్ కుమార్, ఆర్ ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి పోరు గర్జన జీప్ జాతా ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి పోరుగర్జన జీపు జాతా కార్యక్రమం జిల్లాలోని ములుగు మండలం జాకారంలో ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు రత్నం రాజేందర్ హాజరై శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యారంగం లో నెలకొన్న సమస్యల పరిష్కరించాలని, నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై నెల 15 రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు ఇంటర్ కళాశాలల విద్యార్థులకు పుస్తకాలు పూర్తి స్థాయి లో రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగు



ణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచకుండా 33 రూపాయిలతో మూడు పుటల భోజనం పెట్టాలని అంటున్నారనీ, ఫిబ్రవరి నెల నుండి ఇప్పటి వరకు మెస్ బిల్లులు విడుదల చేయలేదన్నారు. దీంతో వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎట్లా అందుతుందని అన్నారు. విద్యార్థులకు నోట్స్, యూనిఫామ్‌లు ఇప్పటి వరకు పంపిణీ చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న ఎంఇఓ, టీచర్స్ పోస్టులు భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమ స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు జీవన్, శివ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంజీవ, ప్రవీణ్, ఉపాధ్యక్షులు కలవల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



మద్యంసేవించడం వల్ల మరణించినట్లు నివేదికలివ్వడం సరికాదు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వెంకటాపురం

ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నా యని, వైద్య చికిత్స కోసం రవాణా మార్గం లేక సీతారాంపురం గ్రామానికి చెందిన బాబురావు మరణిస్తే మద్యం సేవించి మృతి చెందినట్లు వైద్యాధికారి తప్పుడు నివేదికలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను ఎద్దేవా చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం తోట నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. తిప్పాపురం పంచాయతీ సీతారాంపురం గ్రామంలో చాలా కుటుంబాలు విషజ్వరాల తో ఇబ్బందులు పడు తున్నారన్నారు. మూడు రోజులుగా వాంతులు,విరోచనాలతో గురువారం ఉదయం బాబురావు మరణించాడని పేర్కొన్నారు. అదేగ్రామనికి చెందిన కురసం లక్ష్మయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యం కోసం గ్రామస్థులు జెడ్డి కట్టి మోసుకొనే వాగులు దాటించి వెంకటాపురం వైద్య శాలకు తరలించినట్లు వివరించారు .అనారోగ్యం తో బాబురావు మరణిస్తే మద్యం సేవించ డం వల్లనే మృతి చెందినట్లు చేసిన ప్రకటనను తాము ఖండిస్తున్నామన్నారు. గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేనందునే గిరిజనులు చనిపోతున్నారని అన్నారు. ప్రభుత్వాలు చొరవ తీసుకుని గిరిజన గ్రామాలకురోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వంకా రాములు, గ్యానం వాసు, మండల కమిటీ సభ్యులు సత్యం, ఆదినారాయణ, విజయ్, చారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి

నవతెలంగాణ-చిట్యాల



కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేవిధంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని భూపాలపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని ఒడితల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీని మండల అధ్యక్షురాలు మెరుగు లక్ష్మి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా మీరుపూరి మౌనిక, ఉపాధ్యక్షురాలుగా పట్టెం సరోజన, ప్రధాన కార్యదర్శిగా కౌటం శాంతక్క, సహాయక కార్యదర్శిగా మెరుగు శ్వేత, కోశాధికారిగా కాంపెల్లి వినోద, కార్యవర్గ సభ్యురాలుగా కాంపెల్లి శారద, కార్యవర్గ సభ్యులుగా కాంపెల్లి భద్రమ్మకాంపెల్లి రోజా, రఫియ, నసీనా, గుడేపు నీలమ్మను ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ సంబంధించిన జీతాలను ప్రభుత్వమే అందించాలని ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. శుక్రవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రంను డీసీహెచ్ఎస్ అండ్ సూపరింటెండెంట్ జీడి తిరుపతికి అందజేశారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చి ఈఎస్ఐ, పీఎఫ్ సక్రమంగా కట్టాలని అన్నారు. అనంతరం కలెక్టర్‌కు, డీఎంహెచ్‌లోకు వినతి పత్రాలు అందజేశారు. యూనియన్ నాయకులు కట్కూరి నరేందర్, అంకం కిషోర్, బిట్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ క్లబ్ ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-గణపురం



మండలంలోని కుందూరు పల్లి చెల్పూర్ గ్రామంలో శుక్రవారం చెల్పూర్ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి వ గణపురం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పోల్సాని నరసింహారావు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వరంగల్ రూరల్ జడ్పీ చైర్పర్సన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు న్యూట్రిషన్ క్లబ్ ను ప్రారంభించినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు న్యూట్రిషన్ క్లబ్ తో ఆరోగ్యంగా ఉంటారన్నారు ఎన్ని మందులు వాడినా తగ్గని దీర్ఘ కాలిక వ్యాధులు న్యూట్రిషన్ క్లబ్ లో ఇచ్చే పుడ్డు ద్వారా నయం అవుతాయన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధుకర్. సీనియర్ వెల్నెస్ కోచెస్ రేపాల నరేష్ . సుకేస.నందిని సుభాష్ ఎస్.కె రమ రాజు ఆకారపు.శంకర్ జన్ను. ఓదెలు తదితరులు పాల్గొన్నారు



జయశంకర్ ఫౌండేషన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-పలిమెల

పలిమెల మండలం పంకెన గ్రామాల్లో ఎడతెరిపిలేని వర్షానికి నిరుపేద కుటుంబానికి చెందిన కాల్వ పెళ్లి బుచ్చక్క ఇల్లు గోడ కూలిపోయింది. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి శుక్రవరాం ఆర్థిక సాయం చేసి, నిత్యవసర సరు కులు అందజేశారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఫౌండేషన్ సభ్యులు మస్కరాజు, బల్ల సంపత్, వెన్నెల రాకేష్, ఊదరి హరీష్, ముద్రగడ సాయి, తదితరులు పాల్గొన్నారు. జి మారుమూల ప్రాంతమైన పలిమేల మండలంలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న ఫాండేషన్ చైర్మన్,సభ్యుల సేవలు మరువలేనివని బాధితురాలు తలెఇపారు. పంకెన గ్రామ యువకులు పాగె సంతోష్ ఉన్నారు.

ఇంటింటికీ ఫీవర్ సర్వే : వైద్యురాలు యమున

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పూరేడుపల్లి గ్రామంలో శుక్రవారం ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టినట్లు వైద్యురాలు యమున తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడేలో భాగంగా గ్రామ ప్రజలందరికీ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించామన్నారు. అనంతరం హెల్త్ క్యాంపు నిర్వహించి 56 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఆరుగురు గర్భిణులకు, నలుగురు బాలింతలకు, ఇద్దరు బీపీ, ముగ్గురు షుగర్ వ్యాధి గ్రస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎస్ శైలజ, హెచ్వీ ముత్తమ్మ, ఏఎన్ఎం సారమ్మ, ఆశ నాగమణి పాల్గొన్నారు.

అపరిశుభ్రత వల్లే రోగాలు : వైద్యుడు నిఖిల్

నవతెలంగాణ-మంగపేట

వ్యక్తిగతంగా ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించకపోవడం వల్లే రోగాలు ప్రబలుతాయని బ్రహ్మణపల్లి వైద్యాధికారి నిఖిల్ అన్నారు. శు క్రవారం ఆసుపత్రి పరిధిలోని కత్తిగూడెం, దేవనగరం గ్రామాల్లో తన బృందంతో పర్యటించి ప్రజలకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎడతెరపు లేని వర్షాల కారణంగా గ్రామాల్లో సుచి శుభ్రత కోల్పోయి రోగాలు ప్రబల్లే అవకాశం ఉండడంతో ప్రజలందరూ వారి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారెవరు కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రమాద సూచికలు ఉన్నచోట ఉండకూడదని సురక్షిత ప్రాంతాలకు వెళ్లడం మంచిదని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రిషన్ కిట్ లను అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, స్టాఫ్ నర్స్ రేవతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



బస్టాండులో సీసీ రోడ్డు వేయాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి బస్‌స్టేషన్ ఆవరణలో సీసీరోడ్డు వేయాలని కోరుతూ విలేజ్ బస్‌ఆఫీసర్ మేకల యుగందర్ శుక్రవారం బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు వినతిపత్రం అందజేశారు. ప్రయాణికులు బస్టాండు ప్రాంతంలో సీసీరోడ్డు లేక ఇబ్బందిపడుతున్నారని, వర్షాకాలంలో అయితే పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉందన్నారు. ఇందుకు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సానుకూలంగా స్పందించారు. ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి వాస్తవమేనని స్పందించి టీఎస్ఆర్‌టీసీ ఏఈకి ఫోన్ చేసి వీలైనంత త్వరలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు, వీబీఓ. కండక్టర్ మేకల యుగందర్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

నెక్కొండలో 49 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని మూడు గ్రామాల్లో పాక్షికంగా మూడు ఇండ్లు దెబ్బతిన్నట్లు ఇన్చార్జి తాసిల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు. నెక్కొండ మండలంలో 49 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. పనికరా, దీక్షకుంట్ల, రామన్న కుంట తండాల్లో మూడు ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనాకొచ్చమన్నరు. అలాగే వర్షపు నీటి వరదతో మండలంలోని పలు గ్రామాల్లో 7 చెరువులు మత్తడి పోస్తు జలకలను సంతరించుకున్నాయన్నారు. నెక్కొండ, పత్తిపాక ,అప్పారావుపేటతో పాటు పలు గ్రామాల్లో చేపల వేట కోసం జనాలు పోటీపడ్డారు.

మణిపూర్ నిందితులకు యావజ్జీవ శిక్ష విధించాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి రత్నమాల



నవతెలంగాణ-మట్టెవాడ

మణిపూర్ లో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడి నగ్నంగా వీధులలో ఊరేగించిన దుండగులను జీవిత కారాగార శిక్ష విధించాలని అఖిల భారత మహిళా సమాఖ్య వరంగల్ శాఖ డిమాండ్ చేస్తు శుక్రవారం ఖిలావరంగల్ అంబేద్కర్ సెంటర్లో టీ.భవాని అధ్యక్షతన ధర్నాచేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని నిరసనధర్నాను ఉద్దేశించి ఐద్వా వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై జరిగిన హేయమైన అత్యాచార లైంగికదాడి మహిళలను నగ్నంగా ఊరేగించిన వికృత చర్యను చూసి భారతమాత ఆక్రోషిస్తూ పాలకులను హెచ్చరిస్తుందన్నారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ కనీసం నోరు మెదపని దుస్థితిలో సుప్రీం కోర్టు వెంటనే స్పందించి తాను చర్యలు చేపట్టాలా అంటూ బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం చూస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బేటి బచావో అనే నినాదం ఆచరణకు నోచుకోని వట్టి నినాదమే అన్నారు. ఒకవైపు మణిపూర్ లో హింసకాండ పెట్రేగుతున్న అక్కడ శాంతి చర్యలు చేపట్టడంలో ప్రధాని మోడి ప్రధాని మోడీ పూర్తిగా విఫలం చెందారన్నారు. మహిళలపై ఎంత నిరంకుశంగా ప్రవర్తించిన దోషులను అరెస్ట్ చేసి వారికి జీవిత కారాగారా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళలే గుణపాఠం చెబుతారన్నారు. ఈ నిరసన ధర్నాలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు అప్పాజీ, వాణి ఖాన్, పెళ్లి అనిత, పి మౌనిక, ఇందిరా కొమురమ్మ టీ సామ్రాజ్యం, జగదీశ్వరి, కృష్ణవేణి, కల్పన, రాణి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌పై అక్కసు వెళ్లగక్కిన ఎమ్మెల్యే చల్లా

తమాషా చేస్తున్నావా అంటూ ధర్మారెడ్డి హెచ్చరిక



నవతెలంగాణ-ఆత్మకూర్

పెద్దాపూర్ రైతువేదికలో జరుగుతున్న రైతు అవగాహన సదస్సులో వార్త కవరేజ్ కోసం ఎళ్లిన 'నవతెలంగాణ' జర్నలిస్టుపై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వీడియో తీస్తుండగా వీడియో ఆపాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపురంలో జరుగుతున్న సమావేశంలో వార్త కవరేజ్ చేస్తున్న నవతెలంగాణ జర్నలిస్టుపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ మండిపడ్డారు. అక్కడున్న వారందరూ ఒకేసారి అవాక్కయ్యారు. వార్తకవరేజ్ చేస్తున్న నాపైఎందుకు దూషిస్తున్నారని అడగగా కొందరు వక్రీకరించి పెడుతున్నారని ఏం తమాషా చేస్తున్నారా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ వారధిగా నిలిచే జర్నలిస్టులపై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేయడం కొత్తేమి కాదు. తన అనుచరుడు జెడ్పీటీసీ భర్త కక్కెర్లరాజు,ఎమ్మెల్యే గన్‌మెన్లకు జర్నలిస్టు సెల్‌ఫోన్ గుంజుకొమ్మని అందులో ఉన్న వీడియో డిలీట్ చేయమని ఆదేశించారు.

సీపీఎస్ రద్దు చేయాల్సిందే

సీపీయస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ



నవతెలంగాణ-సుబేదారి

సీపీయస్ రద్దు చేయాల్సిందే అని సీపీయస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్‌యూనియన్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు గురించి పాత పెన్షన్ పునరుద్ధరణ గురించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎస్ యూనియన్ చేపడుతున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర హనుమకొండలో చేరిందని జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్ కుమార్ తెలిపారు. హనుమకొండలో పాతపెన్షన్ సాధన సంకల్ప రథాన్ని పెద్ద సంఖ్యలో మహిళ సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు రాష్ట్రఅధ్యక్షులు స్థితప్రజ్ఞను ప్రధాన కార్యదర్శి గల్వాల్ శ్రీకాంత్ ,కోశాధికారి నరేష్ గౌడ్ ,రాష్ట్ర బంద సభ్యులను గజమాలతో సత్కరించి,హారతి ఇస్తూ పాతపెన్షన్ సాధనకు కంకణం కట్టి స్వాగతించారు. బైక్‌ర్యాలీతో పాతపెన్షన్ సాధన సంకల్ప రథంను హన్మకొండలోనికి ఆహ్వానించారు.ర్యాలీ పొడవున సిపిఎస్ రద్దు ఓపిఎస్ ముందు వుయ్ వాంట్ ఓల్డ్ పెన్షన్ పెట్టుబడుల పెన్షన్ బతకంతా టెన్షన్ అనే నినాదాలతో పురవీధుల గుండా నినాదాలతో హోరెత్తుతూ బైక్ ర్యాలీ కొనసాగింది. రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటస్వామి, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌తో పాటు 10 వేల మంది పాల్గొన్నారు.

నేడు దివ్యాంగులు, వయోవృద్ధులకు ప్రత్యేక ప్రజావాణి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని దివ్యాంగులు,వయోవృద్ధులకు ప్రత్యేక ప్రజావాణి నేడు(శనివారం) నిర్వహిస్తున్నామనిమహిళా, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ జిల్లా అధికారి శారద పేర్కొన్నారు. శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ స మావేశ మందిరంలో ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వర కు నిర్వహిస్తామని తెలిపారు.

తోళ్ళ పరిశ్రమ కార్మికుల కడుపులు కొట్టద్దు

లేదర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొత్తూరి యాకేందర్

నవతెలంగాణ-వరంగల్

కాలుష్యం పేరుతో తోళ్ళ పరిశ్రమ కార్మికుల కడుపులు కొట్టవద్దని యానరీ లెదర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొత్తూరు యతేందర్ అన్నారు.దేశాయి పేట, ఏనుమాముల పరిసర ప్రాంతాల ప్రజల ప్రధాన జీవనాధారం తోళ్ళ పరిశ్రమలు దాదాపు 150 ఏళ్ల చారిత్రాత్మక నేపథ్యం కలిగి తరతరాలు తోళ్ళ పరిశ్రమల పై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు రోడ్డున పడేసేది బీఎస్పీ విధానమని గంధం శివ ప్రజలకు చెప్పాలన్నారు. వరంగల్ జిల్లాలో ఎంతో మందికి న్యాయం చేసిన సీపీ తోళ్ళ పరిశ్రమ పుట్టుక పరిసరాల పరిస్థితులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రధాన జీవనాధారం తోళ్ళ పరిశ్రమను తరలించడం సరి కాదని అన్నారు. ఆధునిక పద్దతిలో తగు సాంకేతిక కాలుష్యాన్ని నివారణ సెంటర్లను ఏర్పాటు చేయించి పరిశ్రమలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బీఎస్పీ విధానం స్పష్టం చేయాలి కానీ పేదల కడుపుకొట్టే చర్యలు మానుకొని తోళ్ళపరిశ్రమ కార్మికులకు గంధం శివ క్షమాపణ చెప్పాలని యాకేందర్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్ అహ్మద్, ట్రెజరర్ జన్ను సుశీరాజ్, జన్ను స్వామి, జేఎం యెహెూషువ, జేఈ ప్రసాద్, క్రిస్టాఫర్, ప్రియాంక, స్వరూప, సజన, సరోజ, ఆశ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

బల్దియా కమీషనర్‌తో కలిసి ముంపు ప్రాంతాల పరిశీలన



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ / హనుమకొండ చౌరస్తా

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. శుక్రవారం బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషాతో కలిసి హనుమకొండ పరిధిలోని వడ్డేపల్లి లోని ఔట్ ఫ్లో ఏరియా, రెసిడెన్సి స్కూల్ (సమ్మయ్య నగర్) సమీపంలో గల బ్రిడ్జ్ వద్ద ప్రవాహ తీవ్రతను, రాజాజీనగర్ వద్ద నీటి ప్రవాహాన్ని, నయీంనగర్ నాలాను, కొత్తూరు సమీపంలో గల బ్రిడ్జి, కాకాజీ కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్,హన్మకొండ జిల్లాలు భారీ వర్షాల నేపథ్యంలో నగరాన్ని రెడ్అలర్ట్ ప్రకటించడం జరిగిందని, ప్రస్తుతం ఆరెంజ్ అలర్ట్ లోకి రావడం జరిగిందని,స్మార్ట్ సిటీలో భాగంగా కొనసాగుతున్న వాటర్ డ్రైన్ లు, నిర్మించడం జరిగిందని, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని, ప్యాచ్ వర్క్‌లతో పాటు అవసరమున్న పనులను, కొనసాగుతున్న పనులను పరిశీలించుటకు ఈవర్షాకాల సీజన్‌లో ఉన్నతాధికారులు,సిబ్బంది తో కలిసి పనులు పూర్తి చేసి మాన్సూన్ సీజన్‌లో సమయం ప్రకారం రక్షణ చర్యలు చేపట్టడం,విస్తతంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది, డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, 2020 ఫ్లడ్స్ కమిటీ ప్లాన్ ప్రకారం స్మార్ట్‌సిటీ, ఇతర పథకాల కింద నగరం లో పలు పనులు చేపట్టడం జరిగిందని, వేసవికాలం నుండే ముందస్తు చర్యల్లో భాగంగా డిసిల్టింగ్,ప్యాచ్ వర్క్‌పనులు మే లోనే పూర్తి చేయడం జరిగిందని, మాన్‌సూన్ పనులే కా కుండా నిరంతరం కొనసాగే పనులతో పాటు మాన్‌సూన్ పనులపై కుడా ప్రత్యేక దృష్టి సారించామని గతంలో ఏవిధంగా సమయానుకూలంగా పనులు పూర్తి చేశామో, అదేవిధంగా ప్రస్తుతం కుడా పనులు కొనసాగుతున్నాయని, నగరంలో స్మార్ట్ సిటీ సంబంధ పనులు ప్రణాళికబద్ధంగా కొనసాగుతున్నాయని, స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా రూ.97 కోట్ల పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయని నిర్దేశిత గడువు లోగా పూర్తవుతాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

బల్దియా కమీషనర్ మాట్లాడుతూ గత రెండు నెలల నుండి నగరవ్యాప్తంగా డీ సెల్టింగ్ పనులు కొనసాగుతున్నాయని, డీ-సిల్టింగ్ విధానం ప్రకారం అన్ని నాలాలు అంతర్గత రోడ్లు, కాలువలు, డి-సిల్టింగ్ యాక్టివిటీ గా చేపట్టడం జరిగింది ఇందుకు సంబంధించి టెండర్ ప్రక్రియను నిర్వహించి డిసిల్టింగ్ పనులకు జియోట్యాగ్ చేసి యాప్‌లో నమోదు చేయడం జరిగింది అనిజరిగిన పని ప్రకారం చెల్లింపులు చేశాం అని, బల్దియా పరిధిలో నీటి ప్రవాహం తీరును చూస్తే పై నున్న చెరువులు పొంగడం వల్ల అట్టి ప్రవాహాన్ని నగరంలోని డ్రైన్ లు,కల్వర్టు ల ద్వారా యుటికి పంపడం జరుగుతుందని, నగరవ్యాప్తంగా ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి కల్వర్టులు,నాలాల వద్ద అలర్ట్‌గా ఉంచడం జరిగిందని, ఒకవేళ అసాధారణమైన నీటి ప్రవాహం, ప్లాస్టిక్ వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడితే వెంటనే తొలగించడానికి మ్యాన్‌పవర్ సిద్ధంగా ఉందన్నారు.

ఏమైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే సంప్రదించడానికి బల్దియాలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తేవడం జరిగిందని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, బయలజిస్ట్ మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, డిసిపి ప్రకాష్‌రెడ్డి, ఈఈ రాజ య్య సంజయ్‌కుమార్, డిఈలు రవికుమార్, సంతోష్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఆలోచనలకు ప్రతిరూపమే కాళోజీ కళాక్షేత్రం

కుడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్



నవతెలంగాణ-సుబేదారి

ముఖ్యమంత్రి ఆలోచనలకు ప్రతిరూపమే కాళోజీ కళా క్షేత్రమని కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కాళోజీ కళాక్షేత్రం నిర్మాణపనులపై కుడా చైర్మన్ హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ కలెక్టర్ కుడా వైస్‌చైర్మన్ ప్రవీణ్యలతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు అన్నిరకాల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. కాళోజీ కళా క్షేత్రంలో ఆర్ట్ గ్యాలరీని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. కాళోజీ రచనలు, సాహిత్యం, జీవిత చరిత్ర, పరిశోధనలు ఆయన ఉపయోగించిన వస్తువులు, ఫోటోలు, డాకుమెంటరీలు సంపూర్ణంగా ఆర్ట్‌గ్యాలరీలో ఉండాలన్నారు. ప్రేక్షకులకు సీటింగ్, లైటింగ్ సౌకర్యవంతంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాళోజీ ఫౌండేషన్ కోసం ప్రత్యేకంగా మినీ ఆడిటోరియం, రెండు రూములను కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆడిటోరియం లో శబ్దానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, శబ్దాలు ప్రతిధ్వనించకుండా శాస్త్రియ పద్దతులు పాటించాలి అని అన్నారు. యువ కళాకారులను ప్రోత్సహించేందుకు కాళోజీ కళాక్షేత్రం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ఆడిటోరియం ఆవరణలో ఏర్పాటుచేసే కాళోజీ విగ్రహం జీవ కళ ఉట్టిపడే విధంగా నిర్మాణం చేపట్టాలని అన్నారు. కాళోజీ కళా క్షేత్రం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్‌రెడ్డి, కాళోజీ ఫౌండేషన్ చైర్మన్ రామశాస్త్రి, ప్రధాన కార్యదర్శి విద్యార్థి, కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాస్, ట్రెసరేర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాల రాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి



నవతెలంగాణ-మట్టెవాడ

కొట్లాడి తెచ్చుకున్న కార్మికచట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. రామన్నపేటలోని రఘునందన భవన్లో సిఐటియు రెండవ మహాసభ మహబూబ్‌పాషా, చెవుల శ్రీనివాస్, హేమలతల అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ఈ మహాసభలో నూతన కమిటీని ప్రకటించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా ఎండి.మహబూబ్ పాషా, కార్యదర్శి చెవుల శ్రీనివాస్, సింగారపు సుమన్, జన్ను ముకంలా, లలిత, లక్ష్మణ్ వీరస్వామి సునీత ఆఫీస్ బేరర్స్ 35మందిని ఎన్నుకున్నారు. తరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నో బలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు కోడ్లను తీసుకువచ్చి కార్మికుల పొట్టకొట్టిందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ కనీస వేతన అమలును విస్మరించిందని పెరిగిన ధరలతో కార్మికులు పూటగడవక కొట్టుమిట్టాడుతున్నారన్నారు. కనీసవేతనం రూ. 26వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి సింగారపు బాబు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేయడంలో పోటీ పడుతున్నారని బంగారు తెలంగాణలో ధనవంతులు మరింత ధనవంతులుగా పేదలుమరింత పేదలుగా మారిపోయారని విమర్శించారు. పెరిగినధరలతో కార్మికులు విలవిలలాడుతున్నారని పెరిగిన ధరలకు అనుకూలంగా కనీసవేతనం అమలు చేయాలన్నారు మణిపూర్ రాష్ట్రాల్లో హింస పెట్రేగిపోతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అక్కడ పాలకులు పట్టించుకోకపోయినా అత్యున్నత న్యాయస్థానం కేతును సుమోటగా తీసుకొన్నందుకు అత్యున్నత న్యాయస్థానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో విజయ, సంగీత, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మోటర్‌సైకిల్ ర్యాలీ



నవతెలంగాణ-హనుమకొండ

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన సవరణకు పిఆర్సి కమిటీని నియమించాలని, సిపిఎస్‌ను రద్దు చేసే పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ,బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) రాష్ట్రకమిటీ సభ్యులు ఎం.సదాశివరెడ్డి, రావులరమేష్,అటుకుల శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ, కాజీపేట మండలాల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుండి కాజీపేట రైల్వే స్టేషన్ వరకు మోటర్‌సైకిల్ ర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్సి కమిటీ వేసి మధ్యంతర భృతి ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని, బదిలీలు ,పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలని తదితర డిమాండ్లతో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలాల్లో బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని, పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ నియమించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని, మూడు విడతల కరువు భత్యాన్ని మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంకా ఈ బైక్ ర్యాలీలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ హనుమకొండ జిల్లా నాయకులు పెండెం రాజు, గుడిశాల సత్యనారాయణ ,కట్కూరి శ్రీనివాస్, సుదర్శనం , గుడిశాల రమేష్ సిహెచ్.లింగారావు, అజ్మీరా రాజారాం, యూఎస్పీసీ నాయకులు సంజీవరెడ్డి, డి.రమేష్, సిఎస్ఆర్ మల్లిక్, కుమారస్వామి, హనుమకొండ కాజీపేట మండల నాయకులు కే సదానందం, అక్రమ్, కే మోజెస్, ఏం రాజ్ కుమార్ సమ్మిరెడ్డి, ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ఆరోగ్యాలను కాపాడుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపీనాథ్ సూచించారు.శుక్రవారం మండలంలోని ముప్పారంలో ఉన్న కేజీబీవీ, ధర్మసాగర్ పాఠశాల, కళాశాలలో స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.గోపీనాథ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించివిద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వుండేలా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఈగలు, దోమలు, క్రిమి, కీటకాలతో జాగ్రత్త వహించాలని సూచించారు. ముఖ్యంగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏలాంటి మురుగు నీరు లేకుండా,చిత్తాచెదారం లేకుండా శుభ్రత పాటించాలని ముఖ్యంగా పాఠశాలలోని వంట గదులను, సానిటరీ గదులను పరిశుభ్రత ఎక్కువగా ఉండే విధంగా అధ్యాపకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎం.మాధవి, ఏఎన్ఎంలు డి.వినోద, టి.రజిత, ప్రశాంతి, ఆశలు కార్యకర్తలు జ్యోతి, విజయ, సరిత, కవితలు పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఒక బ్రోకర్ : ఎమ్మెల్యే ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఒక బ్రోకర్ అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విరుచుకుపడ్డాడు. శుక్రవారం మండల కేంద్రంలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏపీఎం లలితాదేవి అధ్యక్షతన జరిగిన మహిళల సమావేశంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రైతులకు మూడు గంటల కరెంటు ఇస్తే సరిపోతుందని రైతులను అవమానించిన రేవంత్‌రెడ్డి తగిన గుణపాఠం చెబుతామన్నారు. వెంటనే బేషరతుగా రైతులకు క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయాలన్నారు. రైతుద్రోహి రేవంత్ రెడ్డి బ్లాక్‌మె యిల్ రాజకీయాలు చేస్తున్నాడని వాటిని ప్రజలు గమనించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు 24గంటలనాణ్యమైనవిద్యుత్ అందిస్తున్నామన్నారు. ఓర్వలేని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మీరు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మిగతా వారికి కూడా అందరికీ అందిస్తామని నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అందించి ఆదర్శంగా అభివృద్ధి చేయడం మా లక్ష్యమన్నారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడుఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మహిళలకు నాడు రూ.2 లక్షల రుణాలు నుంచి రూ.25 లక్షల వరకు మహిళా సంఘాలకు అందించే విధంగా సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. మహిళలు ఎవరిపై ఆధారపడకుండా స్వయంగా వారి పిల్లల ఫీజులు కట్టుకుంటూ ఆదర్శంగా వారి కుటుంబాలుఅభివృద్ధిచెందుతున్నాయన్నారు. ఈ సభలో మండల రైతు కో-ఆర్డినేటర్ ఎన్కు తాళ్ళ రవీందర్, పార్టీ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, ఉపసర్పంచ్ వంగాలస్వాతి, నాయకులు కానుగంటి సంపత్‌కుమార్,మార్క రజనీకర్, కక్కెర్ల రాజు,మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి,బొల్లబోయిన రవియాదవ్,బయ్యరాజు,పాపని రవీంద ర్, రేవూరి ప్రవీణ్ రెడ్డి,పాక్స్ డైరెక్టర్ నత్తి సుధాకర్, బయగాని రాజేందర్, పొగాకుల సంతోష్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకే నిర్ణయాలు తీసుకోవాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ ఆదేశాల ఆదేశాల మేరకే నిర్ణయాలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సూచించారు.జిల్లా కలెక్టర్ ఛాంబర్లో శుక్రవారం సీకేఎంఆర్ట్స్, సైన్స్ కాలేజి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జిల్లా కలెక్టర్, పాలకమండలి అధ్యక్షురాలు పీ.ప్రావీణ్యఅధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు, ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ , కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు డాక్టర్ టీ.సుధాకర్‌రెడ్డి, సెక్రెటరీ, ప్రిన్సిపల్ డాక్టర్ శశిధర్ రావు, ట్రెజరర్ ఈరసాని వెంకట్ రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య,ప్రొఫెసర్ ఎస్ఎస్ వీఎన్ శర్మ, కేడీసి ప్రిన్సిపాల్ డాక్టర్ కే రాజారెడ్డి, చంద శ్రీకాంత్, డాక్టర్ ధర్మారెడ్డి, ఈ పాలక మండలి సభ్యులచే వివిధ అంశాలపై కూలంకషంగా చర్చించి ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విద్యార్థులు ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు.వారి సౌకర్యార్థం క్లాస్‌రూమ్స్, కెమిస్ట్రీ, బయాలోజి, పీజీ బోటనీ ల్యాబ్స్ సౌకర్యాల గురించి ప్రిన్సిపాల్‌ని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీకేఎం కళాశాలను ప్రభుత్వపరంగా చేస్తూ ఇటీవల జీఓ నెం.44ను విడుదల చేశారు విషయంపై పరిపాలనపరంగా ఏదేని నిర్ణయాలు తీసుకోవలసివస్తే ప్రభుత్వ ఆదేశాలమేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో డాక్టర్ పీ.సుధాకర్‌రెడ్డి, సెక్రెటరీ, కరస్పాండెంట్, ప్రొఫెసర్ ఎస్ఎస్‌యుఎన్.శర్మను పాలకమండలి ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి, సీకేఎం కళాశాల అధికారులు పాల్గొన్నారు.

హై లెవల్ బ్రిడ్జిపై మాట తప్పిన ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-నడికూడ

టీపీసీసీ సభ్యులు, పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మేరకు కంటాత్మకూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లోలెవెల్ బ్రిడ్జిని పరిశీలించి శంకుస్థాపనకు చేసి నిర్మాణ పనులు వదిలేయడంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీసీసీ కో-ఆర్డినేటర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, ప్రధాన కార్యదర్శి రాయిడి రాజిరెడ్డిలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చిన్నవర్షానికి బ్రిడ్జిపై నుంచి నీళ్ల పోవడం జరుగుతుంది, గత నా లుగు నెలల క్రితం పేరుకు హైలెవల్ బ్రిడ్జి పనులు ప్రారంభంచేసినట్లుగా శం కుస్థాపన చేసి నిర్మాణ పనులు చేపట్టక పోవడంతో రాకపోకలకు అతరాయం కలుగుతుండడంతో ప్రయాణికు లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్లు పొన్నం మహేందర్, కంటాత్మకూర్ రాజు, ఉపాధ్యక్షులు భాషిక శ్రీను, పేరమాండ్ల మహేందర్, కోశాధికారి బొమ్మకంటి విజేందర్, గ్రామకమిటీ అధ్యక్షులు భైరపాక భద్రయ్య, గ్రామ యూత్ నాయకులు రాయిడి జీవన్‌రెడ్డి, నాగుల వినయ్, కోగంటి శరత్, సీనియర్ నాయకులు కంటాత్మకూర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నలుగురు ఎస్సైల బదిలీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్‌నగర పోలీసు కమిషనరేట్ పరిధి హసన్‌పర్తి మండలంలోని కేయూ, హసన్‌పర్తి రెండు పోలీసు స్టేషన్‌లలో నలుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ వరంగల్ నగరపోలీసుకమిషనర్ ఏవి.రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. హసన్‌పర్తి పోలీసుస్టేషన్‌లో ఎస్సైలుగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కల్తీ కిశోర్, మహ్మద్ వలీతో పాటు కేయూ పోలీసు స్టేషన్‌లో ఎస్సైలుగా పనిచేస్తున్న కంకల సతీష్, భూక్య చందర్‌లకు బదిలీవేటు తప్పలేదు. వివరాల్లోకి వెళితే.... హసన్‌పర్తి పోలీసుస్టేషన్‌లో కొత్తగా బదిలీపై వచ్చిన ఎస్సై కల్తికిశోర్‌ను హన్మకొండ పోలీసు స్టేషన్‌కు, ఎస్సై మహ్మద్ వలీని పీసీఆర్ వరంగల్‌కు బదిలీ చేయగా వారి స్థానంలో హన్మకొండ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై మాదారపు రాజును, మిల్స్‌కాలనీ ఎస్సై కందుల అశోక్‌ను హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌కు బదిలీ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే కేయూ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై కంకల సతీష్‌ను బచ్చన్నపేట ఎస్‌హెచ్‌వోగా, ఎస్సై భూక్య చందర్‌ను వీఆర్ వరంగల్ బదిలీ చేయగా వారి స్థానంలో నర్సంపేట పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న అమ్మీర సురేష్‌ను బదిలీ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రోటోకాల్ పాటించని అధికారులు

నర్సంపేటకి షాడో ఎమ్మెల్యేగా మారిన జెడ్పీ ఫ్లోర్ లీడర్

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలానికి సంబంధించి నాగారంలో ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘాన్ని ఎలాంటి అర్హత ప్రోటోకాల్,అర్హత , అధికారం లేని నల్లబెల్లి జెడ్పీటీసీ పెద్ది స్వప్న ప్రారంభించడాన్ని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఓబిసిసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్య క్షుడు లావుడ్యా తిరుపాల్ చౌహన్, ఈదునూరి సాయికృష్ణ, ఎంపీటీసీ మాలోత్ రవి, మండల కార్యదర్శి దూదిమెట్ల మల్లిక్ యాదవ్‌లు తీవ్రంగా ఖండించారు. స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ నెక్కొండకి ఏలాంటి సంబంధంలేని వ్యక్తి షాడోఎమ్మెల్యేగా వ్యవహరిస్తూ అధికారిక కార్యక్ర మాలను ప్రారంభోత్సవాలను చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా తప్పుపట్టారు. అధికారులు కూడాఅధికారపార్టీ నాయకుల మన్నలను పొందడం కోసం అత్యుత్సాహాన్ని ప్రదర్శించి ప్రోటకాల్ మరవడం సరైనపద్ధతి కాదన్నారు.

ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అధికారుల మీదచర్యలు తీసుకునేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక చేపడుతుంద న్నారు. మండలానికి సంబంధించిన సొసైటీ డైరెక్టర్‌లందరికీ సమాచారం ఇవ్వక పోవడంపై కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన డైరెక్టర్లు కూడా తీవ్రంగా పరిగణించారు. నాయకుల మెప్పుకోసం అధికార పార్టీలు ప్రదర్శిస్తున్న ఈ అత్యుత్సాహాన్ని తగ్గించు కోవాలని కాంగ్రెస్ నాయకులు హితవులు పలికారు.



లేబర్‌కార్డు ఉన్న కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



లేబర్ కార్డు కలిగి ఉన్న వారికే కాకుండా వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలని సర్పంచ్ విజయమనోహర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం మండలి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ వారు కేవలం లేబర్ కార్డు ఉన్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఈ ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. పదివేల రూపాయల వరకు ఖర్చు అయ్యే 50రకాల టెస్ట్‌లకు పైగా జరిపే ఈ వైద్య పరీక్షలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కార్డు కలిగిన వారికి ఉచితంగా అందిస్తుంది. లేబర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం మండల అధ్యక్షులు జాగిలాపురం రమేష్, వైద్య సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ అజయ్‌కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారుల ఆదేశానుసారం మండలంలోని ఇప్పగూడెం, బోయినిగూడెం గ్రామాలల్లో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంను సర్పంచ్ గూడెల్లి అశోక్ ప్రారంభించారు. సుమారుగా 150మందికి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారని వైద్యులు తెలిపారు. రక్త నమూనాల సేకరణ, బీపీ, షుగర్ సంధించిన మందులు అందజేశారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అజయ్ కుమార్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, పంచాయితీ కార్యదర్శి సంతోష్, సూపర్ వైజర్ సత్యం, ఏఎన్ఎంలు రాజ్యలక్ష్మి, రేఖ, ల్యాబ్ టెక్నీషియన్లు మహేష్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజలకు ఇబ్బందులు లేకుండా కంట్రోల్ రూం ఏర్పాటు - సమస్యలు పరిష్కారం : కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



వరుసగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని, వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను వెంటవెంటనే పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. శుక్రవారం జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసీల్దార్‌లు, ఆర్డీఓలు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్‌లతో కలిసి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు కురుస్తున్నందున జిల్లాలో రిజర్వాయర్లు, చెరువులు, కెనాళ్ళు, కుంటల వద్ద నీటిప్రవాహం ద్వారా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు నీటి తాకిడి వివరాలను నమోదు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా సిద్ధంగా ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న రహదారులు, బ్రిడ్జిలు, భవనాలను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రతి ఇంటికి ప్రారిశుధ్యం కార్యక్రమాలు నిర్వహించి గ్రామాల్లో ప్లాస్టిక్ డబ్బాలు, నీటి నిల్వలు, గుంతల వద్ద నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, దోమలు, ఈగలు రాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పంచాయతీల్లో ఉన్న మైక్ సెట్ ద్వారా సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవల్సిన చర్యల పట్ల అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లలో డాక్టర్లు ఓపి తరువాత గ్రామాల్లో సందర్శించాలని, ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించి, అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది జల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందుస్తుగా సిద్ధంగా ఉండాలన్నారు. ఇప్పటికే కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూం, విద్యుత్ సమస్యల కోసం కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, ప్రజల నుండి ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఎంపిడిఒలు, ఎమ్మార్వోలు, ఎంపిఒలు, గ్రామకార్యదర్శులు, పోలీస్, గ్రామ స్థాయిలో పని చేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సమన్వయంతో కలిసి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు.

ఇప్పటి వరకు జిల్లాలో 11 రహదారులు, 1 చెరువు, 12 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని, జంతు నష్టం 1 జరిగిందని, 18 చోట్ల విద్యుత్ సమస్యలు ఏర్పడ్డాయని, గోపిరాజుపల్లి-కేసిరెడ్డిపల్లి, ఎర్రగోల్లపహాడ్-పెద్దపహాడ్, ఎర్రగోల్లపహాడ్-హస్మంతాపూర్ రోడ్లను నిలిపివేశామని, గానుగుపహాడ్ వద్ద బ్రిడ్జ్ నిర్మాణంలో ఉన్నందున దారి మళ్లించామని, అడవికేశ్వాపూర్-వెంకిర్యాల వద్ద కేనాల్‌కు అధిక ప్రవాహం వచ్చి సమస్యలు ఏర్పడ్డాని వివరించారు. నర్మెట మండలంలోని రెండు చోట్ల, తరిగొప్పుల మండలంలో 3 చోట్ల, బచ్చన్నపేట మండలంలో 3, రఘునాధపల్లి మండలంలో 3 చోట్ల రహదారులు మళ్ళించామని, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఇరిగేషన్ పరిధిలో ఏడు రిజర్వాయర్లు ఉన్నాయని, ఇప్పటి వరకు గండిరామారం రిజర్వాయర్‌కు 92.73, బొమ్మకూరు రిజర్వాయర్‌కు 54.44, చీటాకోడూర్ రిజర్వాయర్‌కు 99.91, నవాబుపేట రిజర్వాయర్‌కు 17.69, ఆర్ఎస్ ఘన్‌పూర్ రిజర్వాయర్‌కు 53.06, అశ్వరావుపల్లి రిజర్వాయర్‌కు 25.95, మైలారం రిజర్వాయర్‌కు 54.90 శాతం నీరు వచ్చిందని తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా గండిరామారం రిజర్వాయర్ నుండి రెండు గేట్ల ద్వారా 100 క్యూసెక్కుల నీటిని, చీటాకోడూర్ రిజర్వాయర్ రెండు గేట్ల ద్వారా రెండు వందల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఒ వసంత, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా...

కూలీ రేట్లు పెంచాలి : వీరయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని జగన్నాథం భవన్‌లో సమావేశం జరిగింది. సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ 1948 కనీస వేతనంలో చట్టపకారం ప్రతిరెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా ఆర్థిక సామాజిక పరిస్థితిని బట్టి కనీసల వేతనాలు చట్టాన్ని సవరించి వేతనాలు పెంచాలని చట్టం చెపుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏళ్ల గడుస్తున్నా చట్టాన్ని సవరించి వేతనాలు పెంచలేదన్నారు. గ్రామాల్లో కూలీలు శ్రమదోపిడికి గురి అవుతున్నారని. జిల్లాలో 250 నుండి 300 రూపాయలు కూలీ ఉన్నదని, లేబర్ డిపార్ట్మెంట్ రెవిన్యూ డిపార్ట్మెంట్ అధికారులు గ్రామాల్లో డప్పు చాటింపు చేసి గ్రామ సభలు నిర్వహించి కార్మికులకు కనీస వేతనాలు జరిగేలా చర్యలు చేపట్టాలని వీరయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కూలీ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. 57 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5000 పెన్షన్ ఇవ్వాలని, బీమా కూలీ బంధు ప్రవేశపెట్టి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న, సహాయ కార్యదర్శి కుర్ర మహేష్, వంగూరు వెంకటేశ్వర్లు, పెరమాండ్ల తిలక్‌బాబు, ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, ఎండి యాకూబ్, చేపూరి గణేష్, జిల్లా కమిటీ నాయకులు కడియం సత్యం, తేలూరి వీరభద్రం, గుడిశాల వెంకన్న, చింతల బిక్షపతి, బ్రహ్మాచారి, రాజ్యలక్ష్మి, గుడగాని మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



మణిపూర్ రాష్ట్రంలో కుకి గిరిజన తెగకు చెందిన గిరిజన ఆదివాసి ముగ్గురు మహిళలను మతోన్మాద దుండగులు నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన మణిపూర్ ముఖ్యమంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం దోషులను శిక్షించాలని సీపీఎం కార్యాలయం నుండి నెహ్రూ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో గత మూడు నెలలుగా గిరిజన తెగల మధ్యన గొడవలు జరుగుతుండగా మణిపూర్ ప్రభుత్వం కట్టడి చేయకుండా వారి సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వివరించడం వలన గిరిజన తెగల మధ్య చిలరేగిన ఘర్షణలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆస్తి ప్రాణ నష్టం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందు కారణంగా మణిపూర్ రాష్ట్రం రావణ కాష్టంలో మారిందన్నారు. ముఖ్యంగా దేశంలో బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత మనువాద సిద్ధాంతాలను అమలు చేస్తూ మహిళలను చిన్నచూపు చూస్తూ మహిళలపై దాడులు దౌర్జన్యాలు జరుగుతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందున ఈ పరిస్థితి దాపురచ్చిందన్నారు. మణిపూర్‌లో జరిగిన ఈ సంఘటన ప్రపంచాన్ని దిగ్భ్రాంతి గురి చేసిందన్నారు. ప్రజలందరూ ఇలాంటి మతోన్మాద మహిళా వ్యతిరేక ప్రభుత్వాన్ని భవిష్యత్తులో గద్దె దించాలన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఈ అహల్య, సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, నాయకులు వెంకటాద్రి, వెంకటేష్, మహిళా నాయకురాలు ఎండి గౌసియా, ఎర్ర రజిత, నాజియా, ఎం. జయ, బి.భాగ్యలక్ష్మి, కస్తూరి, చిలుక గణేష్, కనకచారి, సునీత, రజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

సినీ సాహిత్యానికే తిరుగులేని కవి దాశరథి

నవతెలంగాణ-చిన్నగూడూరు



నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి ఇప్పటికీ ఎందరికో ప్రేరణందిస్తున్న కవి సార్వభౌముడు దాశరథి కృష్ణమాచార్యులు. ఎన్నో పద్యాలు, గేయాలు, కథలు, నాటకాలు, కవితలు నవలలు, రచించి సాహితీ రంగంలో చెరగని ముద్ర వేసుకున్నారు. తన పాటలతో ఎందరినో ఓలలాడించి తెలుగు సినీ సాహిత్యానికే తిరుగులేని మకుటమై నిలిచారు. నేడు దాశరథి జయంతి సందర్భంగా జిల్లా వాసులు యాది చేసుకుంటున్నారు. దాశరథి కృష్ణమాచార్యులు 1925 జూలై 22 మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన వెంకటాచార్యులు-వెంకటమ్మ దంపతులకు జన్మించారు. ఆయన బాల్యమంతా గార్ల మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషన్, భోపాల్ విశ్వవిద్యాలయం నుంచి ఇంటర్మీడియట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఇంగ్లీష్ సాహిత్యంలో బీఏ చేశారు. సంస్కృతం, ఆంగ్లంఉర్దూలో మంచి పండితుడు. చిన్నతనంలోనే పద్యం అల్లడంలో ప్రావీణ్యుడు. మొదట్లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడుగా ఉన్నారు. ఉపాధ్యాయుడిగా, పంచాయతీ ఇన్స్పెక్టర్‌గా, ఆకాశవాణి ప్రయోక్తిగా పనిచేశారు.

స్వగ్రామంలో జయంతి ఏర్పాటు..

చిన్నగూడూరులో నేడు దాశరథి జయంతి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రముఖులు కవులు గాయకులు, రాజకీయ ప్రముఖులు వివిధ సంఘాల బాధ్యులు హాజరు కానున్నారు. దాశరథి సోదరులు జన్మించిన చిన్న గూడూరు మండల కేంద్రానికి దాశరథి పేరు పెట్టాలని, హైదరాబాద్ ట్యాంక్ బండపై దాశరథి సోదరుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కులవృత్తుల ఆర్థిక పథకం...

నిజమైన లబ్దిదారులకు చెందాలి : పైళ్ళ ఆశయ్య

నవతెలంగాణ-తొర్రూరు

కుల వృత్తుల ఆర్థిక పథకం నిజమైన లబ్దిదారులకే వర్తించేలా చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ ప్రభుత్వాన్ని కోరారు. రజకవృత్తిదారుల సమస్యలపై మహబూబాబాద్ జిల్లా సదస్సు తొర్రూరు తిరుమల ఫంక్షన్ హాల్‌లో పున్నం సారయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల మందికిపైగా రజక వృత్తిదారులు ఉన్నారని, వారంతా సామాజికంగా, ఆర్థికంగా తీవ్రంగా వెనుకబడి ఉన్నారని ఆయన అన్నారు. ఇటీవల ప్రభుత్వం కులవృత్తుల ఆర్థిక పథకం ప్రవేశపెట్టిన అందులో రాష్ట్రంలో ఒక లక్ష పదివేల మంది ఆర్థిక సాకారం కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. వెరిఫికేషన్ కూడా చేశారని, నిధులు లేవని అనేక జిల్లాల్లో మొదటి దఫాలో ఆర్థిక సహకారం అందలేదని ఆశయ్య ఆవేదన వ్యక్తం చేశారు. లబ్దిదారుల ఎంపిక విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా చేయకుండా స్థానిక ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకుంటున్నారని వీరి జోక్యాన్ని తగ్గించాలని అప్పుడే నిజమైన పేద వత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహకారం అందుతుందని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏదునూరి మదారు మాట్లాడుతూ రజక వృత్తిదారులు అత్యంత పేదరికాన్ని అనుభవిస్తున్నారని నేషనల్ ఓబీసీ కమిషన్ సర్వే వెల్లడించిందని తెలిపారు. కావున ప్రభుత్వం ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేని పేద రజకులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్, నల్లూరి రామలింగం, బొనగిరి లింగమూర్తి, నిమ్మల సోమయ్య, పొడగంటి శేఖర్, దుగ్గి లక్ష్మీనారాయణ, బండి రాము, మచ్చ బిక్షపతి, రాపోలు సుదర్శన్, దుగ్గి రవి, వరిపెల్లి పూర్ణ, బుతరజు సోమయ్య, మదిపెడ్డివెంకన్న, యకయ్య, రాములు, వెంకన్న, ఉప్పాలయ్య, లంక శ్రీకాంత్, వెంకటేష్, వెంకటయ్య పాల్గొన్నారు.



సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు

ఐదుగురు స్పెషలిస్ట్ డాక్టర్లు నియామకం

డిఎంహెచ్ఓ డాక్టర్ సుగుణాకర్ రాజు

నవతెలంగాణ-జఫర్‌గడ్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఐదుగురి స్పెషలిస్ట్ డాక్టర్ నియమించినట్లు జనగామ డిఎంహెచ్‌వో డాక్టర్ సుగుణాకర్ రాజు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్టేషన్‌గన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సామాజిక ఆరోగ్య కేంద్రానికి స్పెషలిస్ట్ డాక్టర్ కావాలని తమ దృష్టికి తీసుకువచ్చారని, సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి గైనకాలజిస్ట్, అనిస్తియా, జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్, పెడాటికల్ స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించడం జరిగింది. ప్రజలందరూ స్పెషలిస్ట్ డాక్టర్ల అందించే వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. త్వరలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు 1 డాక్టర్ అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఇన్ పేషెంట్‌కి బ్రేక్ ఫాస్ట్, లంచ్ ఉంటుందని, వచ్చిన ప్రజలందరికీ వైద్య సేవలతో పాటు, మెడిసిన్స్ కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు వైద్య సేవ కోసం పెద్దపీట వేసిందని తెలియజేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల ఆపరేషన్లు డెలివరీ కూడా చేయబడుతుంది. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోసామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ రాజు, ఇల్లందుల శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం పోరాట ఫలితమే : రాపర్తి సోమయ్య

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలని ధర్నా చేయడం జరిగింది. ధర్నా పోరాట ఫలితంగా శుక్రవారం స్పెషల్ డాక్టర్లను నియమించినట్లు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య తెలియజేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించినందుకు అధికారులకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి యాతం సమ్మయ్య, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్, డివైఎఫ్ఐ నాయకులు కాట శీను పాల్గొన్నారు.



గిరిజన కుటుంబం పై దాడిని తీవ్రంగా ఖండించండి

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని కారుకొండ గ్రామంలో బానోత్ కోటేష్, అతని భార్య కుమారిల పై మండల ఎంపీపీ చేపూరి మౌనిక, ఆమె అనుచరులు కర్రలతో గొడ్డలితో దాడికి పాల్పడుతూ, బానోత్ కోటేష్ నిర్మాణం చేసుకున్న పాకకు నిప్పు పెట్టి దగ్ధం చేయడాన్ని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్ డివిజనల్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, తక్షణమే విచారణ జరిపి ఆమె పై, ఆమె అనుచరుల పై చర్యలు తీసుకోవాలని కఠినంగా శిక్షించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్ డివిజనల్ కార్యదర్శి మోకాల మురళి కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేపూరి రంగయ్య దగ్గర 2018 సంవత్సరంలో బానోతు కోటేష్ రెండు గుంటల స్థలాన్ని కొనుగోలు చేసుకున్నాడని, ఆ భూమికి చేపూరి మౌనికకు ఎటువంటి సంబంధంలేదని, గతంలో ఇట్టి భూమి పై పెద్దమనుషుల సమక్షంలో వివాదం పరిష్కారం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ ఎంపీపీ చేపూరి మౌనిక అధికార అహంకారంతో, అధికార పార్టీ అండదండలతో గిరిజనులను చూడకుండా కులం పేరుతో దూషించడం, అధికారం దుర్వినియోగానికి పాల్పడడమే కాకుండా ఎవరు ఏం చేయలేరని భావంతో షెడ్డుకు నిప్పు పెట్టడం దుర్మార్గమైన చర్య అని, తక్షణమే విచారణ జరిపి ఎంపీపీ చేపూరి మౌనిక పై, ఆమె అనుచరుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకురాలు ఊకే పద్మ, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఏజెన్సీ కార్యదర్శి సనప పొమ్మయ్య, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రామగిరి బిక్షం, బానోతు నరసింహ, తుడుం వీరభద్రం, మేక పోతుల నాగేశ్వరరావు, స్వర్ణపాక రాంబాబు, పూణెం లింగన్న, శేషు తదితరులు పాల్గొన్నారు.

భూ తగదా విషయంలో డిఎస్పి విచారణ

బాధిత వ్యక్తి భానోత్ కోటేష్ ఫిర్యాదు మేరకు శుక్రవారం మహబూబాబాద్ డిఎస్పి సత్యనారాయణ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టడం జరిగింది. సిఐ బాలాజీ, ఎస్ఐ ఉపేందర్ ఈ వివాద భూమి దగ్గరికి వెళ్లి పరిశీలన చేయడం జరిగింది.

గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలం మహబూబాబాద్ పట్నంలోని కస్తూర్బా గాంధీ, అమీనాపురం గ్రామంలోని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలను ఎమ్మెల్యే శంకర్ నాయక్ శుక్రవారం సందర్శించారు. భోజన, వంటకాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన విద్యను, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాణ్యమైన భోజనం అందడం లేదని ఆరోపించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా వ్యవహరిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, కేసముద్రం మార్కెట్ ఛైర్మెన్ నీలం సుహాసిని దుర్గేష్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, టిఆర్ఎస్ నాయకులు కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కమటం శ్రీనివాస్, మంకలకట్టమల్లు, గుగులోతు వీరు నాయక్, భారాస నాయకులు తదితరులున్నారు.

అంకితభావంతో సేవలు అందించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సామాజిక స్పృహ, మానవతాదృక్పథం, అంకితభావంతో మరింత సమర్థవంతంగా వైద్య సేవలందించాలని నూతనంగా వచ్చిన వైద్యుల బృందానికి ఎమ్మెల్యే రాజయ్య సూచించారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డా. సుగుణాకర్ రాజు ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఉన్నత శ్రేణి ఆరోగ్య కేంద్రంలో జనరల్ సర్జన్. డా. శ్రీకాంత్, గైనకాలజీ డా. రజని, అనస్తీషియా, డా. సుమన్ కుమార్, అలాగే జాఫర్‌ఘడ్ మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం జనరల్ సర్జన్ డా. శ్రీధర్ పుల్మోనాలజీ డా. మనోహర్, అనస్తీషియ డా. సంగీత, గైనకాలజిస్ట్ డా. శోభారాణి, పాథాలజీ డా. మల్లేష్ విధుల్లో చేరిన క్రమంలో ఎమ్మెల్యేను తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సేవల నిమిత్తం ఇకనుంచి అన్ని రకాల సాధారణ శస్త్ర చికిత్సలు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాధిత కుటుంబానికి వైస్ ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని తాటికొండ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం తల్లి కామ్రేడ్ ఎదునూరి లక్ష్మి ఇటీవల మరణించగా శుక్రవారం వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారుపాక రాములు, వార్డు సభ్యులు దామెర ఉపేంద్ర ఎల్లయ్య, రొయ్యల కనకయ్య, సిపిఎం నాయకులు ఉమ్మగొని రాజు, సిద్దుల సుదర్శన్, ఎడ మ శంకర్, నారదాస్ కుమార్, ప్రతాపగిరి కుమార్, అగాదం, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంకు ఏటీఎం పని చేయక ఇబ్బందులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలో 26 గ్రామాలకు పెద్ద దిక్కుగా ఉన్న సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియా బ్యాంకు ఏటీఎం గత కొద్ది నెలలుగా మూసివేయడంతో ఖాతాదారులు తీవ్రఇబ్బందులు పడుతూ దిక్కుతోచని పరిస్థితులలో బ్యాంకు నుండి డబ్బులు తీసుకోవడానికి ఖాతాదారులు బారులు తీరుతున్నారని తీన్మార్ మల్లన్న టీం జనగాం జిల్లా అధ్యక్షుడు తుప్పతి శ్రీనివాస్ అన్నారు. ఖాతాదారుల అవస్థలు పడుతున్నారన్నారు. వేలాది మంది ఖాతాదారుల నుండి కనీస నిల్వ వెయ్యి రూపాయలు తీసుకొని, డెబిట్ కార్డు ఇచ్చి ఏటీఎం వార్షిక చార్జీల పేరుతో అడ్డగోలు దోపిడీ చేస్తూ ఖాతాదారులను పట్టించుకోకపోవడం సరి కాదని, వెంటనే ఏటీఎం పునరుద్ధరించి, బ్యాంకులో కనీస సౌకర్యాలు కల్పించాలని లేని యెడల సెంట్రల్ బ్యాంకు జోనల్ కార్యాలయం, ఆర్‌బిఐలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడి జైలు శిక్ష, జరిమాన

నవతెలంగాణ-నరసింహులపేట

నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం గ్రామానికి చెందిన హెచ్చు పవన్ కుమార్ అను వ్యక్తి 2022లో మరిపెడలోని ప్రభుత్వ బాలికల పాఠశాల నుండి బాలికను అపహరించిన నేరానికి మరిపెడ పోలీస్ స్టేషన్‌లో అపహరణ, పోక్స్ కేసు నమోదు చేశారు. కేసులో శుక్రవారం ప్రిన్సిపుల్ డిస్ట్రిక్, సెషన్స్ జడ్జ్ మహబూబాబాద్ కేసు విచారణ అనంతరం నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్ష, 9000 రూపాయల జరిమాన విధించడం జరిగింది.

మున్సిపల్ కమిషనర్‌ని కలిసిన పస్తం సైదులు

నవతెలంగాణ-తొర్రూరు



టిఏజెఎఫ్ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు పస్తం సైదులు శుక్రవారం తొర్రూర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ పి.సరస్వతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ సరస్వతి మాట్లాడుతూ తొర్రూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు పస్తం సాంబ, దిలీప్, మహేందర్, కొండ్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు



మొక్కల పెంపకం మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ పి.సరస్వతి అన్నారు. శుక్రవారం పదో వార్డులో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో హరితహారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అటవీ శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దాని పెరుగుదలకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఇంటి ఆవరణలో, ఖాళీ స్థలాలలో, రోడ్లకు ఇరువైపులా, వ్యవసాయ పొలం గట్లపై పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ రంజిత్, ఫ్లోర్ లీడర్ ఏన్నమనేని శ్రీనివాసరావు, మేనేజర్ కట్ట స్వామి, కౌన్సిలర్లు భూసాని రాము, గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, నాయకులు దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, చకిలెల మణిరాజ్, వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్, బిల్ కలెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

మిషన్ ఇంద్ర ధనస్సు ప్రణాళికతో పూర్తి చేయాలి

వైద్యాధికారి డాక్టర్. బి.హరీష్ రాజ్

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లాలో మిషన్ ఇంద్రధనస్సు ప్రణాళికతో పూర్తి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.హరీష్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.హరీష్‌రాజ్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్కరోజు చేపట్టిన మిషన్ ఇంద్రధనస్సు శిక్షణ కార్యక్రమం జిల్లాలో డాక్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని సూచించడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ మిషన్ ఇంద్రధనస్సు రెండేళ్లలోపు తప్పిపోయిన, వదిలేసిన పిల్లలను, గర్భిణీలను గుర్తించి వారికి వ్యాక్సినేషన్ చేయాలన్నారు. ఇందుకు గాను జిల్లాలో సర్వే పూర్తి చేసి ప్రణాళికలు రూపొందించాలని, 100శాతం వ్యాక్సినేషన్ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ రాజ్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష్, ఐసి డిప్యూటీ డెమో కెవి రాజు, డిపిఎం రుక్మోద్దీన్, మనోహర్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మానవత్వం మరణించింది

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



దేశ రక్షణే ధ్యేయంగా దేశ సరిహద్దుల్లో కాపలా కాస్తున్న సైనికుడి కుటుంబానికి భద్రత కల్పించలేని మోడీ ప్రభుత్వం గద్దె దిగాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర ధ్వజమెత్తారు. నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో అనునిత్యం దేశ భద్రత కోసం పనిచేసే సైనికుని భార్యను తన కళ్లముందే తన భార్యతో పాటుగా మరో ఇద్దరూ మహిళలను లాక్కెళ్లడం, రక్షించేందుకు వెళ్లిన మరొక అమ్మాయి, తండ్రిని చంపేసి ఆయుధాలతో బెదిరిస్తూ, మహిళను నగ్నంగా వీధులలో తిప్పడం ముమ్మాటికీ దుర్మార్గమైన చర్య అన్నారు. మణిపూర్‌లో మానవత్వం మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం యావత్తు ఒక తాటి పై నిలబడి ఇటువంటి అమానుషమైన ఘటనలను ఖండించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. రెండు మాసాలకుపైగా రాష్ట్రంలో హింస చోటు చేసుకుంటున్నా ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోకపోవడం అత్యంత సిగ్గుచేటైన విషయమన్నారు. మణిపూర్‌లో పరిస్థితులకు కేంద్రమే కారణమని, ఇటువంటి ఘటనలపై ప్రధాని మోడీ మౌనంగా వున్నారంటే ఆయన బలహీన నేత అని అర్థమవుతోందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని దుండగుల చేతిలో పెట్టిందన్నారు. ఇలాంటి ఘటనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ఇలాంటి దుస్సహకర చర్యలు జరుగకుండా తక్షణమే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో వైద్య సేవలు అందించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్‌లో రోగులకు సకాలంలో వైద్య సేవలు, భోజన వసతి కల్పించాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదేశించారు. శుక్రవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు ఎలాంటి సేవలు అందుతున్నాయో వివిధ వార్డులు తిరుగుతూ రోగులను అడిగి సేవల గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిత్యం పేద ప్రజల కోసం కృషి చేస్తుందని రాబోయే కాలంలో మరిన్ని వైద్య సేవలు మెడికల్ కళాశాల ద్వారా అందుబాటులోకి రానున్నాయన్నారు. పేదలకు మరింత సేవ చేయడానికి తాను అన్నివేళలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ ఎం.డి.ఫరీద్, బండి వెంకన్న, శివ, కుక్కముడి వెంకన్న, సురేష్ పాల్గొన్నారు.

మహిళ గొంతు కోసి వ్యక్తి దాడి

నవతెలంగాణ-బయ్యారం

మహిళ గొంతు కోసి ఓ వ్యక్తి దాడి చేసిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని ఇర్సులాపురం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఇర్సులాపురం గ్రామంలో పాత కక్షల నేపథ్యంలో రాంబాబు అనే వ్యక్తి, కలమ్మ అనే మహిళ గొంతు కోసి దాడి చేశారు. తీవ్ర గాయాల పాలైన మహిళను మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దాడికి ప్రయత్నించిన రాంబాబును అదుపులో తీసుకొని విచారణ చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ఉపేందర్ తెలిపారు.

మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-నెల్లికుదురు



మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు తొర్రూర్ సిఐ సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. వివరాల ప్రకారం.. మండలంలోని తారా సింగ్ బావి తండాకు జాటోత్ దయాకర్ (20) ఓ మైనర్ బాలికను అత్యాచారం చేయగా ఆయనను అరెస్ట్ చేసి రిమాండ్ పంపించినట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు.

అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఇద్దరు వర్షిత్ వర్షితలకు శ్రీరామగిరి గ్రామానికి చెందిన జయ భారత్ యువజన సంఘం యూత్ అనాథ పిల్లల స్థితిగతులను అర్థం చేసుకొని మానవతా ధృక్పథంతో పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించినట్లు యూత్ సభ్యులు మద్దెల సారయ్య గొల్లపల్లి కుమార్ వినయ్ తెలిపారు. శుక్రవారం యూత్ సభ్యులతో కలిసి ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సందర్భంలో ఉన్న ఈ పిల్లలకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి వారు ఉండటానికి ఒక ఇల్లును వారు చదువుకోవడానికి ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రభుత్వ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వినయ్, సృజన్, స్థానిక వార్డ్ నెంబర్ మాదరి ప్రశాంత్, వేంకటాద్రి, రమేష్‌తో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుక్కలవేటలో జీడబ్ల్యుఎంసీ అధికారులు

నవతెలంగాణ-మట్టెవాడ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలపై వీధి కుక్కల దాడులు నిత్య కత్యం అవుతున్నాయి. గ్రామ సింహాల దాడిలో ప్రతిరోజు ఏదో చోట ప్రజలు గాయపడుతునే ఉన్నారు. ఈ ప్రజల నుండి అత్యధికంగా ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు కుక్కల పట్టివేత కార్యక్రమానికి పూనుకున్నారు. ఇందులో భాగంగా 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ డివిజన్ లోని బందావన కాలనీ ఎన్టీఆర్ నగర కాలనీలలో శుక్రవారం ఉదయం వీధి కుక్కలను ఉచ్చుల్లో బంధించే కార్య క్రమాన్ని ప్రారంభించారు. శానిటేషన్, సిబ్బందితో కలిసి కుక్కలను బంధించే ప్రత్యేక బందంతో వీధివీధినా తిరుగుతూ కుక్కలను ఉచ్చుల్లో బంధించి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వాహనంలో తరలించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి, జవాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరూరిని కలిసిన అదనపు కలెక్టర్ మహేందర్‌జీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్‌గా మహేందర్‌జీ శుక్రవారం బాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన డీఆర్ఓ వాసుచంద్ర

జిల్లా రెవెన్యూ అధికారిగా వాసుచంద్ర శుక్రవారం బాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఎమ్మెల్యే రమేష్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని వరికోలు గ్రామానికి చెందిన తాళ్లపల్లి రాములు శుక్రవారం కులవృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి తీవ్రగాయాల పాలయ్యారు. స్థానికులు గమనించి రెక్క ఆడితే గాని డొక్కా డని నిరుపేద కుటుంబానికి చెందిన రాములును హుటాహుటిన పరకాల ఆసుప త్రికి తరలించారు. రాములును ప్రభుత్వంఆదుకోవాలని తక్షణమే వారి కుటుంబా నికి ఎక్స్‌గ్రేషియా అందజేయాలని కుల పెద్దలు ప్రభుత్వాన్ని కోరారు.

అరూరికి తిరుగు లేదు

నవతెలంగాణ-పర్వతగిరి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజక వర్గంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ కు తిరుగు లేదనీ,అత్యధిక మెజార్టీ తో గెలుపు ఖాయమని మండలం లోని ఏ బి తండా గ్రామ పంచాయతీ బీ ఆర్ ఎస్ నాయకులు అన్నారు.గ్రామం లోని ఉట్టి తండా, హక్యా తండాల నుండి శుక్రవారం 30మంది పార్టీ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే రమేష్‌కు పూర్తి మద్దతు పలకడానికి ఎస్టీ సెల్ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో హనుమకొండ లోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు.

అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

నవతెలంగాణ-నెక్కొండ

నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రమాదాలు పొంచి ఉండే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై షేక్ జానీపాషా సూచించారు. వాగులు,కుంటలు, చెరువుల వద్దకు చేపలు పట్టడానికి వెళ్లకూడదని ఉధృతంగాప్రయాణిస్తున్న వాగులను ప్రయాణికులు దాటకూడదని.విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

సంఘం సభ్యుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండలో విశ్వేశ్వర పరపతి సంఘం లో సభ్యుడైన దుగ్యాల వెంకటేశ్వరరావు గత కొద్ది రోజుల క్రితం మృతి చెందగా సంఘం కమిటీ సభ్యులు కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు దర్శోజు దేవేందర్ చారి, గౌరవాధ్యక్షులు వంగ సాయిలు, ప్రధాన కార్యదర్శి సూర్నేని సుధీర్ రావు,సభ్యులు బోనాల సారంగపాణి, దరావత్ వెంకన్న, గొర్ల సాంబయ్య, పల్లెపాటి ప్రభాకర్, ఓరుగంటి కుమార్,తౌడోజు సాంబయ్య, కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించాలి

నవతెలంగాణ-హన్మకొండ

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యా ప్రమాణాలు మరియు నైపుణ్యాలు పెంపొందింపజేయుటకు నగరంలోనియువత కొంత సమయం కేటాయించాలని ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఏకశిలా పట్టణ సమాఖ్య సమావేశం హనుమకొండ కమ్యూ నిటీ హాల్ లో జరిగినది ఈ సమావేశానికి ప్రేరణ ఫౌండేషన్ తరపున వ్యవస్థాపకులు పెండ్లి ఉపేందర్ రెడ్డి హాజరైనారు ప్రభుత్వ విద్యాశాఖ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పఠననైపుణ్యాలు మాసయోత్సవాల సందర్భంగా కమ్యూనిటీ భాగస్వామ్యం అనే పిలుపును అందుకొని ప్రేరణ ఫౌండేషన్ పట్టణ మహిళా సమాసహాయక బందాలు తరపున రిసోర్స్ పర్సన్స్ ని కూడా తమ నైపుణ్యాల వారి ఉచిత సమయాలలో పట్టణ ప్రభుత్వ పాఠశాల పిల్లలకు క్రీడా మరియు ఆర్ట్ క్రాఫ్ట్ మ్యూజిక్ డాన్స్ మొదలగు అంశాలలో వారి వారి నైపుణ్యాలు అందజేస్తూ ప్రభుత్వ పాఠశాల పిల్లలకి సహాయ పడాలని కోరారు.

ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

నవతెలంగాణ-నడికూడ

ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్ కుమార్ అధ్య క్షతన నిర్వహించిన యూత్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని రాబోయే ఎన్నికల్లో లక్షకు పైగా మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. యువత సోషల్ మీడియాలో ప్రభుత్వ పథకాలను విస్తతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు మండల కో ఆర్డినేటర్ కొడెపాక కరుణాకర్, బిఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ముస్కె రాము, జిల్లా కో-ఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సూరాబు శ్రీకాంత్, ముస్కె లక్ష్మణ్, దాసారపు ప్రేమ్ కుమార్, గుడికందుల శివ, రాసమల్ల మల్లికార్జున్, ల్యాదేళ్ల హరీష్, రామంచ నరేష్, పిల్లల సుమంత్, దోమ పవన్, బియ్యాల ప్రశాంత్‌రావు, మాట్ల రాజేష్, ముక్కెర శ్రీధర్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విరిగిన విద్యుత్ స్థంభాలకు మరమ్మతులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని వడ్లకొండలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కరెంటు స్తంభం విరిగి వైర్లు తెగిపోవడంతో గ్రామంలో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. ఈ నేపథ్యం లో శుక్రవారం స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్ వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి కొత్త స్థంబాల మరమ్మతులు చేపట్టారు. దీంతో గ్రామస్తులు సర్పంచ్ కు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు జేఎల్ఎం రవి, మోహన్, విజయ్ గ్రామస్తులు వెంకట్ రాజు, రమేష్, అనిల్, సురేష్, నాగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

బర్ల శ్రావణ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే ఆరూరి

నవతెలంగాణ-ఐనవోలు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయఅవార్డుకు ఎంపికైనందున ఐనవోలు మండలం కొండపర్తి గ్రామానికి చెందిన బర్ల శ్రావణ్‌ని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, వైస్ ఎంపిపి తంపుల మోహన్, దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసు బాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కట్కూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన వనం సుభాష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. సుభాష్‌తో పాటు 1995-96 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆయన చిత్రపటానికి పుష్పాంజలీ ఘటించి నివా ళులర్పించి రూ.11వేల నగదు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో దామెరకొండ కొమురయ్య, చింతల రవిపాల్, ఎండి రాజ మహమ్మద్, రాజశేఖర్, మధుకర్ రెడ్డి, రామకష్ణ, జహంగీర్, రమేష్, ప్రభాకర్, రాజు, రమేష్, కిరణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

నవతెలంగాణ-వేలేరు



పరిసరాలపరిశుభ్రత ఆరోగ్యానికి హేతువు అని పీహెచ్‌సీ వైద్యాధికారి కే. ఆనంద్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో శుక్రవారం జరిగిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను కలిగి ఉండాలన్నారు. పరిశుభ్రమైన నీరు, వేడి పదార్థాలను భుజించాలన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి సాయిని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిల్వ ఉంచే ఆహార పదార్థాలు, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహించి పిల్లలకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కే రమాదేవి, కనకమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ రౌతు అజయ్‌కుమార్, కేఎస్వీరాజగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితులకు పోలీస్‌స్టేషన్ స్థాయిలోనే న్యాయం జరగాలి

వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-వరంగల్

పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు స్టేషన్ స్థాయి లోనే న్యాయం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమీషనరేట్ అర్థ సంవత్సర నేర సమీక్షా సమావేశాన్ని శుక్రవారం కేయుసి సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా మాట్లాడుతూ పోలీస్ అధికా రులు తీసుకునే ప్రతిచర్య బాధితులకు న్యాయం కలిగించే విధంగా ఉండాలని, పారదర్శకంగా పనిచేస్తూ, బాధ్యతతో విధులు నిర్వర్తించాలి. ప్రతికేసులో అధికారుల పనితీరును సమీక్షచేస్తాను. తప్పుచేస్తే చర్యలు తప్పవని, భూ తగాదా కేసులో ఎస్ఓపి అనుసరించాలి, హద్దులు దాటి ప్రవర్తించవద్దని, తప్పుడు కేసులు నమోదు చేయవద్దని పోలీస్ కమిషనర్ అధికారులకుసూచించారు. శాంతి భద్రతలకు సంబంధించి వరంగల్ పోలీస్‌కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల సానుభూతితో వ్యవహరించవద్దని, నేరాల నియంత్రణ కోసం విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీయిజంతో పాటు చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తుల దినచర్యలను గమనించాలని, డిసిపి స్థాయి అధికారుల నుండి ఎస్.ఐ స్థాయి పోలీస్ ఆధ్వర్యంలో ఆకస్మిక వాహన తనిఖీలతో పాటు కార్డన్ సర్చ్ లను నిర్వహించాలని, ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాడ్జిలు, వసతి గహాలు (హస్టల్స్) నిర్వహణపై స్థానిక పోలీసుల పర్యవేక్షణ ఉంచాలని,పోలీస్ స్టేషన్లో చేసే ప్రతి ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం గత ఆరు మాసాల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ జరిగిన నేరాలు, వాటి గణాంకాలు, నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులతో పాటు నేరస్తుల అరెస్టు, దర్యాప్తు తీరుతెన్నులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు మురళీధర్, కరుణాకర్, సీతారాం, బారీ, పుష్పా, ట్రైనీ ఐపిఎస్ అంకిత్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

డీఆర్‌డీఓ పీడీ ఆకవరం శ్రీనివాస్‌కుమార్



నవతెలంగాణ-కమలాపూర్

రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గు చూపాలని డిఆర్డీఓ పీడీ శ్రీనివాస్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పథకం, హరితహారం, నర్సరీ మరియు పండ్లతోటల పెంపకం గురించి ఎంపీడీవో పల్లవి అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గు చూపాలన్నారు. మండలానికి పండ్లతోటలు 200 ఎ కరాలలో సాగు చేసుకునే విధంగా అధికారులు చర్య లు చేపట్టాలని అన్నారు.

జామ, నిమ్మబత్తాయి, ఆయిల్ పామ్, డ్రాగన్ ఫ్రూట్ మొదలగు పండ్ల తోటలు పెంపకం చేపట్టాలని అన్నారు. 5ఎకరాలలోపు రైతులు గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఇంకుడు గుంతలు వారంరోజులలో సెంట్రల్ టీం సందర్శించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోక్ పిట్స్, డ్రైనేజ్ వర్టికల్ సోక్ పిట్స్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. లబ్దిదా రుల ఎంపిక వెంటనే గ్రామ పంచాయతీలో జరగాలని తెలిపినారు. అనం తరం మండలంలో ఉపాధిహామి పథకం ఎక్కువ పని దినాలు పని కల్పించిన పంచాయతీ కార్యదర్శులకు, క్షేత్ర సహాయకులకు, సాంకేతిక సహాయకులకు కంప్యూటర్ ఆపరేటర్ లకు శాలువాలతో సత్కరించి మెడల్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, సింగిల్ విండో చైర్మెన్ సంపత్ రావు, ఎంపీఓ, ఏపీఓ రమేష్, సాంకేతిక సహాయకులు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశం తలదించుకునేలా మణిపూర్ ఘటన



నవతెలంగాణ-హనుమకొండ

మణిపూర్ ఘటన దేశం తల దించుకునేలా చేసిందని దేశంలో ఆటవిక రాజ్యం కొనసాగుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసుల గిరిజన దినోత్సవ సందర్భంగా హనుమకొండ సిపిఐ కార్యాలయంలో మాలోతు శంకర్‌నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడారు. మణిపూర్ ఘటన ఆదివాసి గిరిజన మహిళలను అపహరించి.. మై తేయు గిరిజనేతరులు. సామూహికంగా నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేయడం. దేశం సభ్య సమాజం తల దించుకునేలా ఘటన జరిగిందని నేరం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గత మే నెల 4న జరిగినట్టు వార్తల్లో సోషల్ మీడియాలో వైరల్ అయిన సందర్భంగా ఘటన జరిగి చాలా రోజులు గడుస్తున్నా అక్కడున్న పోలీసు వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజలపై జరిగిన దాడి వలన దాదాపు150 మంది వివిధ సంఘటనలో చనిపోయిన కూడా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ కూడా ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా నోరు మెదపకపోవడం విచారకరమైన విషయం అని అన్నారు మణిపూర్ ఘటన మీద.. కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని కుకియా నాగ తెగలు దిక్కుతో చని స్థితిలో దినదిన గండంగా కాలం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హింస, అల్లర్లకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన..కఠిన చర్యలు తీసుకోవా లని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్న దాదాపు 14 లక్షల మంది తమ పేరు నమోదు చేసుకొని పట్టాల కోసం ఆదివాసి గిరిజనులు. ఎదురుచూస్తున్నారని కానీ కేవలం నాలుగు లక్షల మందికి పోడు భూముల పట్టాలు ఇస్తానని చెప్పడం శోచనీయమని పోడు భూములలో సాగు చేసుకున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు.

గిరిజనులకు విద్యా, వైద్యం, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రెండు పూటల భోజనం అందలేని స్థితి నేటికీ కొనసాగుతుందని అన్నారు. అనారోగ్యం కలిగితే వైద్యం అందక.. అనేకమంది గిరిజనులు చనిపోతున్నారని రాష్ట్ర విభజన హామీలలో ఒకటైన ములుగులో గిరిజన యూనివర్సిటీకి కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసి గిరిజన విద్యార్థులకు చేయూతనివ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రి బిక్షపతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మునగాల బిక్షపతి, లావుడియా రమాదేవి, కేతావత్ రాములు భూక్య స్వరూప, లకావత్ లక్ష్మి, దేవరాజుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

దళారుల జేబులు నింపేందుకే ప్రభుత్వ పథకాలు

కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య



నవతెలంగాణ-వర్ధన్నపేట

నిన్న దళితబంధు, నేడు బీసీబంధు పేరా ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభిస్తున్న ఏ పతకమైన ముందుగా దళారులజేబులు నింపేందు కే ఉపయోగ పడుతుందని కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాసులు చెల్లించి వారికే సంక్షేమం అందుతుంది అన్నారు. దళితబంధు లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకున్నయ్యో ఇప్పుడు బీసీబంధులో అదే తంతు మొదలైంది అని విమర్శించారు. ప్రభుత్వం నిర్దేశించినట్టు ముందుగా దరఖాస్తుచేసుకున్న వారికి ముందుగా ప్రాధాన్యం అనే విషయాన్ని విస్మ రి స్తున్నా రని అన్నారు. ఈ నెల 15న లబ్దిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమము ప్రారంభిచాల్సినప్పటికి ఎందుకు ప్రకటించిన తేదీలలో లబ్దిదారులకు చెక్కు ల పంపిణీ చేయలేదు చెప్పాలని అన్నారు. ప్రజాప్రతినిధులు వసూళ్లకు పాల్పడుతున్నట్టుగా, ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న వారు చర్చించు కుంటున్నరన్నారు.

దళిత బంధు విషయములో రూ.10 లక్షల లబ్దిదారుల నుండి రూ.3 లక్షల చొప్పున అంటే 30 శాతం కమిషన్లు తీసుకున్నారు అని సీఎం కెసిఆర్ స్వయంగా ఒక సభలో తెలిపినట్లు ఆయన విమర్శించారు. ఇప్పుడు బీసి బందులో రూ.1లక్ష రూపాయలు అయితే ఈ లక్ష రూపాయల దాంట్లో కూడా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు రూ.20 నుండి రూ.30 వేల వరకువసూలు చేస్తున్నారు అని విస్తతంగా ప్రచారం జరుగుతుందనారు. ఇది కూడా 30శాతం కమీ షన్ వసూలు చేస్తున్నారని విమర్శించారు.

మైనార్టీబంధు త్వరలోనే అని బడ్జెట్లో రూ.2,200 కోట్లు ప్రవేశపెట్టమని మంత్రి హరీష్ రావు చెపుతున్నారన్నారు. ప్రభుత్వ అందించే దళిత బందు, బీసి బంధు,మైనార్టీబంధు పథకాలను ఎమ్మెల్యే, మంత్రుల ప్రమేయం లేకుండా నేరుగా గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి కలెక్టర్‌లు, చీఫ్ సెక్రటరీ ల అనుమతితో పథకాలను అమలు చేస్తే అసలైన లబ్దిదారులకు, పేదలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్నాక ఎమ్మెల్యే, మంత్రుల సిఫారసులు ఎందుకు అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు ,మంత్రుల ప్రమేయం వలన పక్క గులాబీ శ్రేణులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఏ పని కావలన్నా 30 శాతం ఇస్తేనే పనిఅవుతుంది.ఏదైనా చేస్తుంది ఈ ప్రభుత్వం. ఇది అంతా ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయం. ఈ కార్యక్రమములో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండ్రపల్లి రైల్వే ట్రాక్ సమీపాన వరదనీరు

అతి భారీవర్షం వస్తే ట్రాక్ ముప్పు తప్పదు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి చెరువుకు వరద నీరు పోటెత్తడంతో రైల్వే ట్రాక్కు బ్రిడ్జి ఆనుకొని వరద నీరు ప్రవహిస్తుంది. నెక్కొండ పరిసరా మా ప్రాంతాల నుండి వరద నీరుగుండ్రపల్లి చెరువుకు రైల్వే ట్రాక్ కింది నుండి తీవ్రస్థాయిలో చేరుతుంది. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో ట్రాక్ ఆనుకొని ఒక్క ఫీటు దూరంతోనే వరద నీరు రైల్వే లైన్ కింది నుండి వెళుతుంది. ఈ క్రమంలో మరో రెండు రోజులు వర్షంభావం సూచన ఉండడతో మరింత వరద నీరు పైనుండి వచ్చే పరిస్థితులు వుండడంతో రైల్వే లైనుకు ప్రమాదం పొంచి ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు. రైల్వే మూడో లైన్ నిర్మాణ పనుల్లో భాగంగా నీళ్ల బ్రిడ్జి కింద నుండి వెళ్లేందుకు రెండుపైపులు ఏర్పాటు చేసి కంకర , మోరం పోసి వాహనాలు వెళ్లేందుకు ఏర్పాటు చేసుకోగా వర్షం నీరు రావడంతో ఆ వరద నీరు మోరీల నుండి వెళ్లలేక పై నుండి వెళుతున్న క్రమంలో ట్రాకు సమీపంలో ఉండే వెళ్తున్నాయి. ఈ క్రమంలో నీరు ఆగుతూ వెళ్లడంతో లోతట్టుగా ఉన్న రైతుల పంట చేల్లు నీటమునిగాయి. పంటచేలు నీట మునగడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. నీరు రాకుండా కంకర పోసి వదిలేయడంతో రైల్వేలైన్ కు ప్రమాదం పొంచి ఉందని స్థానిక రైతులు అంటున్నారు. వర్షం అధికంగా కురిసి ఒక్కసారిగా వరద ఉధతి అధికమైతే రైల్వేలైన్‌కు ప్రమాదం పొంచి ఉందని అధికారులు స్పందించి వరద నీరు వెళ్ళడానికి చర్యలు చేపట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు.



ప్రభుత్వానికి కృతజ్ఞతలు : టీఎన్జీఓస్



నవతెలంగాణ-సుబేదారి

కారుణ్య నియామకాల మార్గం సుగమం చేసిన ప్రభుత్వానికి టీఎన్జీఓస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టరేట్లోని టీఎన్జోస్ భవన్లో యూనియన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ చొరవతో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యుల కారుణ్య నియామకాల సమస్య తీరిపోయిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1266 దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంతో వారికి పోస్టింగ్ ఇచ్చేందుకు ప్రస్తుతం ఉన్న ఆఫీస్ సబార్డినెట్ పోస్టులను సూపర్ న్యూమరరీ కింద జూనియర్ అసిస్టెంట్ పోస్టులుగా అప్ గ్రేడ్ చేసి జిల్లాల వారీగా భర్తీ చేసే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కరించిన ముఖ్యమంత్రి కేసీఆర్,మునిసిపల్ శాఖ మంత్రి వర్యులు కేటీఆర్, ఆర్థిక శాఖ మాత్యులు హరీష్ రావు కు,టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్‌కు, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌కు హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన కతజ్ఞతలు తెలిపారు. సమావేశానంతరం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ని కలిసి వీలైనంత త్వరలో కారుణ్య నియామకాలు భర్తీ పూర్తి చేయవలసిందిగా కోరుతూ వినతిపత్రం సమర్పించి ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన హౌసింగ్ సొసైటీ స్థలం విషయం గురించి వివరించారు. దీంతో స్థలం విషయం తప్పక పరిశీలిస్తానని అన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించి అదనపు కలెక్టర్ మహేందర్‌జీని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బేరి సోమయ్య అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్ ,కేంద్ర సంఘ నాయకులు శనిగరపు శ్యామ్ సుందర్,భూక్యా రాము నాయక్,లక్ష్మి ప్రసాద్,సలీం,రాజేష్ ఖన్నా, రామ్ ప్రసాద్, గౌతమ్, అశోక్, అనూప్, ప్రణయ్, పథ్వి, సరస్వతి, యమున, రాజమణి, మిస్బా, రమేష్, సుధాకర్, పైడి రాజు, నరేష్, అశోక్, వెంకన్న పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం కేయూ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుగు అబ్బయ్య కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే మచిలీబజార్‌కు చెందిన పెరుమాండ్ల జయప్రకాష్ (52) అనే వ్యక్తి గురువారం రాత్రి కేయూ పోలీసు స్టేషన్ పరిధి భీమారం బస్టాండులో రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనం అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వేగంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో జయప్రకాష్ రెండు కాల్లు పూర్తిగా విరిగి తలకు బలమైన గాయాలు అయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని 108 అంబులెన్స్‌లో చికిత్సనిమిత్తం ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ముసుగు అబ్బయ్య తెలిపారు.

పారిశుధ్య పనులతో దోమల నివారణ

నవతెలంగాణ-మట్టెవాడ

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం వల్ల దోమలను నివారించుకొని వ్యాధులకు దూరంగా ఉండగలమని 33 వ డివిజన్ కార్పొరేటర్ ముష్క మల్ల అరుణ సుధాకర్ అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్సార్ తోట పెద్ద మోరి ప్రాంతంలో పారిశుద్ధ కార్మికులతో బ్లీచింగ్, దోమల నివారానా మందును దగ్గరుండి పిచికారి చేయించడంతోపాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురుస్తున్న సందర్భంగా డివిజన్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా దోమలు కొట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు మీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉన్న చోట కిరోసిన్‌గాని ఆయిల్ కానీ నీటి లో వేస్తే దోమల లార్వాలు చనిపోతాయని ప్రజలకు సూచించారు. కలుషిత నీరు తాగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ అధికారులు మలేరియా నిరోధక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళిత,గిరిజన భూములను,ప్రభుత్వ భూములను రక్షించాలి

నవతెలంగాణ-సుబేదారి



జిల్లాలోని దళిత, గిరిజన పేదల భూములను ,ప్రభుత్వ భూములను రియల్ మాఫియా నుంచి పరిరక్షించాల ని, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి న మహేందర్‌జీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్, జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వచెరువు శిఖం భూములు,దేవాదాయ, ఇనాం భూములను భూ కబ్జాదారులు మాయం చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కొట్ల రూపాయలకు పడగలేత్తుతూ ప్రభుత్వ స్థిరాస్థులను కొల్లగోడుతున్నారన్నారు. ప్రభుత్వ భూములకు,చెరువు శిఖం భూములకు హద్దులు నిర్ణయించాలన్నారు. ధరణి పోర్టల్ ద్వారా ఇబ్బందులు పడుతున్న ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు. 58,59 జీవో కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదకుటుంబానికిఇంటిస్థలాలు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, సురేష్ రాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షులకు సన్మానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు పసుల రవి కుమార్ మహిళా విభాగం అధ్యక్షులు సరిగోమ్ముల స్నేహలత ప్రొఫెసర్ గాదె సమ్మయ్య తన ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ అంబేద్కర్ పూలే ఆశయా సాధన కొరకై చిత్తశుద్ధితో పనిచేయాలని అదే విధంగా అంబేద్కర్ ఆశయా సాధన కోసం పని చేయాలని సమత,మమత, ప్రజ్ఞ,స్వేచ్ఛ, సమానత్వం కొరకు విద్యార్థులందరూ పాటుపడాలని అంబేద్కర్ ఆలోచన విధానమును పెంపొందించుకోవాలని విద్యార్థి జీవితాన్ని మార్చేది అంబేద్కర్ చెప్పిన విద్యా విధానం బుద్ధుని ఆలోచన విధానమును విద్యార్థులు అలవర్చుకోవాలి అప్పుడే వారు ఏకాగ్రతతో చదవగలరని దాని ద్వారా యూనివర్సిటీ కి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తారని అంబేద్కర్ చెప్పినట్టు పే బ్యాక్ టు ది సొసైటీ కొరకు అందరు పాటుపాడాలని కోరారు.

మొదటిసారిగా తన ఛాంబర్‌కు విచ్చేసిన రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులను ప్రొఫెసర్ గాదెసమ్మయ్య తన చాంబర్లో డా.బి.ఆర్ అంబెద్కర్ మెమెంటో అందించి,శాలువ కప్పి ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో వినయ్, అరవింద్, లికిత్ వినాయక్, వంశీ సిద్దార్థ్, చంటి విరేశ్ సందీప్, రాజు శ్యామ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ దుండగులను కఠినంగా శిక్షించాలి







నవతెలంగాణ-హన్మకొండ

మణిపూర్ లో గత కొన్ని నెలలుగా జరుగుతున్న హింసాత్మక సంఘటనలను అరికట్టడంలో బిజెపి నేతత్వంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి ఆకత్యాలకు పాల్పడడం సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకోవలసిన పరిస్థితిఏర్పడిందని, ప్రపం చంలో మన దేశ ప్రతిష్టను దిగజార్చిందనిఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి చెప్పిన భేటీపడావో బేటిబచావో అంటే ఇదేనా అని ప్రశ్నించారు. అనేక రోజులుగా మతోన్మాదులు అల్లర్లు సృష్టిస్తూ ఆస్తుల లూటీలు, గహ దహనాలు , మానభంగాలు, హత్యలు చేస్తూ అత్యంత పాశవికంగా వ్యవహరిస్తుంటే ప్రధానమంత్రి నోరు విప్పకుండా, పట్టించుకోకుండా ,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విదేశీ పర్యటనలు చేస్తూ కాలయాపన చేసినందుననే మణిపూర్ మండిపోతున్నదన్నారు. మణిపూర్ లో పాలన అస్తవ్యస్తమైనందున రాష్ట్ర ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలని, హింసాత్మకచర్యలకు పాల్పడినమానవమృ గాలను అత్యంత కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇలాం టి సంఘటనలు ఎక్కడ జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

దోషులను కఠినంగా శిక్షించాలి : ఐసీఈయూ

మణిపూర్ రాష్ట్రంలో ఒక ప్రాంతంలో ఇద్దరు మహిళలను వివస్త్రులను చేసి, ఊరేగించి, ఆ పిదప మానభంగం చేసినట్లుగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన, కఠోర కర్కశమైన ఘటనలో పాల్గొన్న దోషులను కఠినంగా శిక్షించాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మరియు మహిళా విభాగం, వరంగల్ డివిజన్ అధ్యక్షురాలు కళ్యాణి డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ ఎల్ఐసి కార్యాలయంలో వారు మాట్లాడుతూ భారతమాతను నేను బందీనై పడిఉన్నాను.. శరీరమంతా కారాగారం సంకెళ్ళే నా కలం కారం... అంటూ ఓ నాలుగు దశాబ్దాల క్రితం నేటి భారతంఅనే సినిమా ద్వారా ఆడవాళ్లకు జరిగే అన్యాయాలను వెలిగెత్తిన దర్శకుల భయాందోళన నేటికీ దేశమంతా నిజం అవుతూనే ఉన్నదని అన్నారు. మణిపూర్ లోని జాతుల కలహాలు ఇద్దరు యువతులను వివస్త్రులను చేసే స్థాయికి దిగజారుతుంటే విశ్వ గురువులమని ప్రగల్భాలు పలికే పెద్దలు ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. మణిపూర్ హింసలను నిర్లక్ష్యం చేయడం వలన సమస్య మరింత జటిలమై మానవజాతి ఉనికికే ప్రమాదం వచ్చేలా ఉన్నదని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తగురీతిలో స్పందించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాధవి మహిళ కన్వీనర్ , ఎం ప్రభాకర్ ప్రదాన కార్యదర్శి ఇన్సూరెన్సు కార్పొరేషన్ యూనియన్ వరంగల్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

హనుమకొండచౌరస్తా : మణిపూర్ ఘటనలో బాధ్యులైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీవిభాగం చైర్మన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. దేశంలో వున్నా ఎస్సి ఎస్టీ వివిధ పేద వర్గాలపై ఉన్మాదానికి తొమ్మిది సంవత్సరాలనుండి ఎలాంటి శిక్షలు వేయకపోవడం వలన మీ రాక్షస కేద్రం పాలన ఏంటో అర్థం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జన్ను నరేందర్, సురేష్, రమేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

నర్సంపేట : మణిపూర్ లో ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ మణి పూర్ బీజేపీ ప్రభుత్వాన్ని భర్త రఫ్ చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం ఐద్వా, సీఐటీయు, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు కందికొండ రాజు, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు వజ్జంతి విజయ, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కలకోటీ అనిల్ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైస గణేష్ లు మాట్లాడుతూ గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై లైంగిక దాడికి పాల్పడి ఇద్దరిని దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, తాళ్ల పెల్లి ప్రవళిక, సిఐటియు నాయకులు నరసింహారావు, లావణ్య, రజిని, రజిత, సునీత రవళిలు పాల్గొన్నారు.

ఈ దుర్మార్గానికి ప్రధానిగా బాధ్యత : ప్రజాపంథ

చెన్నారావుపేట : మణిపూర్ దుర్మార్గానికి ప్రధానమంత్రి మోడీ పూర్తి బాధ్యత అని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంద డివిజన్ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు విమర్శించారు. అక్కడ కుకి గిరిజన మహిళపై సామూహిక లైంగిక దాడి జరిపి వారిని నగ్నంగా ఊరేగించి హత్య చేయడాని ఖండిస్తూ మండల కేంద్రంలోని శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కిరాతక అనాగరికత చర్యకు బిజెపి ప్రధానమంత్రి మోడీ, హెూం మంత్రి అమిత్ షాలే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అక్కడ మెజార్టీగా ఉన్న మొయితి వారిని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడానికె బిజెపి పథకం ప్రకారమే 100 రోజులుగా ఈ అల్లర్లకు పూనుకుందని విమర్శించారు. కిరాత కాల ను చేస్తున్నదని ఇది బిజెపి పాపిస్తూ ఏ జెండాలో భాగమేనని తెలిపారు. మణిపూర్లో శాంతి నేలపోల్పాలని నాగాలకు, కుకి గిరిజనులకు భద్రత కల్పించాలని పేర్కొన్నారు. అల్లర్లకు బాధ్యులైన వారిపై కఠి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ముఖ్య మంత్రి బేరేన్ సింగ్ రాజీనామా చేయాలని,ఈ ఘటన కు సంబంధించిన హోంశాఖ మంత్రి అమితుషా పై విచారణ చేపట్టాలని తెలిపారు. అల్లర్ల బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు డివిజన్ నాయకులు జవహర్లాల్, పివైఎల్ డివిజన్ నాయకులు మనోహరచారి, రాజేంద్రచారి, కిరణ్ కృష్ణ, సంపత్ పాల్గొన్నారు.

మట్టెవాడ : ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా మణిపూర్ లో ఇద్దరు ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని శుక్రవారం సాకరాశికుంట జంక్షన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ గత రెండు మాసాలుగా మణిపూర్లో జరుగుతున్నటువంటి హింసకాండపై అక్కడ అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగిస్తుంటే అక్కడ ఆపడానికిపోయిన వారిని కూడా హత్య చేశారనీ ఇదంత జరుగుతున్న మణిపూర్ రాష్ట్రం ముఖ్యమంత్రి చూస్తూ ఉండడం సిగ్గుచేటు అని అన్నారు. ఇలాంటి ఘటనలకు కారకులైనటువంటి దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని దుండగుల చేతులో పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శ్రీహరి, గౌస్, సమీర్ ,సురేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని వర్షాలకు కూలిన ఇండ్లు

నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలి

కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్



నవతెలంగాణ-వర్ధన్నపేట

గత మూడు రోజులుగా నిరంతరం కురుస్తున్న భారీ వర్షాలకు నిరుపేదల కుటుంబాలకు చెందిన గృహాలు కూలిపోవడంతో బాధితులు రోడ్డున ఎడ్డారని ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్ కోరారు. వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో గత మూడు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షానికి నిరు పేదలైనటువంటి కుటుంబాల ఇండ్లు కూలిపోవడం జరిగింది. ఆ కుటుంబాలను నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వాసితులను మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్, నాయకులు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఇల్లు కూలిపోయిన బాధితులు బోడపట్ల పండు రాజాలు , రజిత , సుదనబోయిన బాబు తమ గోడును వెళ్ళబోసుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా తాముకు ఇల్లు మంజూరు చేస్తామని మాయ మాటలు చె ప్పి మోసం చేశాయని ఇప్పటివరకు ప్రజాప్రతినిధులు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎమ్మెల్యే కనీసం పరామర్శించడానికి కూడా రాలే దని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాకు నష్టపరిహారం చెల్లించాలని ప్రాధేయపడ్డారు. వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లినల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బిర్రు బాబు మండల సీనియర్ నాయకులు పోలసాని దేవేందర్ రావు, గోలి రాజేష్, బిర్రు చంద్రయ్య, వెంకన్న రాజు, తదితరులు పాల్గొన్నారు.

చెవిలో పూలతో గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన





నవతెలంగాణ-నడికూడ

మండలంలో కేంద్రంలో జిపి కార్మికుల సమ్మె 16వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా శుక్రవారం జిపి కార్మికులు చెవిలో పూలు పెట్టుకొని వారి యొక్క నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి జాక్ తో చర్చలు జిపి కార్మికుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షులు పర్శ భాస్కర్, ఉపాధ్యక్షులు భోగం రమేష్, కార్యదర్శి మామీళ్ళ రమేష్, సహ కారదర్శి శంకర్, కోశాధికారి నాగరాజు, వినయ్ కుమార్ అన్ని గ్రామాల కారోబార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నెక్కొండ : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నెక్కొండ అంబేద్కర్ సెంటర్వద్ద నిరవధిక సమ్మె 16వ రోజుకు చేరింది. మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ మాట్లాడుతూ 16 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఇంతవరకు మా సమస్యలను పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి అధికారులను పంపుతూ స్పెషల్ డ్రైవ్ పేరుతో గ్రామాలలో నాలుగు రోజులుగా కొత్తగా కార్మికులను పెట్టి పనులు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినదనీ. దాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ పాషా గజ్జల శివరాజు, గుగులోతు రవి కిషోర్ రాజు రవి సతీష్ రథకష్ణ మధరు హైమాయాగలక్ష్మి స్వరూప ఉపేంద్ర లక్ష్మి సుజాత రాధిక కళ సబిత లచ్చుమ్మ సూరమ్మ రామ నరసమ్మలు పాల్గొన్నారు.

ఖానాపురం : పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెను విడనాడి వెంటనే పనులలో చేరాలని మండల అభివృద్ధి అధికారిని సుమనవాణి అన్నారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కార్మికుల సమ్మెను వీడి పనులలో చేరాలని తెలిపారు. స్పందించిన కార్మికుల సంఘం అధ్యక్షులు కాసు యాకయ్య రాష్ట్ర జేఏసీ సూచన మేరకు ప్రభుత్వం కార్మికుల విషయమై ప్రత్యేక జీఓ ఇచ్చేవరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. బిక్షపతి, వెంకటమ్మ, సూరరాజు, ఉస్మా న్ పాషా, నరసింహ, యాకూబి, విజయ్, రవిపాల్గొన్నారు.

ఎల్కతుర్తి: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. చేస్తున్న నిరాహార దీక్ష నేటికి 16 రోజు శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. దానికి ముఖ్యఅతిథిగా హాజరైన జీపీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడేల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ మా డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మెలో కొనసాగుతామని ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుడితాడి రవీందర్రావు, మండల కార్యదర్శి నిమ్మల వెంకటేశ్వర్లు, స్వామిరెడ్డి, సునీల్, కట్కూరి శ్రీనివాస్, గౌరై రమేష్, శ్రీని వాస్, కుమారస్వామి, మొగిలి, సుమన్, కోమల, స్వర్ణ, సులోచన, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : జీపీ ఉద్యోగ, కార్మికుల డిమాండ్ ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని యూనిట్ జేఏసీ మండలాధ్యక్షులు ఆనంద్ కోరారు. గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని యూనిట్ జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న సమ్మె గురువారం నాటికి 16వ రోజు చేరుకొంది. ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మె శిబిరంలో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెలో మండల జేఏసీ ప్రధాన కార్యదర్శి ఎస్. రాజేశ్వర్, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, ఎండీ. యాకూబ్ పాషా, చిన్ని, మహేందర్, రమేష్, కష్ణ,, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : గ్రామపంచాయతీ కార్మికులు భారీవర్షంలో సమ్మె చేస్తుంటే ఏమీ తెలియనట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఎంసిపిఐ మండల నాయకులు జన్ను రమేష్ విమర్శించారు. మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం ముందు కొనసాగుతు న్న సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించారు.ఈ సమ్మె ప్రజాపోరాటంగా మారకముందే ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బదాసి అశోక్, కంచ దూడయ్య, గర్నెపెల్లి రాజు, కార్యదర్శి కుసుమ సురేష్, అశోక్, రవి, తిరుపతి, కళ్యాణ్, శ్రీను, దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలతో లోతట్టు వాడల్లోని డ్రైనేజీలు మట్టితో నిండిపో యాయి. జనవాసాల్లోకి నీరు వచ్చి చేరుతుండటంతో పారిశుధ్య సహాయక చర్యల్లో భాగంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వినయ్‌కుమార్‌తో కలిసి శుక్రవారం సమస్యాత్మక వాడలను సర్పంచ్ శ్రీపతి బాపు పరిశీలించారు. పారిశుధ్య కార్మికులు విధుల్లో లేకపోవడంతో కాంట్రాక్ట్ లేబర్‌తో డ్రైనేజీల్లోని పూడిక మట్టిని తొలగించనున్నామని అన్నారు. గ్రామంలోని పరిసరాలు పరిశుభ్రంగా, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ లక్ష్యం అన్నారు. వర్షాకాలం అనేక వ్యాధులు వ్యాప్తి చెందే కాలమని, కాచి చల్లార్చి వడపోసిన నీరు మాత్రమే తాగాలని అన్నారు. వేడిగా ఉన్న ఆహార పదార్థాలు మాత్రమే తినాలని సూచించారు.

అభ్యంతరాలు ఉంటే సంప్రదించాలి

వంద పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ జీడి తిరుపతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని జిల్లా ఆసుపత్రిలో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలలో అభ్యంతరాలు ఉంటే సంప్రదించాలని వంద పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ జీడి తిరుపతి శుక్రవారం తెలిపారు 31.12.22, 16.02.2023 తేదీల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రాతిపదికన స్పెషలిస్ట్ డాక్టర్లు, పారా మెడికల్ స్టాఫ్ నియామకం కోసం ఇచ్చిన పత్రికా ప్రకటన ఆధారంగా వచ్చిన అప్లికేషన్లు, ప్రొవిషనల్ మెరిట్ లిస్ట్ ఆఫీస్ నోటీసు బోర్డులో 20.07.2023 తేదీ నుండి ప్రదర్శించామన్నారు. ఏమైనా అభ్యంతరాలుంటే 24.07.2023, సాయంత్రం 5గంటల లోపు జయశంకర్ భూపాలపల్లి జిల్లా వంద పడకల ఆసుపత్రిలో సంప్రదించాలని సూచించారు.

వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



తీవ్ర తుఫాన్ వల్ల జిల్లాలో ఇల్లు కూలి, పంటలు జాలువారి నష్టపోయి నిరాశ్రయులైన రైతులను ప్రజలను ఆర్థికంగా నష్టపోయిన వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగు రోజులుగా తీవ్ర తుఫాను వల్ల లోతట్టు ప్రాంతాలు పాత ఇల్లు కూలి వేసిన పంటలు జాలువారిపోయాయన్నారు. దీంతో జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి ఆదుకోవాలని అన్నారు. ఈ తుపాను తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలైన పలిమల, మహా ముత్తారం గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను, రైతులను అప్రమత్తం చేయాలని కోరారు. జిల్లాలో ఆకాల వర్షాల వల్ల వేసిన పత్తి గింజలు మొలకెత్తి పంట నష్టం జరిగిందని అన్నారు. వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని అన్నారు. గతంలో అకాల వర్షాలల్ల పంట నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు కొంతమందికి నష్టపరిహారం అందలేదని, నష్టపరిహారాన్ని ఇప్పించాలని డిమాండ్ చేశారు. తుఫాను వల్ల ఆర్థిక, ప్రాణనష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండి అన్ని చర్యలు చేపట్టాలని కోరారు.

చిరు జల్లులతో...చిగురించిన ఆశలు

నవతెలంగాణ-మల్హర్ రావు

మండల వ్యాప్తంగా నాలుగు రోజులుగా చిరు జల్లులతో కూడిన ముసురు ముసురుకోవడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. ఖరీఫ్ సీజన్ ఆరంభమై నెలనర రోజులు గడుస్తున్నప్పటికి వర్షాలు కోసం రైతులు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న నేపథ్యంలో కురుస్తున్న వర్షాలతో రైతుల్లో ఆశలు రేకెత్తించాయి.రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై నార్లు పోసుకొని నాట్లు వేసేందుకు సమయత్తమైయ్యారు. సీజన్ అనుకూలమైన జూన్‌లో వర్షాలు కురువకపోవడంతో రైతులు ఆందోళనకు గురైయ్యారు. ఇటీవల వానలు పడుతుండడంతో కుంటలు,చెరువులు,వాగులు,పొలాల్లో జలమయమయ్యాయి. ముందు కురిసిన తేలికపాటి వర్షాలకు రైతులు పత్తి విత్తనాలు విత్తి నార్లు పోశారు. వర్షాభావంతో కొన్ని గ్రామాల్లో పత్తి విత్తనాలు మాడిపోయాయి. మరి కొన్ని గ్రామాల్లో మొలకలు వాడిపోయాయి. నెల రోజులుగా రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తుండగా ఇప్పుడు కురుస్తున్న వర్షాలతో కాస్త ఉపశమనం పొందారు.

ప్రమాదకరంగా జాదురావుపేట రోడ్డు

రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

సర్పంచ్ ఆత్మకూరి రాజయ్య యాదవ్

నవతెలంగాణ- కాటారం



గత సంవత్సరం వచ్చిన వరద తాకిడికి కాటారం మండలంలోని జాదురావుపేట గ్రామపంచాయతీ పరిధి వంతెనకు ఇరువైపులా ఆర్‌అండ్‌బి రోడ్డు కొట్టుకుపోయి ప్రమాద భరితంగా మారింది. ప్రజల అభ్యర్థన మేరకు పైపై మరమ్మతులు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డుకిరువైపు పోసిన మట్టి కోతకు గురైంది. దీంతో జాదురావు పేట నుంచి మండల కేంద్రానికి వెళ్లే ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారు. ప్రాణ నష్టం జరగకముందే మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కాగా పనుల ప్రతిపాదనలతో సరిపెడుతన్నారని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. గతంలో ఇదే క్రమంలో గోతిలో కారు, బండ్లు పడిపోయాయని గుర్తు చేస్తున్నారు. నిత్యం ఈ రోడ్డు వెంబడి స్కూల్ పిల్లల బస్సులు, ట్రాలీలు, ఆటోలు వెళ్తుంటాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగకముందే పాలకులు దృష్టి సారించి మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతున్నారు. దామరకుంట నుండి ఓడిపిలవంచ వరకు గత సంవత్సరం వచ్చిన వరదల వల్ల తారు రోడ్డు మొత్తం కొట్టుకుపోయింది. నామ మాత్రపు మరమ్మతు పనులు చేపట్టడంతో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పోసిన మట్టి కొట్టుకుపోయింది. మండల కేంద్రానికి వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు అధికారులకు వినతి పత్రం అందించిన స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు. వరదల వల్ల కొట్టుకపోయిన రోడ్లను శాశ్వత ప్రతిపాదికన పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు.

మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-మంగపేట

మణిపూర్ గిరిజన మహిళలపై దాడి చేసి హతమార్చిన దోషులను కఠినంగా శిక్షించాలని ఆదివాసి ఉద్యోగుల సంఘం మండల గౌరవ అధ్యక్షుడుతల్లడి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణపల్లిలో జరిగిన ఆదివాసి ఉద్యోగుల సంఘం సమావేశంలో తల్లడి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ మణిపూర్‌లో కుకీ తెగకు చెందిన గిరిజనలు, మైతి బ్రాహ్మణులకు మధ్య 80 రోజులుగా ఘర్షణలు జరుగుతుంటే మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి ఘటనల వల్ల గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనపై దృష్టి సారించి మైతి బ్రాహ్మణులను ఎస్టీ జాబితాలో కలపకుండా రాష్ట్రం రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి సంఘాల నాయకులు గొప్ప సమ్మరావు, కొండ చెంచయ్య, పోడెం సమ్మయ్య, మోడెం హనుమంతరావు, మోహన్‌రావు పాల్గొన్నారు.

ఎస్సై వెంకటేశ్వరరావు సేవలు మరవలేనివి

ఆత్మ చైర్మన్ రమణయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్లయ్య

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలో సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) గా సమర్థవంతంగా విధులు నిర్వహించిన ఎస్సై చావళ్ళ వెంకటేశ్వరరావు సేవలు మరువ లేనివని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య లు అన్నారు. శుక్రవారం బదిలీపై వాజేడుకు వెళ్తున్న ఎస్సై వెంకటేశ్వరరావుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి, మొక్కను అందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా శాంతి భద్రతలు భంగం వాటిల్లకుండా చాకచక్యంగా తనదైన శైలిలో వ్యవహరించి మండల వ్యాప్తంగా శాంతిభద్రతలు కలిగించారని కొనియాడారు. మేడారం జాతరలో సమర్థ వంతంగా విధులు నిర్వహించి, అధికారుల, భక్తుల, ఆదివాసీల మన్ననలు పొందారని తెలిపారు.ఎస్సైగా విధులు నిర్వహించిన వెంకటేశ్వరరావు మండల ప్రజలు యువత రాజకీయ నాయకులు అధికారులు వారి సమస్యలు ఎప్పటి కప్పుడు పరిష్కరించి న్యాయం చేసేవాడని తెలిపారు. మండల వ్యాప్తంగా ఎంతో మంచి పేరు తెచ్చుకున్న ఎస్ఐ వెంకటేశ్వరరావు బదిలీపై వెళుతుండడంతో మండల వాసులు బాధను వ్యక్తం చేస్తున్నారు. మండల ప్రజలకు మంచి సేవలు అందించిన వ్యక్తి ఎస్సై వెంకటేశ్వరరావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీసిసి డైరెక్టర్ పులుసుం పురుషోత్తం, మాజీ అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, ముండ్రాతి రాజశ్రీ, బండారి చంద్రయ్య, సర్పంచులు, నాగేశ్వరరావు, గౌరమ్మ గుర్రం రమాసమ్మిరెడ్డి, శ్రీధర్, చిడం బాబురావు, ఉప సర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, కాయితి లింగచారి, శివరాజ్ నాగక్క, మైనార్టీ నాయకుడు రఫిక్, వసంతరావు, రంగు సత్యం, విక్రమ్, బందెల తిరుపతి, రజాక్, ముండ్రాతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలి

జాతీయ రహదారి పై కాంగ్రెస ధర్నా, రాస్తారోకో

ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దగ్ధం

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు



మణిపూర్ లో మహిళల పై అక్కడి ప్రజల పై చేస్తున్న దాడులను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ రహదారి పై ధర్నా రాస్తారోకో చేసి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళాలపై, పేద ప్రజలపై నిత్యం ఏదో విధంగా దాడులు జరుగుతూనే ఉన్నాయనీ దీనికి నిదర్శనమే మణిపూర్ లో మహిళాలపై జరుగుతున్న దాడులు ప్రజలపై దాడులనీ,అధాని ఆస్తులు పెంచడం కోసం మణిపూర్ లో 53 వేల ఎకరాల్లో మైనింగ్ కోసం అక్కడి ప్రజల పై మహిళల పై విచక్షణ రహితంగా కొడుతూ మహిళలను నగ్నంగా ఊరేగిస్తు కొడుతూ చంపుతున్నారని అన్నారు.ఇలాంటి ఘటన జరుగుతున్న నరేంద్ర మోడీ స్పందించక పోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనకు నరేంద్ర మోడీ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, మణిపూర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ అయుబ్ ఖాన్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,పాలడుగు వెంకట కష్ణ,ఎండీ అఫ్సర్ పాషా, వజ్జ సారయ్య,మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ కమిటీ అధ్యక్షులునల్లేల భరత్ కుమార్,సుంకర బోయిన మొగిలి,బండి శ్రీనివాస్, ఎంపీపీ విజయ రూపు సింగ్,జెడ్పీటీసీ పూల్సం పుష్ప లత శ్రీనివాస్,ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి,సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

చినుకు పడితే చిత్తడే...

అధ్వానంగా రోడ్లు

ఇబ్బందులు పడుతున్న ప్రజలు..

పట్టించుకోని పాలకవర్గం,అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని తాడిచెర్ల, రుద్రారం,గ్రామాల్లో అంతర్గత రోడ్లు అధ్వనంగా మారాయి.చినుకు పడిందంటే రోడ్ల వెంట అడుగు తీసి అడుగు వేయాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.గ్రామాల్లో మౌలిక వసతులైన డ్రైనేజీలు, రోడ్లు,పారిశుద్ధ్యం కల్పించేందుకు ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి పల్లెప్రగతి కార్యక్రమాలు చేపట్టిన ఈ గ్రామాల్లో మాత్రం ఎలాంటి అభివద్ధి పనులు జరగలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చి%శీ%దంటే అంతర్గత రోడ్లు బురదమయంగా మారుతూ రోడ్లపై నడవలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న పాలకవర్గం, అధికారులు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు వాపోతున్నారు.

గత రెండు రోజుకుగా కురుస్తున్న వర్షాలకు బురదమయంగా మారాయి.తాడిచెర్లలో రేపాల శ్రీనివాస్ కిరాణం నుంచి పాత హైస్కూల్ ట్రాన్స్ పార్మర్ వరకు మొకలోతు బురద ఎక్కువ ఉండటంతో నిత్యం ద్విచక్ర,ఇతర వాహనాలు, ప్రయాణికులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.వద్దులు,విద్యార్థులైతే రొడ్డుపై జారీపడటంతో ప్రమాదాలు సైతం సంభవిస్తున్న పరిస్థితి. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పంచాయతీ పాలకవర్గం,పంచాయతీ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.ప్రతి సంవత్సరం వర్షాకాలంలో తేలికపాటి వర్షానికే రోడ్లు బురదమయం కావడంతో కాలుతీసి కాలు వేయాలంటే ఎక్కడ జారీ పడతామోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా మండల పరిషత్ అధికారులు పట్టించులోని గ్రామాల్లో బురదమయం అంతర్గత రహదారులకు సిసి రోడ్లు నిర్మాణం చేయాలని కోరుతున్నారు.


ఇబ్బందులు పడుతున్నాం : రాజేష్ స్థానికుడు

తాడిచెర్లలో ముఖ్యంగా రేపాల శ్రీనివాస్ కిరాణం నుంచి పెంజేరుపు వరకు,గౌండ్ల పల్లె నుంచి ఒడ్డెపల్లె వెళ్లే దారి, ప్రతి సంవత్సరం బురదమయంగా మారటం పరిపాటిగా మారింది.అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఉంది. రుద్రారం గ్రామంలో బియని జగ్గయ్య వాడ, భోగే మల్లయ్య వాడ, వాటర్ ట్యా%శీ%క్ వాడ లో అధ్వానంగా రోడ్లు ఉన్నాయి. వర్షాకాలం వస్తే ఈ రోడ్డు నుంచీ రాకపోకలు నిలిసి పోతున్నాయి. రోడ్డు మరమ్మతులు పనులు చేపట్టాలని అనేకమార్లు మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకోవడం లేదు.

గిరిజన మహిళను నగ్నంగా ఊరేగించిన వారిని కఠినంగా శిక్షించాలి

చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్

నవతెలంగాణ-మల్హర్ రావు.



మణిపూర్‌లో గత ఎనిమిది వారాలుగా అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతున్న జాతుల హింస పరాకాష్టకు చేరిందని,,సహ చట్టం జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వేంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మండల కేంద్రములో మాట్లాడారు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై లైంగికదాడికి పాల్పడి, ఇద్దరిని దారుణంగా హత్య చేయడాన్ని సహ చట్టం రక్షణ వేదిక తీవ్రంగా ఖండించిందని. దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు, ఆ రాష్ట్రంలో చెలరేగుతున్న హింసను నివారించి శాంతియుత, సాధారణ పరిస్థితులు నెలకొనేలా సకల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హింసాకాండకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మణిపూర్‌లో పరిస్థితిని అదుపుచేయడంలో డబుల్ ఇంజన్ల బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇక్కడి పరిస్థితులపై వ్యాఖ్యానించడానికి, స్పందించడానికి కూడా దేశ ప్రధానికి ఇన్ని రోజులు పట్టడం శోచనీయమని ఆందోళన వ్యక్తం చేశారు. చివరకు సుప్రీంకోర్టు స్పందించి హింసను నివారించడానికి 'మీరు చర్యలు తీసుకుంటారా? మేము తీసుకోవాలా?' అంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన దుస్థితి తలెత్తిందని వివరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ నేతత్వంలో బీజేపీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని విమర్శించారు. సంక్లిష్టంగా మారుతున్న హింసాకాండను నియంత్రించలేదని తెలిపారు. రిజర్వేషన్ల సమస్యను సక్రమంగా పరిష్కరించకుండా వివాదాస్పదం చేసి ఘర్షణ వాతావరణం నెలకొల్పడానికి బీజేపీ, ఆ రాష్ట్ర ప్రభుత్వం కారణమయ్యాయని పేర్కొన్నారు.

దేశ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్న ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏమాత్రం తాత్సారం చేసినా ఈ పరిణామాల దుష్ప్రభావం మిగతా ఈశాన్య రాష్ట్రాలపై పడే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. ఈ దుర్మార్గానికి ప్రధానిదే బాధ్యత : మణిపూర్ దుర్మార్గానికి ప్రధానమంత్రి మోడీదే బాధ్యత సహ చట్టం రక్షణ వేదిక అధ్యక్షుడు వెంకటేశ్వర్లు విమర్శించారు. అక్కడ కుకీ గిరిజన మహిళలపై సామూహిక లైంగికదాడి జరిపి, వారిని నగంగా ఊరేగించి, హత్య చేయడాన్ని ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. ఈ కిరాతక, అనాగరికత చర్యకు బీజేపీ, ప్రధాన మంత్రి మోడీ, హెూం మంత్రి అమిత్ షాలే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అక్కడ మెజార్టీగా ఉన్న మెయితీ వారిని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోడానికే బీజేపీ పథకం ప్రకారమే వంద రోజులుగా ఈ అల్లర్లకు పూనుకున్నదని విమర్శించారు. కిరాతకాలను చేస్తున్నదనీ, ఇది బీజేపీ ఫాసిస్టు ఎజెండాలో భాగమేనని తెలిపారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలనీ, నాగాలకు, కుకీ గిరిజనులకు భద్రత కల్పించాలని పేర్కొన్నారు. అల్లర్లకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ రాజీనామా చేయాలనీ, ఈ ఘటనకు సంబంధించి అమిత్ షాపై విచారణ చేపట్టాలని తెలిపారు. అల్లర్ల బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని తెలిపారు.

తపన...ఆకాంక్ష ఉంటే ఏదైనా సాధించగలం

జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

నవ తెలంగాణ - కాటారం



మంచి చేయాలనే తపన, ఆకాంక్ష ఉంటే ఏదైనా సాధించగలమని, ఇందుకు పత్తిపాటి శ్రీమన్నారాయణ కుటుంబమే నిదర్శనమని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. కాటారం మండలం బయ్యారం గ్రామంలో శుక్రవారం పత్తిపాటి రంగమ్మ సుబ్బయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం, పశు వైద్యశాల భవనాలను పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ , భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పుట్ట మధుకర్ మాట్లాడుతూ 40ఏండ్ల క్రితం ఈ ప్రాంతానికి వచ్చిన పత్తిపాటి కుటుంబం ఈ మట్టిని నమ్ముకుని వ్యవసాయం చేశారన్నారు. 40ఏండ్ల క్రితం ఇక్కడి నుంచి వెళ్లిన పత్తిపాటి కుటుంబానికి ఈ ప్రాంతానికి ఎలాంటి సంబందం లేకపోయినా, ఎవరితో పరిచయాలు లేకపోయినా తమ కుటుంబం ఆర్థికంగా ఉండటానికి కారణమైన ఈ ప్రాంతానికి ఏదో చేయాలనే ఆలోచన చేయడం గొప్ప విషయమన్నారు. ఈనాడు ఎంతోమంది దగ్గర డబ్బులు ఉంటాయని, కానీ అందరికి ఆదర్శంగా నిలువడం కొందరికే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలకు తమవంతు సేవ అందించాలని ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాల భవనాలను నిర్మించి అద్భుతం సృష్టించారని ఆయన కొనియాడారు. శ్రీమన్నారాయణ ఇంత గొప్ప పనులు చేసినా తన గొప్పతనాన్ని అంగీకరించడం లేదని, ఆయన మాట్లాడిన మాటలు నేటి యువతరానికి ఆదర్శమని అన్నారు. అమెరికాలో శ్రీమన్నారాయణ తల్లి చెప్పిన మాటలు విని ట్రస్టు సేవలు అందిస్తున్నారని, తాను సైతం తన తల్లిపేరున ట్రస్టు ఏర్పాటు చేసి పేదలకు సేవలు అందిస్తున్నామని వివరించారు. శ్రీమన్నారాయణ స్వగ్రామానికి తాను తన సతీమణితో కలిసి వెళ్లి వారికి పాదాభివందం చేసే కార్యక్రమాన్ని చేపడుతామని ఆయన తెలిపారు. అంతకు ముందు సభావేదికపై కూర్చున్న పత్తిపాటి శ్రీమన్నారాయణకు జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పాదాభివందం చేసి నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లి జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని మాట్లాడుతూ మంచి మనస్సుంటేనే సేవ చేయాలనే ఆలోచనలు వస్తాయని మి అన్నారు. 40ఏండ్ల క్రితం కాటారం మండలం బయ్యారం గ్రామంలో వ్యవసాయం చేసి ఆర్థికంగా ఎదిగిన శ్రీమన్నారాయణ కుటుంబం తమ ఆర్థిక స్థితిగతులు మార్చిన మట్టిని గుర్తుంచుకోవడం గొప్ప విషయమన్నారు. ఒకసారి ఈ ప్రాంతానికి విడిచి వెళ్లిన తర్వాత మళ్లీ తమ ఎదుగుదలకు కారణమైన ప్రాంతానికి ఏదో చేయాలనే ఆలోచన రావడం శ్రీమన్నారాయణ కుటుంబానికే సాధ్యమైందన్నారు. ఈనాడు వివిధ పరిస్థితుల దృష్ట్యా ఎన్నో ఉమ్మడి కుటుంబాలు విడివిడిగా జీవనాలు సాగిస్తున్న తరుణంలో ఉమ్మడి కుటుంబంలా ఉంటూ సేవ చేయడంలో శ్రీమన్నారాయణ కుటుంబం నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు., తనవంతుగా ప్రహరీ గోడ నిర్మాణానికి సాయం అందిస్తానని ఆమె ఈసందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జక్కు రాకేష్, మండల అధ్యక్షులు తోట జనార్దన్ ,యూత్ అధ్యక్షుడు రామిళ్ళ కిరణ్, సబ్ డివిజన్ యూత్ నాయిని శ్రీనివాస్, ఎంపీటీసీ బండం రాజమణి, బుపెల్లి రాజు, జోడు శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంఛార్జి వంగల రాజేంద్ర చారి, పంతాకని సడవలి , మండల లక్ష్మారెడ్డి, రత్న సౌజన్య రెడ్డి, శ్రీలక్ష్మి చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి మమత, ఊర వేంకటేశ్వర రావు,గాలి సడవలి, నరివెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలామ్ భాయ్ కుతూరు ఇటీవల చనిపోయింది. బాధిత కుటుంబాన్ని శుక్రవారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



ఘనంగా ఖర్గే జన్మ దిన వేడుకలు

నవతెలంగాణ - ములుగు

ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే సీతక్క కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచారు. మల్లికార్జున ఖర్గే సారథ్యంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ అయుబ్ ఖాన్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,పాలడుగు వెంకట కష్ణ,ఎండీ అఫ్సర్ పాషా, వజ్జ సారయ్య,మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ కమిటీ అధ్యక్షులునల్లేల భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మోతె రాజమౌళి, ప్రధాన కార్యదర్శిలు దాసారపు సదానందం, మాదం కొమురయ్య, కోశాధికారి శాస్త్రాల కిరణ్, మండల నాయకులు సాంబయ్య, రాజు, యువజన కాంగ్రెస్ టేకుమట్ల టౌన్ అధ్యక్షుడు కోలుగూరి అనిల్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ సూరారం మహిళా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం సూరారం గ్రామంలో కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు బండేల సత్తమ్మ అధ్వర్యంలో శుక్రవారం గ్రామమహిళ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా మేకల శంకరమ్మ ఉపాధ్యక్షురాలుగా మాదపల్లి లక్ష్మి ప్రధాన కార్యదర్శిగా జాగటి వెంకటమ్మ, కార్యదర్శిగా నగునూరి రవళి, ప్రచార కార్యదర్శులుగా అల్లూరి లక్ష్మి, తుడిచేర్ల సరిత, కోశాధికారిగా మల్లారపు సారక్క, అధికార ప్రతినిధిగా పీక రమాదేవి కార్యవర్గ సభ్యులుగా అయిల్ల సంధ్య, నాళం సారక్క, తుడిచేర్ల లచ్చక్క, జిల్లెల రమ, రాజక్క, మల్లారపు రామక్కకను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, ఎంపీటీసీ మడక తిరుమల-ప్రతాప్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేశ్ రెడ్డి, మండల యూత్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి లేల్ల ముక్తేశ్, జిల్లా కాంగ్రేస్ నాయకులు తులసి మహేశ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పిట్టల మొగిలి, మాజీ సర్పంచ్ కొయ్యల మల్లయ్య, సీనీయర్ నాయకులు చల్ల శంకర్ పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబానికి నాగుర్ల పరామర్శ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రానికి చెందిన సర్పంచ్ మోటె ధర్మారావు తల్లి మోటె రాధాభాయి శుక్రవారం మృతిచెందింది. తెలంగాణ రైతు ఋణవిమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్‌రావు వారి నివాసానికి వెళ్లి ఆమె పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి అంతిమ యాత్రలో నాగుర్లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జోరుక సదయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి, జిల్లా నాయకులు పున్నం చందర్‌రావు, కొడారి రమేష్,టేకుమట్ల ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి,సర్పంచ్ లు నైనకంటి ప్రభాకర్ రెడ్డి, గాలి చంద్రమౌళి పాల్గొన్నారు.

అడ్డంగా ఉన్న భారీ చెట్టు తొలగింపు

నవతెలంగాణ పలిమల

పలిమెల నుండి దమ్మూర్ నీలంపల్లి ముకునూర్ వెళ్ళే రహదారి నర్సరీ వద్ద భారీ వృక్షం కులీ రవాణా వ్యవస్థ ఆగిపోయింది. సర్వపేట సర్పంచ్ జనగామ సమ్మక్క ఎంపీడీఓ తక్షణమే స్పందించి చెట్టును కొట్టించి రోడ్డుకు అడ్డం గా వున్న చెట్టును తొలగించేలా చేసారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ ఏపీవో సునీత పాల్గొన్నారు

మృతదేహం లభ్యం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కుందూరుపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో సుమారు 60ఏండ్ల వృద్ధుడు మృతిచెందాడు దీంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై అభినవ్ సంఘటన స్థలానికి చేరుకొని వృద్ధుని మృతదేహాన్ని పరిశీలించారు. అతడి వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదు. దీంతో మృతదేహాన్ని భూపాలపల్లిలోని 100 పడకల హాస్పిటల్‌లో భద్రపరిచినట్లు ఎస్సై, అభినవ్ తెలిపారు.

నకిలి మావోయిస్టుల అరెస్ట్

నవతెలంగాణ-వెంకటాపురం

మావోయిస్టు లపేరుతో డబ్బులు వసూలు చేస్తున్న ముగ్గురు నకిలిమావోయిస్టులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేసిన సంఘటన చోటు చేసుకుంది. వెంకటాపురం సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మావోయిస్టు ఏరియా కార్యదర్శి సుధాకర్ పేరుతో ఇసుక కాంట్రాక్టర్ల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై తిరుపతి రావు, సిబ్బందితో కలిసి వెంకటాపురం గ్రామ శివారుల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. కాగా గ్రామ శివారుల్లో ముగ్గురు వ్యక్తుల బ్యాగ్ తో అనుమానస్పదంగా కనిపించారు. పోలీసులను చూసి పారిపోతుండగా వారిని వెంబడించి పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న ముగ్గురు వ్యక్తుల వద్ద పది వేల రూపాయల నగదు, రెండు బొమ్మ తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. సదరు ముగ్గురు వ్యక్తులను విచారించగా చత్తీష్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా జారువ గ్రామం, కాండే గ్రామంకు చెందిన తాటి సురేష్, మంగులుగా తెలిపారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ శివప్రసాద్ వివరించారు.

వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంపీపీ రాజేశ్వరీ



నవతెలంగాణ-పెద్దవంగర

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పాఠశాలలకు సెలువులు ప్రకటించిందన్నారు. భారీ వర్షాల కారణంగా పాత ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలే అవకాశం ఉంటుందన్నారు. అలాంటి ఇండ్లు ఉంటే తమకు సమాచారమివ్వాలని, వాటిని తొలగిస్తామన్నారు. అత్యవసరమైతేనే తప్ప ప్రజలు బయటికి రావద్దని కోరారు.వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలని కోరారు.

ఈవీఎంల పని తీరును ప్రజలు తెలుసుకోవాలి : కలెక్టర్ శివలింగయ్య



నవతెలంగాణ-జనగామ

ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో కీలక పాత్ర వహిస్తున్న ఈవీఎంల పనితీరును ప్రజలు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య సూచించారు. శుక్రవారం జనగామ పట్టణంలోని, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)లి అవగాహన, ప్రదర్శన కేంద్రంను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల పనితీరు గురించి తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఓటు హక్కు వినియోగం పారదర్శకతలపై ఈ అవగాహన కేంద్రం ద్వారా ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్డిఓ మురళీకృష్ణ, తహసిల్దార్ రవీందర్, డీఏవో అండాళ్ తదితరులు ఉన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు...

మరమ్మతులు చేపట్టాలి : ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని వడ్డేగూడెం మండలంలోని సురారం గ్రామాల వద్ద ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కోతకు గురై డ్యామేజ్ అయిన రోడ్లను శుక్రవారం ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సందర్శించి పరిశీలించడం జరిగింది. మాట్లాడుతూ డ్యామేజ్ అయిన రోడ్లను శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తులు చేయుటకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. వడ్డేగూడెం వద్ద వడ్డేగూడెం నుండి శంకర్ తండాకు వెళ్లే దారిలో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీవర్షాలకు కోతకు గురై గండిపడి డ్యామేజ్ అయిన రోడ్డును, జాఫర్‌గడ్ నుండి సురారం వెళ్లే దారిలో సురారం వద్ద పెద్ద మొత్తంలో కోతకు గురైన ఆర్ అండ్ బి రోడ్డును సందర్శించి పరిశీలించారు. శాశ్వత మరమ్మత్తులు చేయుటకు ప్రతిపాదనలు, ఎస్టిమేషన్స్ తయారు చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఫ్లడ్స్ డ్యామేజీ రికవరీలో భాగంగా మొదటి ప్రాధాన్యత అంశంగా తీసుకొని ఈ రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు, మండల పార్టీ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి : తహసీల్దార్ రమేష్ బాబు

నవతెలంగాణ-పెద్దవంగర

ఓటర్ జాబితా తప్పులు లేకుండా సవరణ చేసి, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు బూత్ స్థాయి అధికారులు సహకరించాలని తహశీల్దార్ (ఏఈఆర్ఓ) రమేష్ బాబు అన్నారు. రాబోయే ఎన్నికల సన్నాహంలో భాగంగా, శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ (ఏఎల్ఎంటీ) మడిపెద్ది వెంకన్న ఆధ్వర్యంలో బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించుకోవడం చాలా అవసరమన్నారు.ఇందుకు బూత్ స్థాయిలో బీఎల్వో లది కీలకపాత్ర ఉంటుందని, ఇంటింటికి తిరిగి పూర్తి వివరాలు తగిన ఆధారాలతో సేకరించాలన్నారు. ఫారం 6, 7, 8 పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల శిక్షకులు మాస్టర్ ట్రైనర్‌లు శిక్షణ ఇస్తారని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు ఆర్ఐ భూక్యా లష్కర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీష, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఖచ్చితమైన సమాచారం సేకరించాలి : తహసీల్దార్ వివేక్

నవతెలంగాణ-నరసింహులపేట

ఓటరు జాబితాలో ఏమైనా సవరణలు ఉంటే కచ్చితంగా ఆధారాలు సేకరించాలని, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, చనిపోయిన వారి వివరాలు, మరణ ధ్రువీకరణ పత్రం ఆధారంగా తొలగించాలని, గరుడ యాప్‌లో వివరాలు నమోదు ప్రక్రియ సరిచూసుకోవాలని స్థానిక తహసిల్దార్ వివేక్ అన్నారు. శుక్రవారం రైతు వేదికలో పోలింగ్ స్టేషన్ బూత్ లెవెల్ అధికారులతో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అంగన్వాడి టీచర్లు, వీఆర్ఏలు నరసింహులపేట, దంతాలపల్లి ఓటర్ జాబితా నమోదు సవరణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ఈ శిక్షణ తీసుకున్న అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్‌లు బూత్ లెవెల్ ఆఫీసర్స్‌కు, బూత్ లెవెల్ సూపర్వైజర్‌కు శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండవ సమ్మరీ రివిజన్ 20-23 ఓటర్ జాబితా తయారు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతుల సౌకర్యాలు తనిఖీ చేయాలన్నారు. రివిజన్ ప్రక్రియలో బూతు అధికారులు ముఖ్యపాత్ర వహించాలని, ఓటర్ జాబితాను నవీకరించడం శుద్ధి చేయడం కోసం వారికి కేటాయించిన ప్రాంతానికి సంబంధించిన వాస్తవ విషయాల ద్వారా క్షేత్రస్థాయి సమాచారం సేకరించి పొందుపరచడంలో కీలకపాత్ర వహించాలన్నారు. తద్వారా స్పష్టమైన ఓటు జాబితా సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఎన్నికలవిభాగం సిబ్బంది పాల్గొన్నారు.

పని భారం తగ్గించేందుకు కృషి : డిఈ హుస్సేన్ నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి

విద్యుత్ శాఖలో లైన్మెన్ జూనియర్ లైన్మెన్లుగా పనిచేస్తున్న గిరిజన విద్యుత్ ఉద్యోగులకు అదనపు పని భారం తగ్గించేందుకు ఎన్పీడీసీఎల్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని స్టేషన్ ఘన్పూర్ డిఈ లైజర్ మాలోతు హుస్సేన్ నాయక్ గిరిజన విద్యుత్ ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో గల శ్రీ ఈశ్వర ఫంక్షన్ హాల్లో గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గిరిజన విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశానికి జనగామ డిఈ, ఎన్పీడీసీఎల్ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ విజయ్ కుమార్ నాయక్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో గిరిజన విద్యుత్ ఉద్యోగులు విద్యుత్ శాఖలో విద్యుత్ సబ్‌స్టేషన్లలో ఆర్టిజన్లు లేక అదనపు పని భారాన్ని భరించాల్సి వస్తుందని, పదోన్నతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యుత్ శాఖలో పని చేస్తున్న గిరిజన ఉద్యోగులు సమావేశంలో డిఈ దృష్టికి తీసుకువెళ్లారు. హుస్సేన్ నాయక్ అదనపు పని భారాన్ని తగ్గించేందుకు సంస్థ దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. పదోన్నతులు కల్పించేందుకు కృషిచేస్తానని, సబ్ స్టేషన్లలో పూర్తిస్థాయిలో ఆర్టిజన్లు పనిచేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. అంతకు ముందు డిఈ లను గిరిజన విద్యుత్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ కంపెనీ అదనపుకార్యదర్శి భూక్య బాలు నాయక్, కార్యదర్శి భూక్య చంద్రభాహన్, గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం స్టేషన్ ఘన్పూర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు లాకావత్ రామాచారి, లావుడియా అనిల్ నాయక్, డివిజన్ నాయకులు లాకావత్ యాకూబ్ నాయక్, లాకావత్ బాలాజీ నాయక్, గుగులోతు ఈరియా, జాటోతు రమేష్ నాయక్, నేనావత్ బిక్షపతి, లాకావత్ బాలు, భూక్య కిషన్, నరసింహ నాయక్ పాల్గొన్నారు.

ప్రమాదాలు జరిగే తేనే పూడ్చుతారా..?

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ప్రమాదకరంగా ఉన్న గుంటను ప్రమాదాలు జరుగుతేనే పూడ్చుతారా? అంటూ ముల్కనూర్ ఎంపీటీసీ మాళోత్ వెంకటలాల్, టీజేఎస్ రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక్ రామారావు, కాంగ్రెస్ నాయకులు కోలా కుమార్ గౌడ్‌లు పంచాయతీ అధికారులను ప్రశ్నించారు. గతఎనిమిది నెలలుగా పంచాయతీ కార్యాలయం ముందు ప్రమాదకరంగా ఉన్న గుంటతో వాహనదారులు, పాదాచారులు అనేక ఇబ్బందులు పడుతున్న పంచాయతీ పాలకవర్గం పట్టించుకోవడం శోచనియం అన్నారు.గత ఎనిమిది నెలలుగా రైల్వే స్టేషను, బస్సుస్టేషను, ప్రభుత్వ హాస్పిటల్, పోలీసు స్టేషను, గ్రామ పంచాయతీ కార్యాలయాలకు వెళ్ళే ప్రధాన మార్గం మూల మలుపు వద్ద ఉన్న గుంట వలన వాహనదారులు, పాదచారులు అనేక సార్లు ప్రమాదాల బారిన పడిన ఘటనలు అనేకం ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద ప్రమాదాలు జరిగి తీవ్రంగా గాయపడితేనే స్పందించి గుంటను పూడ్చుతారా అంటూ పాలక వర్గాన్ని ప్రశ్నించారు. తక్షణమే స్పందించి ప్రమాదకరంగా ఉన్న గుంట ను పూడ్చాలని లేని పక్షంలో ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కుమార్ స్వామిని వివరణ కోరగా గతంలో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని వర్షాలు తగ్గాకా రెండు రోజులలో పూర్తి స్థాయి మరమ్మత్తులు చేపడతామని చెప్పారు.



జీపీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి















నవతెలంగాణ-తొర్రూరు

మండల కేంద్రంలో గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికులకు సంఘీభావం తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. 16రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని చర్చలకు పిలువకపోవడం కేసీఆర్ ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిదర్శనం అని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు జరిగే పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటాం అని తెలియజేశారు. కార్మికులు సమ్మె చేస్తుంటే ఆ శాఖ మంత్రిగా ఉన్న స్థానిక ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు పట్టించు కోవడం లేదని విమర్శించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశాఖ మంత్రి స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల వారి పోరాటానికి సంఘీభావంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మేకల కుమార్, కౌన్సిలర్ భూసాని రాము, రాస్ సీనియర్ నాయకులు కాందాడి అచ్చిరెడ్డి,సుంచు సంతోష్ ,దీకొండ మధు, హనుమాన్ల నరేందర్ రెడ్డి, నల్లపు రాజు, నాగిరెడ్డి, లింగన్న,అభిరామ్,అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో రౌండ్ టేబుల్ సమావేశం మండల అధ్యక్షుడు గుండాల నరసయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.గత 16 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగిందని తెలిపారు. బంగారు తెలంగాణ అంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జీపీ సిబ్బంది పడుతున్న బాధలను పట్టించుకోవడం లేదు ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంతోష్, సిఐటియు మండల కార్యదర్శి జమ్మల శీను, గాదరబోయిన సంతోష్, ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియ బికు కు,లింగమూర్తి, రాజు, శ్రీను, రామిరెడ్డి, సధాకర్, నాగమ్మ, మంగమ్మ, వెంకటమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వర్కర్స్ న్యాయమైన కోర్కెలను తీర్చాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య కోరారు. శుక్రవారం స్థానిక గెస్ట్ హౌస్ వద్ద గ్రామ పంచాయతీ వర్కర్స్ దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, పైండ్ల రాజేష్, గుండా సురేష్, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : తమ న్యాయమైన కోరికలు ప్రభుత్వం తీర్చే వరకు సమ్మె కొనసాగుతుందని గ్రామపంచాయతీ ఉద్యోగులు స్పష్టం చేశారు.శుక్రవారం నాటికి సమ్మె 16 వ రోజుకు చేరుకుంది. జోరు వానలో సైతం తమ సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని పంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, బీఎస్పీ మండల నేతలు నాగిళ్ల కిష్టయ్య,కన్వీనర్ టేకులపల్లి రవి,గడిపే ప్రకాష్‌లు సమ్మెకు సంఘీభావం తెలిపారు.జేఏసీ నాయకుడు శ్రీనివాస్, కారోబార్లు ప్రభాకర్,రాజు, నాగయ్య, బాబుగౌడ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, నరసయ్య, లలిత, అంజి, లచ్చమ్మ అశోక్, దయాకర్, కృష్ణయ్య, దేవయ్య, కర్ణాకర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి చేరుకుంది. మండల కేంద్రంలో 16వ రోజు సమ్మెలో భాగంగా ఒంటి కాలుపై నిలబడి వినూత్నంగా గ్రామపంచాయతీ కార్మికులు నిరసనలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పారపు యాకూబ్, పాలమాకుల యాదగిరి, రాగల మహేందర్, నర్సింలు, ఆంజనేయులు, సాగర్, సరూప, కనక లక్ష్మి, రేణుక, జయ తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందిల మండల అధ్యక్షులు కంచనపల్లి వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ మలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్స్, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లను ప్రభుత్వం గుర్తించిన భద్రత కార్డు, ప్రమాద భీమా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాబు, యాకన్న గణేష్, శ్రీను, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడి వారి సమస్యల పరిష్కారానికి చర్చలు జరపాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత రెండు వారాలుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో శుక్రవారం జీపీ కార్మికులు పట్టణ పుర వీధులలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.దాస్, దస్తగిరి, పి.రమేష్, భద్రు, వీరాస్వామి, జి.కిషన్, ప్రభాకర్, న రేష్, ప్రేమ్ కుమార్, బాలక్రిష్ణ, నిఖిల్, శ్రీను, కుమార్ ఉన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారి జీవితాలతో కేసీఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, వెంకటాద్రి పేట ఎంపిటిసి ఎన్నకూస కుమార్ ఆరోపించారు. చిల్పూర్ మండలంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారంతో 16వ రోజుకు చేరిన క్రమంలో పంచాయితీ సిబ్బందికి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గూడూరు భాస్కర్, మండల అధ్యక్షులు జీడి ఆనందం, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రతన్ సింగ్, సారయ్య, రాజేష్, హరిలాల్, శ్రీను, వెంకట్రాజ్యం, సుమన్, రాజు, రేణుక, స్వర్ణ, రాధిక, రజిని, బాబు, అరవింద్, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి







నవతెలంగాణ-గార్ల

ప్రధాని నరేంద్ర మోడీ అసమర్థత వలననే మణిపూర్ ఘటన జరిగిందని మణిపూర్ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని ఇల్లందు నియోజక వర్గ కాంగ్రెస్ మహిళ నాయకురాలు, ఎంపిటిసి గుండెబోయిన నాగమణి డిమాండ్ చేశారు.మండలంలోని సీతంపేట గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగమణి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో గత 3 నెలల క్రితం కుకీ గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగింపు జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం శోచనియం అని ఈ ఘటన పై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో గత 3 నెలల నుండి తీవ్రస్థాయిలో అల్లర్లు జరుగుతున్న సమస్యను పరిష్కరించటంలో విఫలం చెందటం మూలంగానే ఇలాంటి దారుణమైన సంఘటన జరిగిందని మండిపడ్డారు.ఈ ఘటన ముమ్మాటికి మణిపూర్ రాష్ట్ర బిజెపి ప్రభుత్వ కనుసన్నల్లోనే జరిగిందని ఆరోపించారు.ఈ సంఘటన పట్ల యావత్ భారత దేశం సిగ్గుతో తల దించుకునే పరిస్థితి ఉందని,తక్షణమే మణిపూర్ సీఎం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సంఘటనలో ఒక్కరిని అరెస్టు చేసి కేసును తప్పు దోవ పట్టించే ప్రయత్నం ఆ రాష్ట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని, ఈ ఘటనలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆదివాసి మహిళలు రోజా, అబ్బమ్మ, శారద, కళ్యాణి, పద్మ, కమలమ్మ, పాల్గొన్నారు.

నరసింహులపేట : బీజేపీ పాలిత మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ మణిపూర్ బీజేపీ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని కోరుతూ కేవీపీఎస్ అధ్యక్ష కార్యదర్శులు కురంది సురేష్, మందుల యాకుబ్ డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మూడు నెలలుగా మణిపూర్లో మతవిద్వేషాలు రెచ్చగొట్టి పదుల సంఖ్యలో ప్రాణాలు బలి అవ్వటానికి మతోన్మాద బిజెపి సర్కార్ వైఫల్యమేనన్నారు. ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగింపుకు పాల్పడడం సిగ్గు చేటన్నారు. పౌర సమాజం మేల్కొని ఈ మతోన్మాద పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సంఘటన ప్రపంచ దేశాల ముందు మన దేశం పరువు తీసింది అన్నారు. ఈ ఘటనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని వారు కోరారు.

జనగామ : బీజేపీ పాలిత మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ మణిపూర్ బీజేపీ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని కోరుతూ సామాజిక మహిళా ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ మహిళా సంఘం ప్రజాసంఘాల మహిళా సంఘంసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం దిష్టబొమ్మలను దహనం చేశారు.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ రాష్ట్ర నాయకురాలు పల్లేర్ల లలిత మహిళ నాయకులు కల్యాణి, రజిత మాట్లాడుతూ గత మూడు నెలలుగా మణిపూర్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి పదుల సంఖ్యలో ప్రాణాలు బలిగావటానికి మతోన్మాద బిజెపి సర్కార్ వైఫల్యమేనన్నారు. ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగింపుకు పాల్పడడం సిగ్గు చేటన్నారు.ఆ దుండగులను బిజెపి ప్రభుత్వం రెచ్చగొట్టిన విద్వేషాల వల్లే ఈ ఘటన జరిగిందన్నారు.మూడు నెలలుగా నోరు మెదపని ప్రధాని నరేంద్ర మోడీ సుప్రీంకోర్టు చెంప చెల్లుమనేలా వార్నింగ్ ఇచ్చిన తర్వాత మౌనం వీడి మాట్లాడడని చెప్పారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఈ సంఘటనలు రోజురోజుకీ పెట్టరేగిపోతున్నాయని విమర్శించారు. ఈ ఘటనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో శోభ, సునీత, ప్రభావతి, లక్ష్మి, రేణుకా, సుగుణ, మౌనిక, సుజాత, విజయ, హేమలత, లక్ష్మి, శిరీష, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మణిపూర్‌లో కుకీ తెగకు చెందిన ముగ్గురు గిరిజన మహిళలను వివస్త్రను చేసి, అసభ్యకరంగా వ్యవహరిస్తూ ఊరేగించడం,అత్యాచారం చేయకండి అని ప్రాధేయపడిన తండ్రీ, తమ్ముణ్ణి చంపిన ఘటనకు పాల్పడిన కిరాతకులను కఠినంగా శిక్షించాలని బచ్చన్నపేట కాంగ్రెస్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముగ్గురు మహిళలపై జరిగిన అత్యాచార సంఘటనను ఉద్దేశపూర్వకంగానే కప్పి పెట్టిన మణిపూర్ రాష్ట్ర, కేంద్ర మోడీ ప్రభుత్వాలు ఏమీ తెలియనట్లుగా డ్రామా లాడుతూ సానుభూతిగా మా ట్లాడుతున్నట్లుగా నటిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ చారి, భూపాల్‌రెడ్డి, చంద్రన్న, భాస్కర్ పాల్గొన్నారు.

నెల్లికుదురు : బీజేపీ పాలిత మణిపూర్‌లో ఆదివాసి గిరిజన మహిళను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ బిజెపి ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే రాజీనామా చేయాలని కాంగ్రెస్ నెల్లికుదురు మండలం మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి పేరుమాండ్ల తిలక్ బాబు, పివైఎల్ జిల్లా నాయకుడు ఇరుగు అనిల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక విశ్రాంతి భవనంలో వేర్వేరుగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్లో కుక్కు గిరిజన మహిళ్‌పై సామూహిక అత్యాచారం జరిపి వారిని నగ్నంగా ఊరేగించి ముగ్గురు మహిళలను కిరాతకంగా వహించినందుకు బిజెపి ప్రభుత్వం హోంశాఖ బాధ్యత వహిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కుమ్మరి కుంట్ల మౌనేందర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్, నాయకులు రత్నపురపు యాకయ్య, సట్ల యాకయ్య, ఆకుల కొమురెల్లి హర్ష, మురళి, రాజు, నవీన్ ఉన్నారు.

గిరిజన ప్రాంతంలో పనిచేయడం అదృష్టం

బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-మహబూబాబాద్

గిరిజనప్రాంతంలో సేవాలందించడం వల్లనే ప్రజల మన్ననలు పొందగలిగానని వీటిని మధుర స్మృతులుగా చిరకాలం జ్ఞాపకంగా పదిల పరుచుకుంటానని ఖమ్మం అదనపు కలెక్టర్‌గా బదిలీ పై వెళ్తున్న అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీపై వెళుతున్న మహబూబాబాద్ అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌కు జిల్లా కలెక్టర్ శశాంక ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం శాలువాలు కప్పి బొకేలతో, మెమెంటోలతో కాకుండా గజమాలతో దంపతులైన అభిలాష అభినవ్, రోహిత్ జాలను ఘనంగా సన్మానించింది.ఈ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు గ్రహీత అభిలాష అభినవ్ మాట్లాడుతూ ఐ.ఏ.ఎస్.అధికారిగా ఆదిలాబాద్, మహబూబాబాద్ జిల్లాల్లోని గిరిజన ప్రాంతాల్లో పనిచేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని గిరిజనులకు సేవజేసే భాగ్యం లభించిందన్నారు.మహబూబాబాద్ జిల్లాకు వచ్చాకనే గిజనులతో మమేకం కావడం వారి సమస్యల పరిష్కార దిశగానే తాను తెలుగు భాష నేర్చుకోగలిగానన్నారు. ప్రజాభిప్రాయ సేకరణతో ముందుచూపుగా క్రింది స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు సిబ్బందిని అధికారులను ఐక్యతతో టీం వర్క్ గా వెళ్లడంతోనే విజయం వరించింది అన్నారు. పంచాయతీ మున్సిపాలిటీ అవార్డులు కైవసం చేసుకున్నాయన్నారు మూడు సంవత్సరాలుగా పలు శాఖల అధికారులు అందించిన సహకారం ఎన్నటికీ మరువలేనన్నారు. మరోవైపు కుటుంబ ప్రోత్సాహం లభించిందని తద్వారా ఉద్యోగంలో రాణించగలిగాను అన్నారు.

జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ మూస విధానాన్ని విడనాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందడుగు వేస్తూ అధికారులకు సిబ్బందికి దిశా నిర్దేశం చేసి సరికొత్త వివిధవిధానాలతో ప్రయాణిస్తూ విజయ్ పదంలో కొనసాగుతూ మౌలిక సదుపాయాలు కల్పనకు కృషిచేసిన అభిలాష అభినవ్ సేవలు మరువలేనివి అన్నారు. విభిన్న ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ కార్యక్రమాలు ఆచరణ పెడుతున్న క్రమంలో ఎన్నో అవంతరాలను సమర్థవంతంగాఎదుర్కోవటంలో ధీర వనితగా నిలిచిందన్నారు. పని ఒత్తిడి పరిస్థితుల ప్రభావం అన్నింటిని తట్టుకొని జిల్లాను అభివృద్ధి బాటలో నిలపడం సామాన్య విషయం కాదన్నారు.

ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ మాట్లాడుతూ పంచాయతీ వ్యవస్థకే వన్నెతెచ్చిన మహిళగా అభిలాష అభినవ్ నిలిచారన్నారు. పారిశుద్ధ్యం మెరుగుపరుస్తూ గ్రామాలు స్వచ్ఛతకు నిదర్శనంగా నిలిచాయంటే పంచాయతీ వ్యవస్థను గాడిలో పెట్టడమే అందుకు కారణమన్నారు. తన నియోజకవర్గం మూడు జిల్లాలతో ముడిపడి ఉంది అన్నారు. ఖమ్మం జిల్లాకు రావటం అందులో తన నియోజక వర్గం ఉండటంతో తాను స్వాగతిస్తున్నానన్నారు.

ఈ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, సహాయ కలెక్టర్ పింకేశ్ కుమార్, జడ్పి సి.ఈ.ఓ. రమాదేవి, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీల్లో పండ్ల తోటల పెంపకం : ఎంపీడీఓ

నవతెలంగాణ-పెద్దవంగర

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఆసక్తి గల వారు పండ్ల తోటల పెంపకం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉద్యాన,వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో సన్న, చిన్నకారు రైతులకు రాయితీపై పండ్ల తోటల పెంపకానికి అవకాశం కల్పించిందన్నారు. ఈ పథకంలో భాగంగా ఉపాధీహామీ జాబ్‌కార్డులు కలిగి ఉండి, ఐదెకరాల లోపు భూమి ఉండి, సాగునీటి వసతి ఉన్న సన్న, చిన్నకారు రైతులు అర్హులన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీ, మిగిలిన సామాజిక వర్గాలకు 90 శాతం, ఇతర కులాల వారికి 80 శాతం రాయితీపై పరికరాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గ్రామ సభలను ఏర్పాటు చేసి ఈనెల 31లోగా అర్హులను ఎంపిక చేయాలన్నారు. పండ్ల తోటల పెంపకం కోసం ఉపాధి హామీ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, బీసీ, ఇతర కులాల వారు చిన్నకారు రైతుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సిఐని కలిసిన గుగ్గిళ్ల పేరయ్య



నవతెలంగాణ గూడూరు

నూతనంగా బాధ్యతలుగూడూరు సిఐ ఫణిదర్ ఎంఎస్పి పార్టీ మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ గుగ్గిళ్ల పేరయ్య మాదిగ ఆధ్వర్యంలో కలిశారు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మైదం రవి,జన్ను రాజు, మండల అధ్యక్షుడు మంగిలాల్,సురేష్,బొడ్డు రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు,

తెలంగాణ యాదవ మహాసభ మండల అధ్యక్షులుగా మల్లేష్ యాదవ్

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల తెలంగాణ యాదవమహాసభ మండల అధ్యక్షులుగా మచ్చర్ల గ్రామానికి చెందిన గుండెబోయిన మల్లేష్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో తెలంగాణ యాదవ మహాసభ జరిగింది.ఈ సమావేశంలో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది సందర్భంగా తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సుతారపు రాజు యాదవ్ మాట్లాడుతూ యాదవులంతా ఐకృతతో ఉంటేనే అన్ని సాధించవచ్చు అన్నారు. అధ్యక్షులుగా మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా జక్కుల మురళి యాదవులు ఎన్నుకున్నారు. ఎన్నిక కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు వేతుల వెంకన్న యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి బాబురావు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల దిలీప్ యాదవ్, కోడి సుధాకర్ యాదవ్, భక్తుల లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్,యాకయ్యయాదవ్‌లు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-తొర్రూరు

2023-24 సంవత్సరానికిగాను తొరూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాసులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భానోతు రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ 1, తెలుగు 2, కామర్స్ ఒకటి, కంప్యూటర్ సైన్స్ 1, డైరీ సైన్స్ 1, రాజనీతి శాస్త్రం 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. పీజీలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, ఎస్సీ,ఎస్టీలకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని పేర్కొన్నారు. నెట్, స్లేట్, పిహెచ్‌డి అదనపు అర్హతలు ఉన్న వారికి ఎంపికలో ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన వారు జులై 24వ తేదీలోగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అన్ని సబ్జెక్టులకు జూలై 25న ఉదయం 10 గంటలకు కళాశాలలో డెమో ఇంటర్వ్యూ నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

అన్నదానం మహాదానం



లైన్స్ క్లబ్ పిడిజి లక్ష్మీనరసింహారావు

నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి ఒక్కరూ తమ తమ శుభకార్యాల లో సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదవారిని ఆదుకోవాలని పిడిజి తమ్మెర లక్ష్మీ నరసింహారావు అన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి మనవడు చిరంజీవి విహాన్ జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ దావఖానాలో రోగులకు, సిబ్బందికి అన్నదాన కార్యక్రమం, గర్భిణీస్త్రీలకు బ్రెడ్ పంపిణీ చేశారు. చిరంజీవి విహాన్‌కు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్ డాక్టర్ రాజేందర్‌రెడ్డి, లయన్ డాక్టర్ కిరణ్ కుమార్, ఆర్ వెంకన్న డిస్ట్రిక్ట్ అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీలు, రీజియన్ చైర్పర్సన్ లయన్ శారద మేడం, జోన్ అడ్వైజర్ విశ్వేశ్వరరావు, జోన్ చైర్మన్ టి వెంకటేశ్వర్లు, లయన్ దామర సరేష్ కోఆర్డినేటర్ ఫర్ హంగార్ రిలీఫ్, క్లబ్ అధ్యక్షులు గంజి విజయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రావద్దు

నవతెలంగాణ-నరసింహులపేట

మండల కేంద్రంలోని అన్ని గ్రామాల రైతులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్, విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దని ఏఈ పాండు అన్నారు. శుక్రవారం మండలంలోని కొమ్ములవంచ సబ్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ చెరువులలో చేపలు పట్టే వారు జాగ్రత్తగా ఉండాలని, వాహనదారులు వెళ్లే క్రమంలో స్లిప్ అయ్యే అవకాశం ఉంటుంది కావున హెల్మెట్ తప్పకుండా ధరించాలని, లోతట్టు ప్రాంతాల్లో రోడ్డు దాటే క్రమంలో ఒకసారి ఒక కర్రతో నీళ్ల లోతు చూసిన తర్వాతే వాహన దారులు వెళ్లాలని సూచించారు. రైతులు, గొర్రెల కాపరులు ఎవరూ వర్షంలో చెట్ల కింద నిలుచోవద్దని, విద్యుత్ స్తంభాల దగ్గర పశువులను కట్టకూడదని, తెగిపడిపోయిన కరెంట్ వైర్లు ఉండే అవకాశం ఉంది కాబట్టి చెప్పులు, చేతిలో టార్చ్ తీసుకెళ్లాలని తెలిపారు. ఒరిగిన విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలన్నారు.

నిండు కుండలా కుంటలు, చెరువులు

నవతెలంగాణ-నర్మెట్ట

మండలంలోని పలు గ్రామాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయి. శుక్రవారము నర్మెట్ట మండలంలో వర్షం కురిసింది. దీంతో వాగులు, కుంటలు, చెరువులు పొంగి పొర్లుతున్నాయి. ప్రజలు అపరమత్తంగా ఉండాలని నర్మెట్ట తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెల్దండ గ్రామంలో ఈ అతిభారీ వర్షంతో చెరువులోకి భారీగా నీరు చేరడంతో మత్తడి పోస్తుంది. కురుస్తున్న వర్షాలకు రోడ్లు కనబడకుండా వరద నీటితో కోతకు గురయ్యాయి. ప్రజలు జాగ్రత్తగా ప్రయాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి బాబు, విఆర్ఏ అబ్బాయ్య సిబ్బంది పాల్గొన్నారు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ సంతోష్ కుమార్

నవతెలంగాణ-చిన్నగూడూరు

ఆకేరు వాగు చెక్ డ్యామ్ పొంగిపొర్లుతుండడంతో పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెక్ డ్యామ్ నుండి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పొంగిపొర్లుతున్న నీటి ప్రవాహాన్ని చూసేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో వెళుతున్నారు. సెల్ఫీలతో నీటిమట్టం దగ్గరోకి వెళ్లొద్దన్నారు. మండలవ్యాప్తంగా వాగులు, వంకలు ఉన్న రవాణా మార్గ ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ పూల్ సింగ్ చౌహాన్ సూచించారు. కలెక్టర్ శివలింగయ్య ఆదేశానుసారం మండలంలోని అధికారులతో రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని చెరువులు, కాల్వలు, నీటి నిల్వలు పాత ఇంటి నిర్మాణాలపై ఎప్పటికప్పుడు పరిశీలించి,నిఘా ఉంచాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ,ఆస్తినష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఎంపీడీవో, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యుఎస్, పోలీస్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించబోతున్న జి.కిషన్ రెడ్డి

నవతెలంగాణ-నర్మెట్ట

బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షులుధరావత్ రాజు ఆధ్వర్యంలో నాంపల్లి పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించబోతున్న శుభ సందర్భంగా దరావత్ రాజు నాయక్ పార్టీ జెండా ఊపి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోలు రాజు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు అవినాష్, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మధు, వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు చెవుల రాజు, రాజబోయిన జహంగీర్, అంకోజ్ అంజనేయులు, కిరణ్, నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు చెల్లం శంకరయ్య, కొన్నే రాజు, కరుణాకర్ జీరా కుమార్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల పరిషత్ కార్యాలయం లింగాలఘనపురంలో 14వ విడత సామాజిక తనిఖీలో భాగంగా తేది 01.11.2020 నుండి 31.03.2023 వరకు సోషల్ ఆడిట్ నిర్వహించారు . మండల పరిధిలో ని 21 గ్రామాలలో మొత్తము 1645 పనులు చేయడం జరిగినది దీనిలో వేజ్ పేమెంట్ 9,21,48,978 రూపాయలు, మెటీరియల్ పేమెంట్ 2,46,51,350 రూపాయలు, మొత్తం 11,68,00,328 రూపాయలు నిర్వహించారు. ఈ సోషల్ ఆడిట్‌లో డీఆర్‌డీవో రాంరెడ్డి, ఎంపీడీవో సురేందర్ నాయక్, ఏపీడీ అంబుడ్స్ మెన్ నాగేశ్వరరావు, సంధ్య, ఏపీఎంఅనిల్, క్యూసి టీం-2, ఎంపీవో మల్లికార్జున్, ఈజీఎస్ పూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏఐసీసీ ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్, తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ పార్టీ చైర్మన్, డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ క్యాంప్ కార్యాలయంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురు అంజయ్య మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు ముల్లంగి ప్రతాపరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు జిన్నా రెడ్డి పద్మజా వెంకటేశ్వర్లు, ఎస్టీసెల్ నాయకులు గుగులోతు వెంకట్ నాయక్, ఎస్సీసెల్ నాయకులు తిప్పర్తి శ్రీధర్, ప్రసాద్ నాయక్, చెన్నా సీతారాములు,లింగాల వీరభద్ర,తేజావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.





గూడూరు : మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ రథసారథి మల్లికార్జున ఖర్గే జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి, గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధులి,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకన్న,జిల్లా సహాయ కార్యదర్శి అర్రేమ్ వీరస్వామి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్ రెడ్డి,దామరవంచ ఎంపీటీసీ నూనావత్ స్వాతి-రవి,మండలసీనియర్ నాయకులు పూజారి శంకర్, గోపగాని మహేందర్ నాగెల్లి వెంకన్న,వార్డు సభ్యులు హెచ్చు శివ,వివిధ గ్రామాల అధ్యక్షులు కిషన్ రెడ్డి,బోజు,యూత్ నాయకులు కిషన్, సంజయ్, బిక్కు, ఈరు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున కార్గే జన్మదినం సందర్భంగా గూడూరు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గూడూరు మండల పార్టీ అధ్యక్షులు నునవత్ రమేష్ నాయక్,మాజీ అధ్యక్షులు కత్తి స్వామి, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి యాకూబ్‌పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, గూడూరు ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్,మండల యూత్ అధ్యక్షులు చంటి స్వామి,వార్డుసభ్యులు రాసమల్ల యాకయ్య, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలమందల శ్రీనివాస్, సిటీయూత్ అధ్యక్షులు మండల మల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పేరాల సురేందర్, మండల సీనియర్ నాయకులు సుర గంగయ్య, మండల చంద్రయ్య ధారావత్ కిషన్, సూర శ్రీనివాస్, జన్ను రాజు, దోమ సతీష్ పాల్గొన్నారు.

బెల్టు షాపులకు స్టిక్కర్... సీసాలు...

ప్రైవేటు సైన్యంతో తనిఖీలు - బ్రాండ్ షాప్ యాజమాన్లు అంతా మా ఇష్టమే - అధికారులు మేము చెప్పినట్లే వినాలి

నవతెలంగాణ-నరసింహులపేట

నరసింహులపేట మండల కేంద్రంలో సిండికేట్‌గా ఏర్పడ్డ వైన్‌షాప్ యాజమాన్యం కొత్త తరహా దందాకి తెరలేపుతున్నారు. వైన్స్ వ్యాపారంలో ఆరితేరిన వీరు, జనాల నుంచి కాసులు రాబట్టడానికి కొత్త రకం మార్గాలను ఎంచుకుంటున్నారు. ఇందులో భాగంగా బెల్ట్ షాపులకు అధిక రేటుకు మద్యాన్ని సరఫరా చేసే బాటిళ్లపై గుర్తుగా స్టిక్కర్లు వేసి సరఫరా చేస్తూ, ప్రైవేటు వ్యక్తులతో బెల్ట్ షాపులపై దాడులు జరిపిస్తూ బెల్ట్ షాప్ నిర్వాహకులపై దౌర్జన్యం చేస్తున్నారు.



మద్యం బాటిళ్లపై వైన్ షాప్ లేబుల్...

మండల కేంద్రంలో ఒక బ్రాండ్ షాప్ రెండవ బ్రాండ్ షాప్ హోల్ సేల్ వైన్ షాపుల యజమానులు సిండికేట్‌గా ఏర్పడి మండలంలోని అన్ని గ్రామాలకు తండాలకు గ్రామాలను తలా కొన్ని పంచుకొని, ఆయా గ్రామాల్లోని బెల్ట్ షాప్ నిర్వాహకులకు మద్యాన్ని తామే ఆటోల ద్వారా పంపిస్తామని, మేము సరఫరా చేసిన మద్యం బాటిల్లను మాత్రమే అమ్మాలంటూ హుకుం జారీ చేసి మద్యం బాటిల్లపై ఆయా షాపుల గుర్తులతో స్టిక్కర్లను అంటించి అధిక రేటుకు బెల్ట్ షాపుకు పంపిస్తున్నారు. బెల్టుషాపులకు పంపించే మద్యాన్ని ఎమ్మార్పీ రేటుకి అదనంగా రూ.15 నుండి రూ.20 వసూలు చేస్తున్నారు. బెల్ట్ షాప్ నిర్వాహకులు దీనికి అదనంగా రూ.30 నుండి రూ.40 అదనంగా జోడించి, వైన్ షాప్‌లో దొరికే ఎమ్మార్పీకి అదనంగా రూ.50 నుండి రూ.70 లకు గ్రామాల్లోని వినియోగదారులకు అమ్ముతున్నారు. ఇలా బెల్టు షాపులకు స్టిక్కర్ సీసాలను సరఫరా చేసి తద్వారా అధిక ఆదాయం పొందాలని చూసే యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రైవేటు వ్యక్తులతో తనిఖీలు..

మండల కేంద్రంలోని మద్యం షాపు యాజమానులు బెల్ట్ షాపు నిర్వాహకులకు ప్రైవేటు వాహనాల ద్వారా లేబుళ్లు ఉంచిన మద్యం సీసాలను సరఫరా చేస్తూ తాము సరఫరా చేసే మద్యం బాటిల్లను మాత్రమే అమ్మాలంటూ హుకుం జారీ చేశారు. గ్రామాల్లో ఎవరైనా మద్యం అమ్మాలంటే వైన్ షాప్ యాజమాన్యం పర్మిషన్ తీసుకుని వారు పంపించిన మద్యాన్ని మాత్రమే అమ్మాలి అలా కాకుండా ఎవరైనా వేరే వైన్ షాప్ నుండి మద్యం తీసుకొని వచ్చి అమ్ముతారేమో అని వైన్ షాప్ యాజమాన్యం ప్రైవేటు వ్యక్తులతో ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసి ఆయా గ్రామాల్లోని బెల్ట్ షాపులపై తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రైవేటు సైన్యం రోజుకు ఒక ఊరిలో ఆకస్మికంగా పర్యటిస్తూ బెల్ట్ షాప్ నిర్వహించే వారి ఇళ్లను తనిఖీ చేసి స్టిక్కర్లు లేని మద్యం సీసాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకుంటూ, బెల్ట్ షాప్ నిర్వాహకులపై దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి దిగుతున్నారు. బెల్ట్ షాప్ నిర్వాహకులు ఎవరైనా తిరగబడితే ఎక్సైజ్, పోలీస్ అధికారులకు సమాచారమిచ్చి, కేసులు నమోదు చేపిస్తామంటూ బెదిరింపు చర్యలు చేపడుతున్నారు. ఇంతలా ఇళ్లల్లోకి దూరి వైన్ షాప్ ప్రైవేట్ సైన్యం దౌర్జన్యం చేస్తూ ఉంటే ఎక్సైజ్,పోలీస్ సిబ్బంది తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తనిఖీ చేయాలని ఆదేశిస్తా..

తొర్రూర్ ఎక్సైజ్ సిఐ భాస్కర్

మండలకేంద్రంలోని వైన్ షాప్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాప్ నిర్వహిస్తున్నారనే విషయం ఇప్పటివరకు నా దృష్టికి రాలేదు. మండలకేంద్రంలోని వైన్ షాపులను తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులను నిర్వహిస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎక్సైజ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తానని ఆయన తెలిపారు.

మణిపూర్ దోషులను చట్ట ప్రకారం శిక్షించాలి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



మణిపూర్‌లో ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి, ఊరేగించి, మానభంగం చేసినట్లుగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన, కఠోర కర్కశమైన ఘటనను దానిపై శ్రద్ధ వహించని ప్రభుత్వ యంత్రాంగపు నిర్లక్ష్యాన్ని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మహిళా విభాగం, వరంగల్ డివిజన్ సంయుక్తంగా తీవ్రంగా ఖండించారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ దోషులను చట్ట ప్రకారం శిక్షించవలసిందిగా డిమాండ్ చేశారు. మణిపూర్‌లోని జాతుల కలహాలు ఇద్దరు యువతులను వివస్త్రలను చేసే స్థాయికి దిగజారుతుంటే విశ్వ గురువులమని ప్రగల్బాలు పలికే పెద్దలు ఏం చేస్తున్నట్టు..? ఎవరిని నిందించాలి..? ఇది అల్లరి మూకల చిల్లర తనమని సరిపెట్టుకుందామా..? పాలకుల విధానాలు ప్రజలను ప్రభావితం చేస్తాయి అన్నది ఎలా మర్చి పోగలం..! గత ఏడేళ్ల క్రితం కూడా రాజస్థాన్ రాష్ట్రంలో కూడా ఇలాగే భార్యా భర్తలను నగ్నంగా ఊరేగించి అవమాన పరిచిన సంఘటనలో వారు ఆత్మహత్య చేసుకున్న చరిత్ర ఉంది. కుల మత ప్రాంత విద్వేషాలన్నింటికీ మహిళలను బలి పశువులను చేసే సంస్కృతి ఇంకెప్పుడు, ఎవరు తిరస్కరిస్తారు..? అని ప్రశ్నించారు. ఈ సంఘటన సదరు వ్యక్తుల పైన లేదా రెండు జాతుల సమూహాలకు సంబంధించినది మాత్రమే కాదు. పీఠాధిపతుల, పాలనాధిపతుల విధానాల ఫలితమని గుర్తించకపోతే అంతకుమించిన అపకారం మరొకటి లేదని, సోషల్ మీడియా సంస్థలపై కన్నెర్ర చేయడం ఏ రకమైన విజ్ఞతఅని..? తప్పులు ఎవరివి శిక్షలు ఎవరికి..? 72 రోజులుగా ఆ రాష్ట్రంలో ఇంటర్‌నెట్ షట్‌డౌన్ చేయకుండా ఉండి ఉంటే ఇది వరకే ఈ దురాగతాన్ని దేశమంతా వీక్షించిఉండేదని, మణిపూర్ హింసలను నిర్లక్ష్యం చేయడం వలన సమస్య మరింత జటిలమై మానవజాతి ఉనికికే ప్రమాదం వచ్చేలా ఉందని, కేంద్ర ప్రభుత్వం తగు రీతిలో స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ కన్వీనర్ సీహెచ్.మాధవి, ప్రధానకార్యదర్శి ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ డివిజన్ ఎం.ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.